నేటి దినపత్రిక

# సూర్య

శనివారం
13 జనవరి
2024
పేజీలు 12

ప్రకాశం
బాపట్ల




# జగన్ రెడ్డికి వెన్నులో వణుకు మొదలైంది



రేపల్లె, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీకి వస్తున్న ప్రజా ధరణ చూసి జగన్ రెడ్డికి వెన్నులో వణుకు మొదలైందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు (జి.ఎస్) అన్నారు శుక్రవారం కృష్ణజిల్లా గుడివాడలో నిర్వహించనున్న తెలుగుదేశం పార్టీ పిలుస్తుంది రా వేదిక భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వైసిపి ప్రభుత్వం పై ప్రజలలో తీవ్ర వ్యతిరేకత మొదలైందని దానిని కప్పిపుచ్చుకునేందుకు జగన్ రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థులను మార్చుకుంటున్నారని ఆరోపించారు నిజాయితీకి మారుపేరుగల రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేసిన రోజు నుంచే జగన్ రెడ్డి పతనం ప్రారంభమైందని రానున్న తెలుగుదేశం జనసేన మిశ్రమ ప్రభుత్వం ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతామని ఆయన తెలిపారు జగన్ రెడ్డి అన్ని రంగాల వారికి తప్పుడు వాగ్దానాలు చేసి మోసం చేశారని మరోసారి మోసం చేయడానికి బయలుదేరిన ప్రజల నుంచి స్పందన కరువైందన్నారు. 32 రోజుల నుంచి తమ న్యాయబద్ధమైన సమస్యలను పరిష్కరించాలని దీక్షలు చేస్తున్న అంగన్వాడి వర్కర్లపై కొంచెం కూడా కరుణ చూపించకపోవడం జగన్ రెడ్డి నియంత పాలనకు నిదర్శనం అన్నారు రానున్న ఎన్నికలలో వైసిపి ప్రభుత్వాన్ని చిత్తుగా ఓడించి తెలుగుదేశం జనసేన సంయుక్త ప్రభుత్వానికి ప్రజలు ఆదరణ చూపుతున్నారని అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తామని ఆయన తెలిపారు అనంతరం నాయకులతో కలిసి సభ ప్రాంగణ స్థలాన్ని పరిశీలించారు.

## కార్యకర్తలకు అండగా తెలుగుదేశం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని తెలుగుదేశం పార్టీ ఇంచార్జి వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. కర్లపాలెం మండలం గణపవరం గ్రామములోని అనారోగ్యంతో వున్న తెలుగుదేశం పార్టీ నాయకులు మేకల ఏసోబు ,యాజలి బుళ్లమ్మాయి ,అంకిరెడ్డి దాన్ లను బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ పరామర్శించి వారి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకొని వారికీ తెలుగుదేశం పార్టీ ఎల్లపుడు అండగా ఉంటుందని దైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు . ఈ కార్యక్రమములో ,వై భూపతిరావు, నక్కల వెంకటస్వామి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం ఫౌండేషన్ సేవలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ద్వారా ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఫౌండేషన్ ప్రెసిడెంట్ ,గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష తెలిపారు.కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాత కర్లపాలెంలోని 5 వృద్ధులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం ,నిత్యావసర సరుకులు ,దుప్పట్లు ,అనారోగ్యంగా ఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ కాలేషా ,పఠాన్ కరిముల్లా ,షేక్ ఇబ్రహీం

## చావలి జట్టు కబడ్డీ పోటీలలో విజయం



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలలో భాగంగా కబడ్డీ ఫైనల్ మ్యాచ్ శుక్రవారం మండలంలోని జంపని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు.ఫైనల్ మ్యాచ్లో చావలి-పెరవలిపాలెం జట్లు తలపడ గా మ్యాచ్ హోరా హోరీ గా సాగింది. మ్యాచ్ ముగిసే సమయానికి 17-17 తో సమం కాగా రెండు జట్లకు చేరొ ఐదు రైట్స్ అదనంగా ఇవ్వగా చావలి జట్టు అధిక పాయింట్లు సాధించి గెలుపొందింది. గెలుపొందిన జట్టుకు ప్రభుత్వం అందించే రూ10 వేల పారితోషకం అందించడం జరుగుతుందని అధికారులు తెలియజేశారు.విజయం సాధించిన క్రీడాకారులను పలువురు అభినందించారు.,షేక్ జిలాని ,షేక్ హబీబ్ పాల్గొన్నారు.

## ఇరుముడి కార్యక్రమంలో మోపిదేవి



నగరం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని బెల్లంవారి పాలెంలో ఎంపీటీసీ సభ్యుడు శ్రీమన్నారాయణ అయ్యప్పస్వామి ఇరుముడి సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణరావు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య, మాజీ ఎంపీపీ చందోలు దేవదాసు, వైకాపా జిల్లా కార్యదర్శి నిజాంపట్నం కోటేశ్వరరావు, నగరం పిఏసీఎస్ మాజీ చైర్‌పర్సన్ బోయినపల్లి రాఘవ రావు, అద్దంకివారిపాలెం ఎంపీటీసీ సభ్యుడు లుక్కా బాపనయ్య, వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సాంప్రదాయాలను ప్రపంచానికి చాటిన వ్యక్తి స్వామి వివేకానంద



కర్లపాలెం, మేజర్‌న్యూస్: హిందూ సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచానికి చాటిన వ్యక్తి స్వామి వివేకానంద అని కర్లపాలెం ఎం వి రాజుపాలెం ప్రధానోపాధ్యాయులు పి.విజయభాస్కర్ రెడ్డి అన్నారు.కర్లపాలెం శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో కర్లపాలెం ఎం వి ఆర్ డిగ్రీ కళాశాల వద్ద యువజన ఉత్సవాలు శుక్రవారం నిర్వహించారు. స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ స్వామి వివేకానందలో ఉన్న దేశభక్తిని స్ఫూర్తిగా తీసుకుని స్వాతంత్ర్య ఉద్యమమంలో మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్ వంటి దేశ భక్తులు ఎందరో పోరాటాలు చేశారన్నారు.వారి పోరాటాల ఫలితంగా స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. స్వామి వివేకానంద సూక్తులు సర్వ మానవాళికి ఆచరణీయమని సమితి అధ్యక్షులు తిమ్మరాజు వెంకట సుబ్బారావు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎం వి ఆర్ డిగ్రీ కళాశాల ,పి కె ఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తడికమల్ల విజయకుమార్ ,నాయుడు రెడ్డి ,సమితి ఉపాధ్యక్షులు ఏ. వెంకటేశ్వర్లు ,పెనుమెత్స బాపిరాజు ,తుమ్మల శ్రీనివాసరావు, తునుగుంట్ల లలిత బాబు ,ఆలపాటి సాంబశివరావు ,స్వామి ,లక్ష్మి సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలు ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి



వేమూరు(భట్టిప్రోలు), మేజర్‌న్యూస్: గ్రామాలు ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి కి పంచాయతీ కార్యదర్శులు చర్యలు చేపట్టా లని ఇ ఓ పి ఆర్ డి శేఖర్ తెలియజేశారు.స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశాలలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులతో ఆయన గ్రామాల అభివృద్ధి ప్రణాళిక అంశంపై రెండో రోజు శిక్షణ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి ఉన్నతాధికారులకు నివేదించాలని సూచించారు.ఈ సందర్భంగా పలు అంశాలపై పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఇ జడ్సన్ పాల్,పంచాయతీ కార్యద ర్శులు, ఏఎన్ఎంలు, సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడలు స్నేహభావాలను పెంపొందిస్తాయి: ఎస్ఐ అనిల్ కుమార్



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: క్రీడలు క్రీడాకారుల మధ్య స్నేహపూర్వక భావాలను పెంపొందించి మానసిక ప్రశాంతతకు దోహదపడతాయని స్థానిక యస్ఐ పి.అనిల్ కుమార్ అన్నారు. శుక్రవారం సి.ఎస్.పురంలో కెయస్ రాయల్ యస్వి ప్రసాద్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలను స్థానిక జడ్పీహెచ్ ప్రధానోపాధ్యాయురాలు ఖాదరున్నిసాబేగం, యస్ఐ అనిల్ కుమార్ ప్రారంభించారు.ఈసందర్భంగా మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపు ఓటముల సమానంగా తీసుకుని సోదరభావంతో వివాదాలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో ఆడుకోవాలని అన్నారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు ప్రథమ బహుమతి రూ.50,116లు మాజీ శాసనసభ్యులు కదిరిబాబురావు, రెండవ బహుమతి రూ.30,116లు జడ్పీటిసి మేకల శ్రీనివాసులు యాదవ్, మూడవ బహుమతి రూ.20,116లు అయ్యలూరివారిపల్లె సర్పంచ్ ముత్యాల భారతి నారాయణరెడ్డి, నాలుగవ బహుమతి రూ.10,116లు మన్నేపల్లి శ్రీనివాసులు అందజేస్తున్నారు. ఈకార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు, పలువురు క్రీడాకారులు, క్రీడాభిమానులు, స్థానికులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు పంపిణీ



నగరం, మేజర్‌న్యూస్: వికిసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు పథకాలపై అవగాహన కల్పించారు. శుక్రవారం మండల కేంద్రమైన నగరం సచివాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అర్హులైన వారికి ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. అనంతరం మండల పరిధిలోని అద్దంకివారిపాలెం గ్రామంలో ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నగరం గ్రామ పంచాయితీ సర్పంచ్ ఇంకొల్లు రామకృష్ణ, స్పెషల్ ఆఫీసర్ రామ్‌ప్రసాద్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రాజు, బీజేపీ నాయకులు ఇంకొల్లు మాణిక్యారావు, శివనాగేశ్వరరావు, వెంకట్రావు, ధూళిపూడి పిహెచ్‌సి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బాబురావు, సచివాలయ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నగరం, మేజర్‌న్యూస్: నేడు అనగా శనివారం 132/33కెవి రేపల్లె సబ్ స్టేషన్ మరమ్మత్తుల కారణంగా 33/11 కెవి నగరం, 33/11 కెవి ఉల్లిపాలెం విద్యుత్ సబ్ స్టేషన్ల పరిధిలోని అన్ని గ్రామ పంచాయితీల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని స్థానిక అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎండి నాగుల్‌మీరా శుక్రవారం తెలిపారు. ఫలితంగా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపిచేయనున్నామన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భారతీయ సాంప్రదాయానికి చిహ్నం గురుశిష్యుల మధ్య ఆత్మీయత బంధమేనని విశ్రాంత తెలుగు పండితులు ముద్దా లీలామోహన రావు అన్నారు.మండల కేంద్రమైన భట్టిప్రోలు తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాలలో శుక్రవారం1987-88 విద్యా సంవత్సరంలో పదవ తరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమావేశం నిర్వహిం చారు. పలు ప్రాంతాలలో ఉద్యోగాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు, ఒకరినొకరు కలుసుకొని తమ గతస్మృతులను గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల లోని,పొట్టి శ్రీరాములు సమావేశహాలు లో జరిగిన సభకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన గురువులు మాట్లాడుతూ భారతీయ సాంప్రదాయంలో తల్లిదండ్రులే బాల బాలికలకు తొలి గురువులని,ఆ తర్వాత ఉపాధ్యాయులు గురువుగా వ్యవహరిస్తారని తెలిపారు.మూడున్నర దశాబ్దాల క్రితం ఈ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు ఇక్కడ కలుసు కోవడం ఆనందదాయకంగా ఉందని పూర్వ ఉపాధ్యాయులు కొణతం నాం చారయ్య,భట్టిప్రోలు నవ కృష్ణ( బీహె చ్ఎన్ కె)చక్రవర్తి,చందులూరి రామకోటేశ్వరరావు,బొలిశెట్టి శ్రీనివాసరావు, చన్నా వెంకట ఉమామహేశ్వరరావు, లాల్ జాన్,వసంత మేడంలు పేర్కొన్నారు. ఆత్మూరు సుబ్బారావు, పోతాబత్తుని వెంకట రమణ, యర్రం శెట్టి విజయ సారథి, తిరువీధుల దేవాజి, పంచుమర్తి శ్రీని వాసరావు,ఉషా రమణి, తూనుగుంట్ల గంగాధర్, ఆల పాటి సురేంద్ర, శైలజ, లక్ష్మీపతి, పాల కుర్తి బాలాజీ, కంచె హేమ ప్రసాద్,కాగిత ఆంజనే యులు పర్యవేక్షించారు. అనంతరం ఉపాధ్యాయుల ఉపాధ్యాయేతర సిబ్బందిని పూర్వ విద్యార్థులు, శాలువాలతో, పూల మాల లతో ఘనంగా సత్క రించారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు వరకు జరిగిన ఈ సమ్మేళనంలో తొలుత పరిచయ కార్యక్రమాలు, పాటలు, ప్రసంగాలు, కుటుంబ సభ్యుల పరిచయాలు చేసు కుని, సహపంక్తి భోజనాలు చేసి చిన్న నాటి జ్ఞాపకాలుగుర్తుకు తెచ్చుకున్నారు.ఈ అపూర్వ కలయికా, కార్యక్రమంలో 120 మంది పూర్వకుటుంబసమేతంగాపాల్గొన్నారు.

# జూద క్రీడలు వద్దు...సంప్రదాయ క్రీడలే ముద్దు

**– అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు : జిల్లా ఎస్పీ మలిక గర్గ్ హెచ్చరిక**




ఒంగోలు, మేజర్‌న్యూస్ : సంక్రాంతి పండగను పురస్కరించుకొని జిల్లాలోని పట్టణాలు, గ్రామాలు, శివార్లు, ఇతర ప్రాంతాల్లో కోడి పందాలు, జూదాలు, గుండాట నిర్వహించడం నిషేధమని, ఎవరైనా కోడి పందేలు, జూదాలు ఆడినా, ప్రోత్సహించినా చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ మలిక గర్గ్ హెచ్చరించారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో సాంప్రదాయం క్రీడలు అయిన కబడ్డి, కోకో, బ్యాట్మెంటన్ లతో పాటుగా వాలీబాల్, ఫుట్ బాల్, క్రికెట్ మొదలగు క్రీడలు నిర్వహించుకోవాలని, పండగలను కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని సూచించారు. జిల్లాలో కోడి పందేలు, జూదాలు తదితర అసాంఘిక కార్యకలాపాల కట్టడికి పోలీసు అధికారులు గట్టి చర్యలు తీసుకోవాలని, కోడి పందేలు, పేకాట స్థావరాలను గుర్తించి నిఘా పెట్టాలన్నారు. గతంలో కోడి పందేలు, జూదాలు పట్టుబడిన వ్యక్తులను బైండోవరు చేయాలన్నారు. కోడిపందాలకు కత్తులను తయారు చేసే వారిని, ఆ కత్తులను సరఫరా చేసే వారిని, పందాలు నిర్వహించేందుకు స్థలాలను కేటాయించే వారిని గుర్తించి మంచి ప్రవర్తన కొరకు బైండోవరు చేయాలని ఆదేశించారు. పండగ రోజులలో కోడి పందేలు జరిగే వీలున్న ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. సంప్రదాయ క్రీడలకు ప్రాధాన్యత ఇచ్చి సంక్రాంతి జరుపుకోవాలని, సాంప్రదాయ సంక్రాంతి క్రీడా పోటీలు ప్రజల్లో సహృద్భావ వాతావరణం పెంపొందిస్తాయన్నారు. ఎవరైనా జిల్లాలో కోడి పందేలు నిర్వహించినా, పందేలు నిర్వహణకు స్థలాలు, భూములు ఇచ్చిన, జూద క్రీడలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొందరు యువకులు జూదాలకు బానిసలై కేసుల్లో ఇరుక్కుపోయి తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు.

యువత ఇటువంటి కేసులలో ఉంటే వారి యొక్క భవిష్యత్తు అంధకారమవుతుందని, ఇతర దేశాలలో ఉద్యోగాల కొరకు వెళ్లే వారికి మరియు ప్రభుత్వ ఉద్యోగాలు పొందే సమయములో, పాస్ పోర్ట్ పొందే సమయాలలో ఈ కేసులు అడ్డంకిగా మారి యువత యొక్క జీవితాలు అధోగతి పాలవుతాయనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా కోడి పందెం, జూదం మరియు ఇతర అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్లుగా తెలిస్తే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ - 112, 100కు లేదా పోలీసు వాట్సాప్ నంబరు 9121102266 కు సమాచారాన్ని అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్పీ తెలియచేశారు.

## శ్రీగిరికి పోటెత్తిన భక్తజనం

**– భక్తులతో కళకళ లాడిన శ్రీగిరి–**



ఒంగోలు, మేజర్‌న్యూస్: కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరుడు కొలువుదీరి మరో దివ్య తిరుమలగా ప్రసిద్ధి చెందిన ఒంగోలు లోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంక టేశ్వర స్వామి ఆలయం సోమవారం ఆంగ్ల నూతన సంవత్సర సందర్భంగా వేలాది భక్తులతో కళకళలాడింది. తెల్లవారు జామునుండే పెద్ద సంఖ్యలో భక్తులు శ్రీవారిని దర్శించుకునేందుకు బారులు తీరారు. భక్తుల గోవింద నామ స్మరణతో శ్రీగిరి ప్రతిధ్వనించింది. వేంకటేశ్వర స్వామి వారికి ఆలయ అర్చకులు వేద పండితులు విశేష పూజలు అభిషేకాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి నిర్వహించిన సువర్ణ అష్ట దళ పద్మ పాదార్చనలో పలువురు భక్తులు పాల్గొన్నారు. ఏఎస్పి (అడ్మిన్) కె నాగేశ్వర రావుతో పాటు పలువురు ఉన్నతాధికారులు, న్యాయమూర్తులు, పలు రంగాల ప్రముఖులు శ్రీగిరీశుని దర్శించుకున్నారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, అర్జిత సేవల ధర్మకర్త ఆలూరు జ్వాలా రామారావు, కార్య నిర్వహణ ధర్మకర్త సివి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మీ కుమారి పర్యవేక్షించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## ఘనంగా గంగాళోత్సవం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆండాళ్లు గోష్టి నిర్వహిస్తున్న తిరుప్పావై వ్రతంలో శ్రీకృష్ణ పరమాత్మ ప్రత్యక్షమైన దివ్యమైన రోజును పురస్కరించుకుని గాంధీరోడ్డులోని గీతామందిరంలో భక్తబృందం గంగాళోత్సవం ఉత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. తిరుప్పావై పాశురాలలో 27వ రోజు కూడారై వెళ్ళుమ్ పాశురంగా ప్రసిద్ధి పొందిన పాశురం విశిష్టతను ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు, ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు వివరించారు. స్వామి వారి చేతిలో నిత్యం కొలువై ఉండే పాంచజన్య శంఖంలా, స్వామి వారి వక్షస్థలంలో నివాసం ఉండే లక్ష్మీదేవిలా, నిరంతరం హరిసేవ చేసే గరుత్మతుడిలా, స్వామివారి పవళించే ఆదిశేషుడిలా తాము కూడా తమచెంతన ఉండాలన్న ఫలశృతిని పాశురం ద్వారా స్వామి వారిని ఆండాళ్ళగోష్టి వేడుకున్న సందర్భాన్ని వివరించారు. గీతామందిరం మహిళా భక్తబృందం స్వామి వారికి హారతులిచ్చి ఆనందతాండవం చేశారు. ఉపన్యాసకులు పొన్నూరు వెంకట శ్రీనివాసులు శంఖాన్ని పూరించి వ్రతాన్ని ప్రారంభించారు.

## స్వామి వివేకానంద జీవితాన్ని యువత స్ఫూర్తిగా తీసుకోవాలి



ఒంగోలు, మేజర్‌న్యూస్: స్వామి వివేకానంద జీవితాన్ని యువత స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ సూచించారు. జిల్లా యువజన సంక్షేమ శాఖ, స్టెప్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 161వ జయంతిని వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొత్తపట్నం బస్టాండ్ వద్ద ఉన్న వివేకానంద విగ్రహానికి పూల దండలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడారు. వివేకానంద జీవితం యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టెప్ ముఖ్యకార్యనిర్వహణాధికారి ఎం.వి.ఎస్ లోకేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, ఏపిఎస్‌డబ్ల్యుఆర్ ఈఎస్ జిల్లా కో ఆర్డినేటర్ డి. జయ, జిల్లా యూత్ ఆఫీసర్ కమల్ షా, వివిధ యువజన సంఘాల సభ్యులు, యువత, వివిధ ప్రభుత్వ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపి కాంగ్రెస్ ఇన్‌చార్జ్‌గా మాణిక్యం ఠాకూర్




ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్‌గా ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి తమిళనాడు ఎంపీ మాణిక్యం ఠాకూర్‌ను నియమించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయం ఆంధ్ర రత్న భవన్‌లో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం ఘనంగా సన్మించారు. ఈ సందర్భంగా వారి మధ్య కొద్దిపాటి సంభాషణలు జరిగాయి. 46 సంవత్సరాల నుండి పార్టీకి నిర్విరామంగా కష్టపడుతున్నానని, గత పది సంవత్సరాల కింద పార్టీని వాడుకొని లబ్ధి పొందిన వారంతా అందరూ వదిలేసి వెళ్లిన ఏ లబ్ధి పొందకుండా నిస్వార్థంగా సేవలు అందించానాని తెలిపారు.

## బస్సును ఢీ కొట్టిన లారీ : ఆరుగురికి గాయాలు

మద్దిపాడు, మేజర్‌న్యూస్: లారీ-బస్సు ఢీకొనడంతో ఆరుగురు గాయపడ్డారు. ఈ ఘటన మండల కేంద్రమైన మద్దిపాడులో శుక్రవారం చోటుచేసుకుంది. ఒంగోలు నుండి అద్దంకి వెళ్ళు ఎపి27టివై2266 నెంబర్ గల ఆర్టీసీ బస్సు మద్దిపాడు సర్వీస్ రోడ్లోకి వెళ్ళవలసి ఉండగా ఆర్టీసీ డ్రైవర్ హైవేలోకి వచ్చాడు. హైవే నుండి సర్వీస్ రోడ్లోకి వెళ్లడానికి బస్సు వెనక్కి వస్తుండగా ఎపి07 టిఎన్2639 నెంబర్ గల లారీ బొగ్గులోడుతో వెళ్తూ వెనక్కి వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బస్సులో ఉన్న ఆరుగురు ప్రయాణికులకు గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న ఎస్ఐ శ్రీకాంత్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. క్షతగాత్రులను108 అంబులెన్స్ లో ఒంగోలు రిమ్స్ హాస్పటల్‌కి తరలించారు. ట్రాఫిక్ ఎలాంటి అంతరాయం లేకుండా పోలీసులు క్లియర్ చేశారు.

క్షతగాత్రులకు ఎంపీ పరామర్శ ..

ఒంగోలు వైపు వెళ్తున్న బాపట్ల ఎంపీ నందిగామ సురేష్ ఘటనా స్థలంలో క్షతగాత్రులను పరామర్శించి గాయపడిన వారిని అంబులెన్స్ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్స్‌తో ఫోన్లో మాట్లాడారు.

## బాబు ష్యూరిటీ బాండ్లను ప్రతీ ఇంటికి చేరవేయాలి

**– గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల**



గిద్దలూరు, మేజర్‌న్యూస్: వైసీపీ పాలనలో వెనుకబడిన రాష్ట్రాన్ని అభివృద్ధిలో ప్రగతి పథంలో పరుగులు పెట్టించేందుకు టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన బాబు ష్యూరిటీ -భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం దోహదం చేస్తుందని గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి టీడీపీ శ్రేణులకు తెలియచేశారు. రాచర్ల గ్రామంలో మండల అధ్యక్షులు కటికే యోగానంద్ అధ్యక్షతన జరిగిన తెలుగుదేశం పార్టీ మండల కమిటీ సమావేశంలో పాల్గొన్న అశోక్ రెడ్డి మాట్లాడుతూ టీడీపీ జనసేనల ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మరుక్షణమే అన్ని వర్గాల ప్రజలకు సూపర్ సిక్స్ పథకాలతో భరోసా కల్పించటం జరిగిందని, టీడీపీ జనసేనల ఉమ్మడి మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లేందుకు క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్‌లు, గ్రామస్థాయి నాయకత్వం సమష్టిగా పని చేసి ష్యూరిటీ బాండ్లను ప్రతి ఇంటికి చేరేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సార్వత్రిక ఎన్నికల సమరానికి నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, క్లస్టర్ ఇంచార్జ్, యూనిట్ ఇంచార్జ్‌లు, బూత్ ఇంచార్జ్‌లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద జీవితం యువతకు ఆదర్శం

**162వ జయంతిలో జనసేన బృందం నివాళి**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : స్వామి వివేకానంద జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని జనసేన నేతలు పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద 162వ జయంతి సందర్భంగా ఒంగోలులోని కొత్తపట్నం బస్టాండ్ వద్ద ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి పూల మల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు చనపతి రాంబాబు,కళ్యాణ్ ముత్యాల, రాయని రమేష్, ఒంగోలు నగర జనసేన పార్టీ ఉపాధ్యక్షులు పిల్లి రాజేష్,ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పల్ల ప్రమీల, ఒంగోలు నగర జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి ఆకుపాటి ఉష, 12వడివిజన్ అధ్యక్షులు అనిల్ కుమార్ కటకంశెట్టి, 28వ డివిజన్ అధ్యక్షులు కోట సుధీర్, 9వ డివిజన్ అధ్యక్షులు నరసింహారావు, 11వ డివిజన్ అధ్యక్షులు కోట సుధీర్, జనసేన నాయకులు చెంగళశెట్టి రాఘవ, సుధాకర్ పసుపులేటి, జనసేవ శ్రీనివాస్, మహేష్ జగతపి, చెన్ను నరేష్, భాను ప్రకాష్, అవినాష్ నాయుడు పర్చూరి, ఈదుపల్లి నాగరాజు, నాయుడు కోటి, తదితరులు పాల్గొన్నారు.


## బాపట్ల పురపాలక సంఘం

**ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన**

ఆర్.ఓ.సి.నెం. 596/2022/ఇ1 తేది : 06-01-2024

బాపట్ల పురపాలక సంఘమునకు సంబంధించిన అభివృద్ధి పనులను చేయుటకుగాను ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు విధానము ద్వారా అర్హతగల రిజిష్టరు కాంట్రాక్టరు దారుల నుండి టెండర్లు కోరబడుచున్నవి. ఇతర వివరములకు www.tender.apeprocurement.gov.in (procurementplace) వద్ద చూడగలరు మరియు ఇతర వివరముల కొరకు కార్యాలయము పనిచేయు వేళలలో సంబంధిత విభాగము నందు అడిగి తెలుసుకొనగలరు.

పనుల సంఖ్య : 7

అంచనా విలువ :- రూ.॥ 38,81,442/-

1) టెండరు బిడ్‌లు ప్రారంభపు తేది - 06-01-2024 ఉదయం 10.00 గం॥లకు
2) టెండరు బిడ్‌లు వేయుటకు ఆఖరు తేది - 20-01-2024 ఉదయం 10.00 గం॥లకు
3) టెండరు బిడ్‌లు స్వీకరించు చివరి తేది - 20-01-2024 ఉదయం 10.00 గం॥లకు

కమీషనరు
బాపట్ల పురపాలక సంఘం

## జగనన్న ఆరోగ్య సురక్షతో ఆరోగ్యానికి రక్ష



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పేదల ఆరోగ్యానికి శ్రీరామరక్ష అని ఎంపీడీవో తాతపూడి సుకుమార్ అన్నారు. మండలంలోని నాగులవరం జిల్లా పరిషత్ హైస్కూల్లో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమం వెలిగండ్ల పిహెచ్సి డాక్టర్స్, ఏఎన్ఎంలు ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ప్రజల ఆరోగ్యం కోసం ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీవో సుకుమార్ అన్నా రు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని అలాగే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తాతపూడి సుకుమార్, వెలిగండ్ల పిహెచ్సి డాక్టర్స్, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్స్, పంచాయతీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## భవిష్యత్తు గ్యారంటీ రిజిస్ట్రేషన్‌లో వెల్లిగండ్ల మండలం ఫస్ట్



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: భవిష్య త్తుకు గ్యారెంటీ రిజిస్ట్రేషన్ వెలిగం డ్ల మండలంలోని వెలిగండ్ల గ్రామం లో బూత్ లెవెల్‌లో 100శాతం పూర్తి చేసినందుకు జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి యద్దనపూడి సలోమన్ రాజుకు తెలుగుదేశం జాతీయ సభ్యులు నారా లోకేష్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో ప్రధమంగా ఎల్లిగండ్ల మండలంలోని బూత్ నెంబర్ 50 భవిష్యత్తు గ్యారంటీ రిజిస్ట్రేషన్ నూరు శాతం పూర్తి చేసినందుకు మండలంలో తెలుగు దేశం నాయకులు ఆయనను ప్రత్యేక అభినందనలు తెలిపారు. భవిష్యత్తుకు గ్యారెంటీ రిజిస్ట్రేషన్స్ మీ బూత్ పరిధిలో మొత్తం పూర్తి చేసినం దుకు అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు నారా లోకేష్ ఒంగోలు పార్లమెంటుకు వచ్చినప్పుడు ప్రత్యేకం గా అభినందిస్తానని ఆయన సందేశాన్ని పంపారు.

## ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు



మార్కాపురం, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ కార్యాలయంలో పి.వి. కృష్ణారావు ఆధ్వర్యంలో వివేకానంద జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగినది దేశంలోని యువకులందరూ వివేకానందని ఆదర్శంగా తీసుకొని ఇనుప కండరాలు ఒక్కు నరాలు లా దృఢంగా తయారవ్వాలని కోరారు. భారతీయులందరూ వివేకానంద ఆశయాలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చ నాయకులు నాగరాజు, అల్లి ఆకుల సుబ్బారావు, సానికొమ్ము వెంకటేశ్వర రెడ్డి, సింగరి సత్యం, మిరియాల వాసవి ప్రియ, ఎస్సీ మోర్చా నాయకులు చింతల నాసరయ్య, ఏడుకొండలు, నాగేశ్వరరావు, డిఎం బాషా, సిహెచ్ రంగనాయకులు, డి.కాశీనాథ్ పాల్గొన్నారు.

# నగరం కళాశాలకు దేశ, విదేశాల్లో మంచి గుర్తింపు ఉంది

### ఎంపీ నామా నాగేశ్వరరావు



నగరం, మేజర్ న్యూస్ : సేవా దృక్పధంతో ఏర్పాటు చేసిన స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాలకు దేశ, విదేశాల్లో మంచి గుర్తింపు ఉందని, కళాశాల మాజీ ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎస్ఆర్‌కె ప్రసాద్‌తో తానెప్పుడు సంభాషించినా విద్యాభివృద్ధి గురించే మాట్లాడే వారని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కళాశాల విశ్రాంత ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎస్ఆర్‌కె ప్రసాద్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో నామా నాగేశ్వరరావు, ఎస్ఆర్‌కె ప్రసాద్ సతీమణి నళినిప్రసాద్‌లు పాల్గొని విగ్రహావిష్కరణ గావించారు. సమావేశానికి కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్యచౌదరి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎంపీ నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల ఆశలు, ఆశయాలకు అనుగుణంగా విద్యనభ్యసించి జీవితంలో ఉన్నత స్థానాన్ని చేరుకోవాలన్నారు. ఎస్ఆర్‌కె ప్రసాద్ కుటుంబం తరతరాలుగా వస్తున్న విద్యా సంస్థల నిర్వహణ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తున్న కళాశాల సిబ్బంది, యాజమాన్యాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని నామా హామీ ఇచ్చారు. కళాశాల పాలకవర్గ జీవితకాల ఉపాధ్యక్షులు నామా నందితప్రసాద్ మాట్లాడుతూ తన తండ్రి ఎస్ఆర్‌కె ప్రసాద్ నేతృత్వంలో ఈ కళాశాలకు స్వయం ప్రతిపత్తి హోదా నాక్‌లో ఉత్తమ గ్రేడు పొందటంతోపాటు అధ్యాపకులను పరిశోధనల వైపు దృష్టి సారించేలా ప్రోత్సహించాలన్నారు. ఎస్ఆర్‌కె ప్రసాద్ విద్యారంగం అభివృద్ధికి ఎన్నో రివార్డులు అవార్డులు పొందారని గుర్తుచేశారు. రాబోయే విద్యా సంవత్సరంలో నూతన కోర్సులు తీసుకురానున్నామన్నారు. కళాశాల స్థాపన నుంచి రాజేశ్వరి రామకృష్ణన్ నేతృత్వంలో చేసిన కృషి ఫలితంగా కళాశాల ఉన్నతంగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ, పాలకవర్గ ఉపాధ్యక్షులు నామా పృధ్వి తేజ, నర్రా వెంకటకృష్ణప్రసాద్, ఎస్ఆర్‌కె ప్రసాద్ సతీమణి నళినిప్ర సాద్, కోయంబత్తూరు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కోఆర్డినేటర్ దివ్య మోహనరాజీవ్, బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు ముప్పలనేని శ్రీనివా సరావు, పరిటాల ఎంవిఆర్ ఇంజనీరింగ్ కళాశాల అధినేత శ్రీనివాసబాబు, కళాశాల పీజీ డైరెక్టర్ డాక్టర్ కేసన సురేంద్రబాబు, వ్యాఖ్యాత పేరం జయశీలరావు, వైస్ ప్రిన్సిపల్ పి. వెంకటనారాయణ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మాగంటి సుధాకరరావు, ఇంటర్మీడియెట్ ప్రిన్సిపల్ వల్లభనేని విష్ణువర్ధనరావు, కార్యాలయ సూపరింటెండెంట్ అమరేష్‌రెడ్డి, పలువురు కళాశాల పూర్వ ప్రిన్సిపల్స్, పూర్వ అధ్యాపకులు, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగనవాడీల సమస్యలను పరిష్కరించాలి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: అంగన్వాడి ప్రాజెక్టు వర్కర్స్ అండ్ హెల్పర్స్ 32వ రోజు వెలిగండ్ల ప్రాజెక్టు కార్యాలయమునందు శుక్రవారం సమ్మెలో రిలే దీక్షలు ప్రారంభంతో కోలాట కార్యక్రమం చేపట్టారు. అనంతరం ప్రధాన కార్యదర్శి ముక్కు మహాలక్ష్మి మాట్లాడుతూ ఐదవ సారి చర్చలకు పిలుస్తున్న సందర్భంగా ముందుగా తాళాలు పగలగొట్టిన వారి మీద చర్యలు తీసుకోవాలని, జీవో నెంబర్ 2 ఎస్మా చట్టం ఉపసంహరించుకోవాలని ఆమె కోరుతూ అంగన్వాడీలపై కక్షతో ఉద్యోగాలు తొలగిస్తామని నోటీసులు పంపడాన్ని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఆమె అన్నారు. అంగన్వాడీలతో చర్చించి వారి వేతనాలు పెంచి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. టెంటు శిబిరంలో హెల్పర్ జీవమని అకస్మాత్తుగా స్పృహ తప్పి పడిపోవటంలో వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చడం జరిగినది. అనంతరం ర్యాలీగా వెళ్లి అంగనవాడి డిమాండ్లు పరిష్కరించాలనీ, ప్రజల మద్దతు కావాలని జగనన్నకు చెబుదాం కోటి సంతకాలు విన్నపం కార్యక్రమం లో సంతకాల సేకరణ చేపట్టటం జరిగినది. ఈ కార్యక్రమం లో రెడం తిరుపతమ్మ, గొర్రె ముచ్చు సలోమి, తాతపూడి ప్రమీల, దొడ్డ హైమావతి, బిజ్జమ్ జయమ్మ, మాదిరెడ్డి అరు ణ, చిలకల వెంకటనారాయణమ్మ, రాయల రమాదేవి, మల్లేశ్వరి, ముంగార కుమారి, శెట్టి సునీత, పద్మ పాల్గొన్నారు.

# ఉత్సాహంగా 'ఆడుదాం ఆంధ్ర' ఆటల పోటీలు



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల స్థాయిలో ప్రారంభమైన ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలను శుక్రవారం జరిగే ఆటల పోటీలను ఎంపీడీవో సుకుమార్ మండల విద్యాశాఖ అధికారులు దాస్ ప్రసాద్, రామిరెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆడుదాం ఆంధ్ర ప్రోగ్రాంలో భాగంగా బ్యాట్మెంటన్, ఖోఖో పోటీలు ప్రారంభించడం జరిగింది. ఎంపీడీవో సుకుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. విద్యార్థిని విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఆడుదాం ఆంధ్ర ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థులకు ఉపయోగకరమని తెలిపారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారికి నియోజకవర్గ స్థాయిలో, జిల్లాస్థాయిలో, రాష్ట్రస్థాయిలో ఆడే అవకాశం రావడం జరుగుతుందితెలిపారు రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలిగండ్ల సర్పంచి తాతపూడి సురేష్ బాబు, మండల పరిషత్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఇతర ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

### గిద్దలూరులో వివేకానంద స్వామి జయంతి వేడుకలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: అసెంబ్లీ పరిధిలో బీజేపీ నాయకుల సమక్షంలో వివేకానంద స్వామి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు పిడతల రమేష్ రెడ్డి, గిద్దలూరు రూలర్ అధ్యక్షుడు కాకనూరు తిరుపాల రెడ్డి, జిల్లాఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి మట్టిమల్ల పుల్లయ్య, జిల్లా ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి దూదేకుల బాదుల్లా, రాచర్ల మండల అధ్యక్షుడు మీనిగె రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

### కోటి సంతకాల సేకరణ చేస్తున్న అంగన్వాడీలు



వేమూరు(భట్టిప్రోలు),మేజర్ న్యూస్: తమన్యాయమైనటువంటి సమస్యలు పరిష్కరించాలంటూ అంగన్వాడి వర్కర్లు చేస్తున్న ఆందోళన కార్యక్రమాలు 32వ రోజుకు చేరాయి.ప్రభుత్వం తమ న్యాయమైన సమస్యలు పరిష్కరిం చాలంటూ అంగన్వాడీ వర్కర్లు కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తమ దీక్షా శిబిరం వద్ద సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం అంగన్వాడి వర్కర్ల సమస్యల పరిష్కారంలో మొండి వైఖరి విన్నాడాలని,గతంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు తమ వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సిఐటియు నాయకులు అగస్టిన్,అంగన్వాడీ వర్కర్లు జయప్రద, ధనమని, రెబ్బమ్మ, అమల తదితరులు పాల్గొన్నారు.

# వికసిత భారత్ సంకల్పయాత్రలో కేంద్రప్రభుత్వ పథకాలపై అవగాహన



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అన్నిశాఖల అధికారులతో కలిసి ప్రజలకు వివరించడానికి చేపట్టిన వికసిత భారత్ సంకల్పయాత్ర శుక్రవారం మండలకేంద్రమైన సి.ఎస్.పురం, పెదగోగులపల్లి పంచాయితీలో మండల బిజెపి అధ్యక్షుడు ఇండ్ల వెంకటసత్యం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామపంచాయితీలలో కేంద్రప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలను డిజిటల్ మొబైల్ వ్యాన్ ద్వారా ప్రదర్శించారు. ఈ సందర్భంగా సిఎస్ పురంలో జరిగిన సమావేశంలో నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కొండిశెట్టి వెంకటరమణయ్య మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి ఉజ్జ్వల పథకం కింద ఉచితంగా గ్యాస్ పంపిణీ, అయుష్మాన్ భారత్,జన్ దన్ యోజన, పోషకయోజన, ఇతర కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి వివరించి డిజిటల్ వ్యాన్ ద్వారా ప్రదర్శించి కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల క్యాలెండర్ ఆవిష్కరించి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అదేవిధంగా పెదగోగులపల్లిలో జరిగిన సమావేశంలో అధికారులు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం దేశప్రజల కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టినట్లు ప్రజలు సద్వినియోగ పరచుకోవాలని తెలిపారు. అనంతరం ఆయా గ్రామాలలో ప్రధానమంత్రి ఉజ్జ్వల పథకం కింద మంజూరు అయిన గ్యాస్ పొయ్యిలు, సిలిండర్లు ప్రజాప్రతినిధులు ,అధికారులు భారత్ గ్యాస్ ప్రతినిధులు పలువురు లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో యంపిడిఓ రామచంద్రరావు, తహశీల్దార్ షేక్ నాగుల్ మీరా, ఇఓపిఆర్డి సుందరరామయ్య, నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కొండిశెట్టి వెంకటరమణయ్య, సిఎస్ పురం సర్పంచ్ శ్రీరాం పద్మావతి, ఉపసర్పంచులు పి.నరసయ్య, మిరియం వెంకటేశ్వర్లు, మండల బిజెపి అధ్యక్షుడు ఇండ్ల వెంకటసత్యం, పంచాయితీ కార్యదర్శి రాంప్రసాద్, గ్యాస్ ప్రతినిధులు హరి, శ్రీను, నాయకులు, అధికారులు, సచివాలయం సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఎస్.వి.ఎన్. ఏ. పూర్వ విద్యార్థుల కలయిక



రేపల్లె, మేజర్‌న్యూస్: ధనం అనేది అనేకవిధాలుగా అంపాదించవచ్చు కాని బంధాలనేవి ఇలాంటి ఆత్మీయ సమావేశాల ద్వారానే సాధ్యమని 1988 బ్యాచ్ పూర్వక విద్యార్థుల కమిటీ కన్వీనర్ జాన్ అన్నారు.శుక్రవారం రేపల్లె మండలం చాట్రగడ్డలోని సనాతన వేదాంత నిష్టాశ్రమ ఉన్నత పాఠశాల 1988 బ్యాచ్ 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశ%శీ% ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆనాటి మధుర స్మృతులను స్మరించుకొంటూ, ఒకరినొకరు పలకరించుకున్న విధానం అద్భుతం అన్నారు. ప్రతి ఒక్కరం అప్పటి తీపి గుర్తులను నెమరు వేసుకుంటూ తమ స్నేహితులు కనపడినప్పుడు వారిని ఆత్మీయంగా పలకరించి వారి కష్టసుఖాలలో ఒకరికి ఒకరు అండగా నిలబడాలని జాన్ కోరారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయులను గ్రూప్ అధ్యక్షులు దారం రమేష్ వల్లూరి శ్రీనివాస్ సన్మానించారు. ఈ కార్యక్రమానికి పెనుమూడి సాయి ప్రసాద్ అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్రం మురళీ మోహన్ కి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రతిభ పురస్కారం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం వెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులుగా పని చేస్తున్న గుర్రం మురళీమోహన్ కి విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడం లో ఏపీ ఎస్ ఎస్ టి ఎఫ్ వ్యవస్థాపక సభ్యులుగా రాష్ట్రవ్యాప్తంగా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులకు చేసిన కృషికి గుర్తింపుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రతిభ పురస్కారం లభించింది. ఎమ్మెల్సీ కె. లక్ష్మణరావు వారి తల్లితండ్రుల పేరు మీదుగా ఏర్పాటు చేసిన కె.వి.ఆర్ మరియు విజయలక్ష్మి ట్రస్ట్ తరపున భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 74 సంవత్సరాలు పూర్తి చేసుకుని 75 వ సంవత్సరంలోనికి అడు గిడిన సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రతిభా పురస్కారానికి ఎంపిక చేశారు.ఈనెల 28వ తేదీన గుంటూరులో జరిగే ప్రతిభా పురస్కార ఉత్సవంలో ప్రతిభా పురస్కారాన్ని అందజేయనున్నారు.

## దత్త గాన లహరి సీడి ఆవిష్కరణ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల శంకర విద్యాలయం వేదికగా రావినూతల శ్రీరామమూర్తి రచించిన దత్త గాన లహరి పుస్తకము మరియు సీడి ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమాన్ని దత్తాత్రేయ స్వామి సన్నిధిలో వారి కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. కుటుంబ సభ్యులు మాట్లాడుతూ నాటక రంగంలో, సాహిత్య రంగంలో రావినూతల ఎంతో కృషి చేసి విశేష గుర్తింపు పొందారని, దత్త గాన లహరి ద్వారా భక్తి పాటల్ని ప్రచారం చేయటం పూర్వజన్మ సుకృతం అని వారు తెలియజేశారు. ప్రముఖ సంగీత విద్వాంసురాలు జె.నాగపూర్ణ రమాదేవి మాట్లాడుతూ దత్తాత్రేయ గీతాల్ని స్వరపరటం సంతోషకరమని, వారి శిష్య బృందమే దత్త గీతాల్ని ఆలపించారని, స్థానిక వి.ఆర్. డిజిటల్ స్టూడియోలో ఆడియో, వీడియో రూపకల్పన జరిగిందని తెలియజేశారు. అనంతరం రావినూతల కుటుంబ సభ్యులు గాయనీమణుల్ని, కళాకారుల్ని సత్కరించారు. ఈ కార్యక్రమంలో రావినూతల కుటుంబ సభ్యులు ప్రకాష్, అన్నపూర్ణ, శేషసాయి ఆనంద్, వి.ఆర్. క్రియేషన్స్ డైరెక్టర్ కె. చంద్రశేఖర్, ఏ.ఎస్. చలపతిరావు, శిఖరం భుజగేంద్రమౌళి, వెంకు సనాతని మరియు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి ట్యాంక్ నిర్మాణ పనులు పరిశీలించిన మోపిదేవి

రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి గ్రామంలో మంచినీటి సమస్యను పరిష్కరించడానికి ప్రత్యేక ప్రణాళికలను అమలుపరుస్తున్నామని అందులో భాగంగా రాజు కాల్వ చుట్టుపక్కల గ్రామాలకు వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టామని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు శుక్రవారం రాజు కాల్వ గ్రామం లోని వాటర్ ట్యాంక్ నిర్మాణాన పనులను పరిశీలించి అనంతరం ఆయన మాట్లాడుతూ రాజు కాల్వ గ్రామంలో చాలాకాలం నుండి వాటర్ సమస్య ఉండేదని ఆ సమస్యను ఆ గ్రామ ప్రజలు స్థానిక నాయకుల ద్వారా తెలుసుకొని వెను వెంటనే స్పందించి 40000 లీటర్ల వాటర్ ట్యాంక్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ ట్యాంకు ద్వారా రాజు కాలవ చుట్టుపక్కల గ్రామాలకు వేసవి సమయంలో మంచినీటి ఇబ్బంది తలెత్తదని ఆయన తెలిపారు దుష్ట



ఉంచుకొని ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీ తెలిపారు అనంతరం అధికారులతోనూ కాంట్రాక్టర్ తో మాట్లాడి నాణ్యత లో ఎటువంటి లోపం జరిగిన సహించేది లేదని త్వరగా నిర్మాణం చేసి ప్రజలకు మీరందించాలని ఆదేశాలు జారీ చేశారు. తమ చిరకాల కోరిక నెరవేర్చిన సీఎం జగన్ కి ఎంపీ మోపిదేవి



వెంకట రామారావు కి ఆ గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తల శీల శ్రీనివాసరావు(రాజుకాల్వ శ్రీను) మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షులు గాదె వెంకయ్య బాబు, నియోజకవర్గ సర్పంచ్ అధ్యక్షులు మండలి అంజయ్య, వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడే దగ్గుమళ్ళ ప్రసాదరావు ప్రజా పరిచయ వేదిక కార్యక్రమం

బాపట్ల, మేజర్‌న్యూస్: మాజీ ఐఆర్ యస్ దగ్గుమళ్ళ ప్రసాదరావు ప్రజా పరిచయ వేదిక కార్యక్రమం నేడు జరగనుంది.ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను దగ్గుమళ్ళ ప్రసాద రావు తనయుడు దగ్గుమళ్ళ రాధే తన అనుచరులతో కలిసి శుక్రవారం సభాస్థలిని పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సేవ చేయాలనే సంకల్పంతో తెలుగుదేశం పార్టీ తరుపున బాపట్ల పార్లమెంట్ అభ్యర్థికి రాజకీయ అరంగేట్రం చేయాలనే ఆలోచనతో బాపట్ల పార్లమెంట్ పరిధిలో గల తన ఆత్మీయులతో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. దగ్గుమళ్ల ప్రసాదరావు బాల్యం మొత్తం స్థానికంగా బాపట్ల పట్టణంలోని దగ్గుమల్లివారిపాలెం,ఖాజీపాలెం తన పుట్టిన ఊరు అని ఆయన తెలిపారు.తన తల్లిదండ్రులు వృత్తి రీత్యా అధ్యాపకులు కావడంతో చీరాల,చిన్నగంజాం పలు ప్రాంతాల్లో ప్రాథమిక విద్యాభ్యాసం చేశారని.అనంతరం ఉన్నత చదువులు కోసం హైదరాబాద్ లో విద్యను



కొనసాగించారు.అనంతరం దేశంలో పలు చోట్ల ఇండియన్ రెవిన్యూ సర్వీస్ లో పలు హోదాల్లో పనిచేసినట్లు ఆయన తెలిపారు.నేడు బాపట్ల పట్టణ పరిధిలో గల క్రిస్టియన్ భవన్ లో ఉదయం 10 గంటలకు జరిగే ప్రజా పరిచయ వేదిక కార్యక్రమానికి బాపట్ల పార్లమెంట్ పరిధిలోని బాపట్ల ,రేపల్లె,వేమూరు,చీరాల,పర్చూరు,అద్దంకి నియోజకవర్గాల ప్రజలు వేలాదిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి దేవతోటి సుందరయ్య,జంగం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు





బాపట్లటౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు వేడుకలను ఈరోజు నిర్వహించారు.ఈ సందర్భంగా బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంట్ ముప్పలనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ సంక్రాంతి అనగా నూతన క్రాంతి అని, సూర్యుడు మకర రాశిలో ప్రవేశించడాన్ని మకర సంక్రాంతి అంటారు. ఈ సంక్రమణాన్నే సంక్రాంతి అంటారని తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా ముందుండాలని తెలిపారు. సెక్రటరీ మానం నాగేశ్వరావు మాట్లాడుతూ తెలుగు నాట సంక్రాంతి పెద్ద పండుగ గా వ్యవహరిస్తారని, రైతులకు పంటలు ఇంటికి రావడంతో కొంచెం తీరిక దొరికి సంబరాలు చేసుకునే పండుగ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల సీసీపీ విద్యార్థులు పల్లెటూరి వాతావరణన్ని కృత్రిమంగా సృష్టించి రైతుల గొప్పదనాన్ని తెలియజేశారు. బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ మేనేజ్మెంట్ భోగి మంటలు పొంగళ్ళు కార్యక్రమాలను ప్రారంభించారు . అనంతరం గంగిరెద్దులు, హరిదాసులు వేసిన నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి . విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు అయిన భరతనాట్యం , కోలాటం ఫోక్ డాన్స్ మరియు రంగవల్లులు వివిధ ప్రదర్శనలతో ఎంతో అలరించారు . ఈ సంబరాల్లో బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ గెల్లీ దిలీప్ దొప్పలపూడి రామ మోహన్ రావు ,జాయింట్ సెక్రెటరీ కొమ్మినేని హరి పద్మ ప్రసాద్, ట్రెజరర్ తాళ్లూరి రామకృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ నజీర్ పాల్గొన్నారు. కళాశాల డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొఫెసర్ డి నిరంజన్ బాబు సంక్రాంతి సంబరాలు వేడుకలను పర్యవేక్షించారు . ఈ కార్యక్రమమునకు వివిధ విభాగపు అధిపతులు , అధ్యాపకులు విద్యార్థులు పాల్గొనినారు.

## ప్రాథమిక హక్కుల చట్టం నీరుగారుస్తున్న జగన్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: భూ యాజమాన్య హక్కు చట్టానికి వ్యతిరేకంగా బాపట్లలో జరుగుతున్న న్యాయవాదుల నిరసన దీక్షకు మద్దతుగా బాపట్ల నియోజవర్గ జనసేన పార్టీ సంఘీభావం తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ మాట్లాడుతూ జగన్ దోచుకున్న ఆస్తులను చట్టబద్ధం చేసుకునేందుకు ఈ చట్టం చేశారని,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ భూ యాజమాన్య హక్కు చట్టం ఇది సైకో అయిన జగన్ చేసిన చట్టమని,ఆస్తి హక్కు కూడా ప్రాథమిక హక్కు, మానవ హక్కు అని మన రాజ్యాంగం మరియు సుప్రీంకోర్టు చెబుతుందని,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించిన హక్కులకు వైసిపి ప్రభుత్వం విఘాతం కల్పిస్తోందని, రాజ్యాంగానికి లోబడి రాష్ట్ర పాలన జరగటం లేదని, న్యాయ వ్యవస్థ పరిధిని తగ్గించడానికి వీళ్లు ఎవరని, ప్రజల ఆస్తులకు సంబంధించిన పట్టాదారు పాసు పుస్తకాలలో,సర్వే రాళ్లపై జగన్ రెడ్డి బొమ్మలు ఎందుకని, రాష్ట్రంలో ప్రజల ఆస్తులన్నీ పాలకుల గుప్పిట్లో ఉంచు కునేందుకు ఈ కొత్త చట్టమని,భూ యాజమాన్య హక్కు చట్టంలోని లోగు ట్టు ఏమిటో సామాన్యుడికి అర్థం అయ్యే లా చేసే బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ఆరుమల్ల సుజిత్,గోగనా ఆదిశేషు, ఇమ్మడిశెట్టి కాటూరి రత్నకుమార్, నామన శ్యాం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ ద్వారానే బీసీలకు రాజకీయ గుర్తింపు

రేపల్లె, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ ద్వారానే బీసీలకు రాజకీయ ప్రాధాన్యత లభించిందని రాష్ట్ర టీడీపీ బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ఆధ్వర్యంలో రేపల్లె పట్టణ 16 వ వార్డు శ్రీ కృష్ణ మందిరం వద్ద జయహో బీసీ సదస్సు రేపల్లె పట్టణ టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడు పందరబోయిన గోపి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కొక్కిలిగడ్డ మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం లో బీసీ పేరు వల్లించడం తప్ప బీసీ లకు చేసిందేమి లేదన్నారు. ఈ ప్రభుత్వం లో రాష్ట్రంలో 74 మంది బీసీ లను క్రూరంగా చంపబడ్డారని,5వేల మంది బీసీ నాయకులపై అక్రమ కేసులు పెట్టి నిర్భందించారని ఆవేదన వ్యక్తంచేశారు. 75,760 కోట్లు బీసీ సబ్ ప్లాన్ నిధులు దారి మల్లాయని,ఆధరణ తో పాటు 30 సంక్షేమ పథకాలు రద్దు చేసారని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేతలు జి.వి.నాగేశ్వర రావు,పి.వి.చింతా రావు,రాష్ట్ర మహిళా సెల్ ప్రదాన కార్యదర్శి దున్నా జయప్రధ,రాష్ట్ర పద్మశాలి సాధికార కమిటీ సభ్యుడు తాడిపర్తి మల్లిఖార్జునరావు, జిల్లా పార్టీ కార్యదర్శి పి.లక్ష్మీనరసమ్మ,గౌడ,నాయీబ్రాహ్మణ సాధికార కమిటీ కన్వీనర్లు చెన్ను నాగమల్లేశ్వర రావు,తంగళ్ళమూడి సాయిబాబు,టౌన్ పార్టీ ప్రదాన కార్యదర్శి



డొక్కు వెంకటేశ్వరరావు,మాజీ కౌన్సిలర్ కరేటి కోటి,యేమినేని యానాధిరావు,మోర్ల అరుణకుమారి,దాసరి అమరనాథ్ వెనిగళ్ళ శివ సుబ్రహ్మణ్యం,ఆరాధ్యుల ధనుంజయరావు,నీలి వెంకయ్య, నల్లూరు అజయ్,కొడాలి సాంబశివ రావు,కొలుసు రామకృష్ణ తదితర బీసి నాయకులు పాల్గొన్నారు.

## ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రొఫెషనల్స్ సమావేశం



కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజకవర్గ ప్రొఫెషనల్స్ సమావేశం టిడిపి కందుకూరు నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆద్వర్యంలో నేడు పట్టణంలోని వెంగమాంబ కళ్యాణ మండపంలో సాయంత్రం 5 గంటలకు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి కందుకూరు నియోజకవర్గంలోని విద్యావంతులు, ఉద్యోగులు, గ్రాడ్యుయేట్లు తప్పక హాజరు కావాలని ఇంటూరి నాగేశ్వరరావు కోరారు.

## ప్రకాశం కళాశాలలో సంక్రాంతి రంగోలి పోటీలు

### రంగుల హరివిల్లుల కళాశాల ప్రాంగణం

కందుకూరు, మేజర్‌న్యూస్: ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో సంక్రాంతి పండగ సందర్భంగా విద్యార్థినులకు శుక్రవారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. విద్యార్థినిలు అద్దిన అందమైన ముగ్గులను సందర్శించిన కళాశాల అధినేత కంచర్ల రామయ్య మంత్ర ముగ్దులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాక్షాత్తు సంపద అధిదేవత లక్ష్మీదేవి దిగి



వచ్చి కటాక్షాన్ని ప్రసాదించేంత అందంగా ముగ్గులు తీర్చిదిద్దారని ప్రశంసించారు. లక్ష్మీదేవి అనుగ్రహంతో తమ విద్యార్థులు, కళాశాల సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్య శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. సాంప్రదాయ విలువలు తగ్గుముఖం పట్టిన ఈ కాలంలో, వాటి విలువలను తెలిపే ముఖ్య ఉద్దేశంతో అన్ని పండుగలను కళాశాలలో జరుపుకోవడం తమ కళాశాల ఆనవాయితీ అని కళాశాల టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కంచర్ల విజయ శ్రీనివాస్ అన్నారు. ఈ పండుగ వేడుకలు విద్యార్థుల్లో ఒత్తిడిని తగ్గిస్తాయన్నారు. దీని ద్వారా వారు చదువులపై సమర్థవంతంగా దృష్టి పెట్టగలరన్నారు. ముగ్గుల పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడం తనకు ఆనందాన్ని కలిగించిందన్నారు. సంక్రాంతి ఆధ్యాత్మిక తో పాటు శాస్త్రీయంగా ప్రాముఖ్యత కలిగిన పండుగని శ్రీనివాస్ సతీమణి కంచర్ల ఇందిరాదేవి విద్యార్థులతో అన్నారు. కళ్ళాపి చల్లి అందంగా వేసిన ముగ్గులు లక్ష్మీదేవి కటాక్షాన్ని పొందేలా చేస్తాయని, గొబ్బెమ్మలతో వేసిన భోగిమంటలు క్రిమి కీటకాలను అంతం చేస్తాయని, గాలిని శుద్ధి చేస్తాయని వివరించారు. అందమైన ముగ్గులతో రంగుల హరివిల్లుల కళాశాల ప్రాంగణాన్ని మార్చిన విద్యార్థులను ఆమె అభినందించారు. అనంతరం కళాశాల అధ్యాపకులు డాక్టర్ పావని, డాక్టర్ సురియ బేగం, ఇందిరా దేవి, సులోచన, బిందు, రూప మరియు శ్రీదేవీ జ్యూరీగా వ్యవహరించి ఐదు ఉత్తమ ముగ్గులను ఎంపిక చేశారు. పి. గాయత్రి, డి. అపూర్వ, పి. ప్రియంవద, కె. అమృత, వై. భవానీ, మునీషా, ఎం. వెంగమ్మ, వై. విజయ, పి.వి.దీపిక మరియు పి.శ్రావణి లకు రామయ్య బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ వరపర్ల హరిబాబు, అకడమిక్ ఇంచార్జ్ ఎస్.ఎం మీరావాలి, పి.డి సుబ్రహ్మణ్యం, డాక్టర్ శైలేష్, దాసరి కొండలరావు, ముని, షరీఫ్, ఏడుకొండలు, శ్రీనివాస్ రెడ్డి మరియు తదితర కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు.

## వైకాపా రాక్షస పాలనకు ప్రజలు చరమగీతం పాడాలి

### - బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో మార్కాపురం మాజీ శాసన సభ్యులు కందుల







పొదిలి,మేజర్‌న్యూస్: వైకాపా రాక్షస పాలనకు రానున్న ఎన్నికల్లో చరమగీతం పాడాలని మార్కాపురం మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి కందుల నారాయణరెడ్డి కోరారు. శుక్రవారం స్థానిక 11వ వార్డులో మాజీ ఎంపిటిసి డాక్టర్ ఇమాంసాహెబ్ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న కందులకు మహిళలు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. నాయకులు కందులకు పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సంధర్భంగా కందుల మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రాన్ని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సర్వనాశనం చేశారన్నారు. రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలన్నారు. తనకు ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం కల్పిస్తే నియోజవర్గ ప్రజల కష్టాలు తీరుస్తానని హామీనిచ్చారు.

కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కాటూరి పెద్దబాబు, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ ,రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి యలమంద, మండల కన్వీనర్ మీగడ ఓబులరెడ్డి, పట్టణ కన్వీనర్ ముల్లా ఖుద్దూస్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి షేక్ గౌస్‌బాష, రాష్ట్ర లీగల్‌సెల్ కార్యదర్శి ఎస్ఎం బాష, జిల్లా లీగల్‌సెల్ అధికార ప్రతినిధి షేక్ షబ్బీర్, జిల్లా కార్యదర్శి యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాజీ శివాలయం ఛైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, మైనార్టీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి షేక్ యాసిన్, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, మండల యూత్ అధ్యక్షులు పోపూరి నరేష్‌బాబు, మాజీ ఎంపిటిసి గాలిముట్టి నరసింహారావు, మహిళా నాయకులు షేక్ షహనాజ్‌బేగం, షేక్ మెహరున్నీసాబేగం, మాజీ టిఎన్ఎస్ఎఫ్ నాయకులు షేక్ షబ్బీర్, మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లికార్జున, షేక్ షాహీద్, వీరిశెట్టి సురేష్, షేక్ మౌలాలి, ముల్లా బుచ్చిబాబు, ముల్లా రబ్బానీ, షేక్ మస్తాన్‌వలి, సందానీ, వెంకటేశ్వర్లు, టెంట్‌హౌస్ రాము, ముని శ్రీను, టెంట్‌హౌస్ రాము, యూత్ నాయకులు షేక్ కాలేషా, మొహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## మేమంతా కలిసి పోయాం... పార్టీ కోసం పని చేస్తాం

- ఆదిమూలపు సురేష్ బాబును ఆదరించండి
- కొండేపి నియోజకవర్గంలో వైసీపీ జెండా ఎగురవేయాలి
- పార్టీ కార్యకర్త నాయకులు పట్టుదలతో పని చేయాలి
- రాజ్యసభ సభ్యులు, వైకాపా రీజనల్ కో ఆర్డినేటర్ విజయసాయిరెడ్డి



జరుగుమల్లి మేజర్‌న్యూస్ : కొండేపి నియోజకవర్గం ప్రస్తుతం వర్గాలు పోలుతో గ్రూపులతో ఎవరికి వారు యమునా తీరుగా ఉండటంతో అధిష్టానం పిలుపుమేరకు శుక్రవారం కొండేపిలో శ్రీ సీతారామ కళ్యాణ మండపంలో కొండేపి నియోజకవర్గం స్థాయి ఆత్మీయ పరిచయ కార్యక్రమం రాష్ట్ర మంత్రివర్యులు ఆదిమూలపు సురేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి వైకాపా రీజనల్ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి ప్రభుత్వ సలహాదారులు సోషల్ జస్టిస్ జూపూడి ప్రభాకర్ వైసిపి వేముల నియోజవర్గం ఇంచార్జ్ వరి కోటి అశోక్ బాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా తొలుత వీరందరికీ నియోజకవర్గ వైసిపి నాయకులు కార్యకర్తలు గజదండతో సత్కరించారు ఈ సందర్భంగా విజయసాయి రెడ్డి మాట్లాడుతూ కొండేపి నియోజకవర్గం 2024లో అధిక మెజార్టీతో ఆదిమూలపు సురేష్ బాబును గెలిపించాలని బాధ్యత నియోజకవర్గంలో కార్యకర్తలు నాయకులు కలిసి మెలిసి పనిచేయాలని పార్టీని గెలిపించుకోవాలన్నారు మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశం మేరకు కొండేపి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్తగా ప్రస్తుతం రాష్ట్ర మంత్రివర్యులు ఆదిమూలపు సురేష్ బాబును ఇంచార్జిగా బాధ్యతలు అప్పగించినట్లు రాజ్యసభ సభ్యులు రీజనల్ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి పిలుపునిచ్చారు గతంలో ఈ నియోజకవర్గంలో ఇన్చార్జిగా బాధితులు వహించిన వేముల నియోజవర్గ ఇన్చార్జ్ వరికోటి అశోక్ బాబు ప్రభుత్వ సలహాదారులు జూపూడి ప్రభాకర్ రావు సమక్షంలో అందరూ కలిసి ఆదిమూలపు సురేష్ బాబును అధిక మెజారిటీతో గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గతంలో ఏం జరిగిందో మనసులో పెట్టుకోకుండా జరగాల్సిన దానిపై దృష్టి పెట్టి ఎన్నికలు సమయం దగ్గర పడటంతో వచ్చే నెలలో ఎన్నికల కోడ్ వస్తుందని తీసుకోవాల్సిన జాగ్రత్తలు పార్టీ కోసం కష్టపడి పని చేయాలని రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి పేర్కొన్నారు వేముల నియోజకవర్గం ఇంచార్జ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశం మేరకు మేమంతా కలిసి పోయామని పార్టీ ఆది స్థానం పిలుపుమేరకు కొండేపి నియోజకవర్గం రాష్ట్ర మంత్రివర్యులు ఆదిమలపు సురేష్ బాబుకు ఇన్చార్జిగా ఇక్కడ ఇవ్వడం జరిగిందని వర్గాలు విభేదాలు ఏమి లేకుండా కలిసిమెలిసి పనిచేస్తామని సురేష్ బాబును అధిక మెజారిటీతో గెలిపించేందుకు నియోజకవర్గంలోని కార్యకర్తలు నాయకులు పనిచేయాలని పార్టీని గెలిపించుకుందాం మళ్ళీ మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు ఈ సమావేశంలో ఆరు మండలాల నియోజవర్గ కన్వీనర్లు గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బూచేపల్లిని కలసిన పలు గ్రామాల నాయకులు





దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గం వైకాపా ఇంచార్జ్, మాజీ ఎమెల్యే బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి పలు గ్రామాల నాయకులు కలిశారు. శివ ప్రసాద్ రెడ్డిని ఆ పార్టీ అధిష్టానం ఇంచార్జ్‌గా ప్రకటించింది. అందులో భాగంగా పలు గ్రామాలకు చెందిన వై.సి.పి నాయకులు, కార్యకర్తలు జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, శివ ప్రసాద్ రెడ్డిలను కలిసి అభినందనలు తెలిపారు. పూలమాల, శాలువాతో కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. పలు ప్రభుత్వ శాఖల అధికారులు కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఈ మూడు నెలలు కష్టపడి దర్శిలో విజయం సాధించి జగనన్నకు గిఫ్ట్‌గా ఇద్దామ్మని కార్యకర్తలను కోరారు.

## దర్శిలో గెలిచి జగనన్నకు గిఫ్ట్ ఇస్తా

### - విజయసాయి రెడ్డిని కలసిన బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాద్‌రెడ్డి



దర్శి, మేజర్‌న్యూస్: రాజ్యసభ సభ్యులు, వైకాపా అధికార ప్రతినిధి విజయ సాయి రెడ్డిని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఆమె తనయుడు దర్శి వైకాపా ఇంచార్జ్, మాజీ ఎమెల్యే శివ ప్రసాద్ రెడ్డి కలిశారు. దర్శి నియోజకవర్గం ఇంచార్జ్‌గా తనను ప్రకటించినందుకు ధన్యవాదాలు తెలిపారు. దర్శిలో గెలిచి జగనన్నకి గిఫ్ట్ ఇస్తామన్నారు. విజయ సాయి రెడ్డిని బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాద్ రెడ్డి ఘనంగా సన్మానించారు.

# టిజేఆర్ రాజకీయ దారెటో....?

సుధాకర్ బాబు తీరుపై పార్టీ అధిష్టానం సీరియస్

మేరుగ పరిచయ వేదికకు టీజేఆర్‌తో పాటు బాలినేని డుమ్మా – బాలినేని వ్యవహార శైలిపై కూడా ఆరా...

నాలుగు మండలాల నుండి అరకొర నేతలు హాజరు

టీజేఆర్‌ను పార్టీ నుండి సస్పెండ్ చేయాలంటూ సభలో నినాదాలు

సంతనూతలపాడు నేతలకు ఎమ్మెల్యే అభ్యర్థిగా మేరుగ పరిచయ వేదిక

జగనన్న పంపించాడు, నన్ను ఆశీర్వదించండి : మేరుగ నాగార్జున

టీజేఆర్ తీరును సిఎం దృష్టికి తీసుకెళ్తా : కో ఆర్డినేటర్ విజయ సాయిరెడ్డి







ఒంగోలు, మేజర్‌న్యూస్: మళ్లీ సంతనూతలపాడు నియోజకవర్గంలో రాజకీయ వేడి మొదలైయ్యింది. టీజేఆర్ వ్యవహార శైలిపై అధిష్టానం సీరియస్ అయ్యింది. రానున్న 2024 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి, వైసీపి అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వ్యూహాత్మంగా వ్యవహరిస్తున్నారు. ప్రతీ నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యేలపై సర్వేలు చేసి, గెలుపు గుర్రాల కోసం వెతుకులాట మొదలు పెట్టారు. ఈక్రమంలో ఇప్పటికే ఎమ్మెల్యే, ఎంపీల అభ్యర్థుల సంబంధించి మూడు జాబితాలు విడుదల చేశారు. ఈ క్రమంలో సంతనూతలపాడు సిట్టింగ్ ఎమ్మెల్యే టిజేఆర్ సుధాకర్‌బాబుపై వేటు పడింది. రానున్న ఎన్నికల్లో ప్రస్తుత జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి మేరుగ నాగార్జునను పోటీకి అధిష్టానం గ్రీన్ సిగ్నెల్ ఇచ్చింది. తొలి జాబితాలోనే మేరుగ పేరు స్పష్టం అయ్యింది. దీంతో అప్పటి నుండి టీజేఆర్ రాజకీయ భవిష్యత్తు అంథకారంగా మారింది. టిక్కెట్ కోసం పెద్దలతో ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ టీజేఆర్‌పై జగనన్నకు కనికరం కలగలేదు. ఎస్‌ఎన్‌పాడు అభ్యర్థిగా మేరుగను ప్రకటించి 30 రోజులు దాటినప్పటికీ ఇంత వరకు నియోజకవర్గ ప్రజలకు మేరుగ నాగార్జున పరిచయం కాలేదు. ఈ క్రమంలోనే శుక్రవారం సంతనూతపాడు నియోజకవర్గ ప్రజలకు మేరుగ నాగార్జునను పరిచయ వేదిక నిర్వహించారు.

**టీజేఆర్, బాలినేని ఢుమ్మా....**

ఒంగోలులోని విష్ణు ప్రియ కల్యాణ మండపంలో సంతనూతపాలు ఎమ్మెల్యే అభ్యర్థి మేరుగ నాగార్జున పరిచయ వేదిక జరిగింది. ఈ వేదికకు సిట్టింగ్ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబుతో పాటు మాజీ మంత్రి, ఒంగోలు శాసన సభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి ఢుమ్మా కొట్టారు. నగరంలో మాత్రం ఇరువురి ఫోటోలతో ప్లెక్సీలు హల్‌చల్ చేశాయి. కాని కార్యక్రమానికి మాత్రం ఇరువురు ఢుమ్మాపై అధిష్టానం సీరియస్ అయ్యింది.

**జగనన్న పంపించాడు...నన్ను ఆశీర్వదించండి : మేరుగ నాగార్జున**

జగనన్న పంపించాడు, నన్ను ఆశీర్వదించండంటూ పరిచయ వేదికలో ఎమ్మెల్యే అభ్యర్థి మేరుగ నాగార్జున పార్టీ శ్రేణులను అభ్యర్థించారు. తన రాజకీయ జీవితం గురించి వివరించారు. వైఎస్ రాజశేఖర్ ఆశీస్సులతో రాజకీయాల్లోకి వచ్చాను, వారి తనయుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సహకారంలో ఈ స్థాయిలో ఉన్నానని తెలిపారు. సిఎం జగన్మోహన్‌రెడ్డి, పార్టీ పెద్దల ఆశీస్సులతోనే ఇక్కడికి వచ్చాను, వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని కోరారు.

**టీజేఆర్ తీరును సిఎంకి వివరిస్తా: విజయసాయిరెడ్డి**

సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు వ్యవహార తీరు పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి దృష్టికి తీసుకెళ్తానని రీజినల్ కోఆర్డినేటర్, ఎంపి విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం జరిగిన మేరుగ పరిచయ వేదికలో టీజేఆర్ తీరును తీవ్ర స్థాయిలో తప్పు పట్టారు. ఈ పరిచయ వేదిక ఉందని టీజేఆర్‌కు తెలుసు, కాని దురదృష్టశాత్తు మీటింగ్ రాలేకపోతున్నానని టీజేఆర్ మెసేజ్ చేశారని సభకి వివరించారు. టీజేఆర్ తీరును ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లానని అన్నారు. నాపై కొంత మంది తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవ్వరైనా అధిష్టానం ఆదేశాలను శిరసవహించాల్సిందేనని స్పష్టం చేశారు. మన నాయకుడ్నీ విమర్శిస్తే మన నేతలు ప్రతి విమర్శలు చేయాలన్నారు. పార్టీ కోసం ప్రతీ ఒక్క కార్యకర్త కష్టపడి పని చేయాలని విజయసాయిరెడ్డి పిలుపునిచ్చారు. ఈ పరిచయ వేదికలో బాపట్ల ఎంపి నందిగాం సురేష్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, కనిగిరి శాసన సభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్, జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి, మాజీ శాసన సభ్యులు శివ ప్రసాద్‌రెడ్డి, పార్టీ ముఖ్య నేతలు, ఎస్‌ఎన్‌పాడు నియోజక వర్గంలోని నాలుగు మండలాల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 13 తేదీ నుంచి గద్దలగుంట సంక్రాంతి సంబరాలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: గద్దలగుంట గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు జనవరి 13, 14, 15 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు గద్దలగుంట గ్రామాభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షులు డా. కొల్లా నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఆరిగ శ్రీనివాసరావులు తెలియజేశారు. ఈ సందర్భంగా గద్దలగుంట పార్కులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పూర్తిగా గ్రామీణ వాతావరణంలో మన సంక్రాంతి పండుగ సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించే విధంగా 13వ తేదీన ముగ్గులు పోటీలు, 14వ తేదీన పరుగు పందెం, సైక్లింగ్, మ్యూజికల్ చైర్స్, పాటల పోటీలు, షటిల్ డాన్స్ పోటీలు, డ్రాయింగ్, స్కిప్పింగ్, 15వ తారీఖున వకృత్వ పోటీలు, క్రికెట్, బాల్ అండ్ బక్కెట్ పోటీల నిర్వహణ, 15వ తేదీ సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంతో పాటుగా బహుమతి ప్రదాన సభ నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో ఒంగోలు నగర ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ ప్రసన్న చెన్నకేశవ స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ ఈదుపల్లి గురునాధరావు, ధర్మకర్తల మండలి సభ్యులు కుర్రా ప్రసాద్ బాబు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ఉమ్మడిశెట్టి శ్రీనివాసరావు, బి. వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## 14న 'భారత్ జోడో న్యాయ్' యాత్రకు యువజన కాంగ్రెస్ సంఘీభావ ర్యాలీలు

### యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి బి.ఆర్.గౌస్



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈనెల 14వ తారీఖున రాహుల్‌గాంధీ మణిపూర్ నుంచి ప్రారంభించనున్న ప్రతిష్టాత్మక భారత్ జోడో న్యాయ్ యాత్రకు సంఘీభావంగా ప్రకాశం జిల్లాలోని ఏడు అసెంబ్లీలో పరిధిలో భారత్ జూడో న్యాయ యాత్ర సంఘీభావ ర్యాలీలు నిర్వహించడం జరుగుతుందని యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి బి.ఆర్.గౌస్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ ర్యాలీలను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులను ఆదేశించారు. ఈ యాత్ర ఉదయం 10 గంటలకు మొదలై సాయంత్రం 5గంటల వరకు నిర్విరామంగా జరుగుతున్నట్టు తెలియజేశారు. అదే విధంగా యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి బి.ఆర్.గౌస్ ఆధ్వర్యంలో ఒంగోలులో నిర్వహించిన యువజన గర్జన యాత్రకు స్థానిక అద్దంకి బస్టాండ్‌లో బిఆర్ గౌస్ అధ్యక్షతన జరిగిన యువజన గర్జన సభకు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున దిగ్విజయం చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కష్టించి పనిచేయండి గెలుపు తథ్యం: టీడీపీ ఇంచార్జి నరేంద్ర వర్మ

కర్లపాలెం, మేజర్‌న్యూస్:రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు తథ్యమని ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలని తెలుగుదేశం పార్టీ ఇంచార్జి వేగేశన నరేంద్ర వర్మ అన్నారు.కర్లపాలెం మండలం పెదపులుగువారిపాలెం గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం మీ మాటే -నా బాట ,భవిషత్ కు గ్యారెంటీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. గ్రామంలో పార్టీ నాయకులతో కలసి వెళ్లి తెలుగుదేశంపార్టీ విధి విధానాలను వివరిస్తూ మహిళలకు చీర ,నిత్యావసర సరుకుల సంచి ఇస్తూ కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ పెదపులుగువారి పాలెం గ్రామంలోని మంచి నీటి సమస్య లేకుండా చేస్తానని ప్రతి ఇంటికి మంచి కుళాయి ఏర్పాటు చేసే బాధ్యత తనదనన్నారు. ఈ సారి ఎన్నికలల్లో పెదపులుగు వారి పాలెం గ్రామం నుంచి 500 మెజారిటీ తెప్పించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమములో తెలుగుదేశంపార్టీ నాయకులు వై భూపతిరావు,జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి ,కోమట్ల కృష్ణచలపతిరెడ్డి ,పులుగు సముద్రాల రెడ్డి , కుంచాల నాగిరెడ్డి ,కట్టా సుజాత , అభిమానులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల సమస్యల పట్టని బిజెపి, వైసిపి ప్రభుత్వాలు మనకు అవసరమా...?

ఓట్లు, సీట్లు తప్ప రాష్ట్రాభివృద్ధి పట్టించుకోని వైసిపీ ప్రభుత్వం

మీడియాతో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య



ఒంగోలు, మేజర్‌న్యూస్: కేంద్రంలోని మోదీ షాలు మరోసారి దేశ ప్రజలపై మతం మత్తు చల్లి అధికారం చేపట్టేందుకు ప్రయత్నిస్తున్నా యని, దేశ ప్రజలు ఓటు ఆయుధంతో బిజెపి కుయుక్తులను తిప్పి కొట్టాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య పిలుపునిచ్చారు. ఒంగోలు మల్లయ్య లింగం భవనంలో సిపిఐ ప్రకాశం జిల్లా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం మీడియా సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఈశ్వరయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ కేవలం రానున్న ఎన్నికలలో లబ్ది పొందేందుకే జనవరి 22న అయోధ్యలో రామమందిరం మోడీ ప్రారంభిస్తున్నారన్నారు. శ్రీరాముని జన్మదినం అయిన శ్రీరామనవమి ఏప్రిల్ 18న ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తుండగా, ఆరోజున కాకుండా హిందూ సాంప్రదాయం ప్రకారం మంచి దినాలుగా నిర్వహించుకోని పుష్యమాసంలోని జనవరి 22న, ఆలయం పూర్తి కాకుండా మోడీ ఎలా ప్రారంభిస్తారని ప్రశ్నించారు. రామ మందిరం పేరుతో దేశంలోని అన్ని దేవాలయాలలో పసుపు కలిపిన అక్షింతలు ప్రజలకు పంచుతూ హిందుత్వాన్ని ప్రజలలో మరింత రెచ్చగొడుతూ ఎన్నికలలో లబ్ది పొందేందుకు బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి అభివృద్ధి కన్నా మతతత్వాన్ని నమ్ముకొని ఎన్నికలకు పోతుందన్నారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా వేస్తుందన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగ సమస్య మరింత పెరిగింది అన్నారు. బిజెపి బాటలోని రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం కూడా అడుగులు వేస్తుంది అన్నారు. రాష్ట్రంలో ప్రజల సమస్యలను గాలికి వదిలేసి ముఖ్యమంత్రి జగన్ తాడేపల్లి ప్యాలస్‌కె పరిమితమై సీట్లు ఓట్లు అంటూ తర్జనబర్జనలు పడుతున్నారన్నారు. రాష్ట్రంలో పడిపోయింది ముఖ్యమంత్రి జగన్ గ్రాఫేనని, ఎమ్మెల్యేల గ్రాఫ్ కాదని ఒకవైపు అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు చెప్తున్నారని ఎద్దేవా చేశారు. మార్చాల్సింది ఎమ్మెల్యేలను కాదని, జగన్ నని అన్నారు. రానున్న ఎన్నికలలో ప్రజలు ఓటు ఆయుధంతో కేంద్రంలోని బిజెపిని, రాష్ట్రంలోని వైసీపీని ఇంటి బాట పట్టించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ ప్రకాశం జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి పి.వి.ఆర్ చౌదరి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ దారులకు దుప్పట్లు పంపిణీ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం కొత్తనందాయ పాలెం గ్రామంలో కోన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పెన్షన్ దారులకు బాపట్ల శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి అందజేసిన దుప్పట్లను శుక్రవారం పంపిణీ చేస్తున్న ప్రముఖ సినీ రచయిత కోన వెంకట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ సీతారామిరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ ఏడుకొండలు, గ్రామ సర్పంచ్ వెంకటేశ్వరమ్మ అయ్యప్పరెడ్డి, వైసీపీ నాయకులు అంజిరెడ్డి, నాగేశ్వరరెడ్డి, జిల్లా కార్యదర్శి పరమానంద కుమార్, పేరాల సురేష్, చీరాల సత్యనారాయణ రెడ్డి, షంషీర్, తాజ్, దానియల్,కో ఆప్షన్ సభ్యులు అమీర్ బేగ్ , ఎంపిటీసీ ఆసిఫ్, వార్డ్ మెంబర్ జానీ, మార్పు బెనర్జీ తదితరులు ఉన్నారు.

## టీడీపీ సూపర్ సిక్స్ పథకాలను ప్రతి కుటుంబానికి వివరించాలి



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు సొరెడ్డి మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ బూత్ ఇంచార్జ్ టీడీపీ జనసేనల ఉమ్మడి మ్యానిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను ప్రతీ కుటుంబానికి వివారించాలని, టీడీపీ జనసేనల ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజలకు అందించే సంక్షేమ పథకాలను తెలియచేయాలని ప్రతీ ఒక్క తెలుగుదేశం కార్యకర్త గ్రామస్థాయిలో కష్టపడి రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం విజయం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు మోహన్ రెడ్డి, ఎంపీటీసీ పూనూరు భూపాల్ రెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షుడు దూదేకుల సైదులు, రాము, బి. అరుణ్ కుమార్, బైరగాని శంకర్, టీడీపీ సర్పం చులు, క్లస్టర్ ఇంచార్జ్‌లు, యూనిట్ ఇంచార్జ్‌లు, బూత్ ఇంచార్జ్‌లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు మద్దతు తెలిపిన జనసేన పార్టీ నాయకులు



కంభం, మేజర్‌న్యూస్: మండలంలోని కందులాపురం సెంటర్ నందు అంగన్వాడీ టీచర్స్ చేస్తున్న దీక్ష శిబిరం నందు 31వ రోజు ఉద్యమంలో పాల్గొని వారికి మద్దతు తెలియ పరిచిన జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి లంకా నరసింహ రావు ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్స్ సమస్యల పరిష్కారం కొరకు పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌కి తెలియపరిచి పార్టీ మ్యానిఫెస్టోలో పొందుపరిచే విధంగా కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు. మీ సమస్యలు పరిష్కారం కొరకు అంగన్వాడీ టీచర్స్ రాష్ట్ర ఉద్యమ కమిటీ నాయకులు మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌ని కలవమని కోరారు. కార్యకర్తలపై ఎస్మా ఎత్తివేయాలని, జీవో 2 నెంబర్ను రద్దు చేయాలని, ప్రభుత్వం అంగన్వాడి సమస్యలను త్వరగా పరిష్కరించాలని మండల జనసేన పార్టీ అధ్యక్షులు తాటిశెట్టి ప్రసాద్ డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో కంభం మండల అధ్యక్షుడు తాడిశెట్టి ప్రసాద్, బేస్తవారిపేట మండల అధ్యక్షుడు ముంతల మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తిరుపాలు పాల్గొన్నారు.

# మానవుని జీవితంలో ఆధ్యాత్మికత చాలా అవసరం





రేపల్లె, మేజర్‌న్యూస్: భూమి మీద నివసించే ప్రతి మనిషికి ఆధ్యాత్మికత చాలా అవసరం అని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు శుక్రవారం రేపల్లె మండలం లంకేవానిదిబ్బ గ్రామంలో బైబిల్ పేయిత్ లూథరన్ చర్చి ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ యేసు క్రీస్తు ప్రభువు వారు శాంతి సమాధానాలతో మెలగాలని బోధించారని ఆయన బోధనలు కనుగొనంగా ప్రతి ఒక్కరు నడవవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు మానవ జీవితంలో శాంతి సమాధానం లేకపోతే ఆ జీవితం కష్టాలమైమవుతుందని ఆయన తెలిపారు జీసస్ మార్గాన్ని ఎంచుకొని జీవితాలను సన్మార్గంలో నడుపుకుంటూ సమాజంలో ప్రతి ఒక్కరం అగ్రస్థానంలో నిలవాలని ఆయన కోరారు గ్రామాల అభివృద్ధికి ఒకరికొకరు సహకరించుకుంటూ ముందుకు సాగాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్, రాష్ట్ర సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు చిలకలపూడి పాపారావు, బైబిల్ పెయిత్ లూథరన్ చర్చి డైరెక్టర్లు డేవిడ్ దాసరి(యూ.ఎస్. ఏ)పాల్ దాసరి (యూ.ఎస్. ఏ)ఆల్బ్రేక్ట్, బిషప్ షాలేం రాజు, మండల వైయస్సార్ పార్టీ కన్వీనర్ గాదె వెంకయ్య బాబు వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.చర్చి నిర్మాణానికి మోపిదేవి విరాళంచర్చి నిర్మాణానికి రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణారావు తన వంతు తానుగా లక్ష రూపాయలను విరాళంగా అందించారు ఆ నగదును స్థానిక పెద్దలకు అందజేశారు.

## గార్డ్ రూములను ప్రారంభించిన జిల్లా ఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఉంటుందన్న ఎస్పీ బాపట్ల జిల్లా పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తున్నామని, వారి అవసరాలకు అనుగుణంగా తగిన ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. బాపట్ల జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయం వద్ద నూతనంగా నిర్మించిన గార్డ్ రూములను జనవరి 12 న శుక్రవారం ఉదయం జిల్లా ఎస్పీ రిబ్బన్ కత్తిరించి ప్రారంబించారు.జిల్లా ఎస్పీ ముందుగా గార్డ్ సిబ్బంది వద్ద నుండి గౌరవ వందనం స్వీకరించి అర్చకుల వేదమంత్రాల నడుమ నూతనంగా నిర్మించిన గార్డ్ రూములను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి.మహేష్, బాపట్ల డిఎస్పీ టి.వెంకటేశులు, బాపట్ల ఏ.ఆర్ డిఎస్పీ ఎం.డి.హెచ్. ప్రేమ్ కుమార్, జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వి.సూర్య నారాయణ, అడ్మిన్ ఆర్.ఐ ఎల్. మన్మధరావు, వెల్ఫేర్ ఆర్.ఐ బి.శ్రీకాంత్ నాయక్, హెూంగార్డ్ ఆర్.ఐ ఎల్.గోపీనాథ్, బాపట్ల పట్టణ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీస్ సిబ్బంది యొక్క సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. పోలీస్ సిబ్బంది సౌకర్యవంతంగా తమ విధులను నిర్వహిం చడానికి తగిన సదుపాయాలు కల్పించినప్పుడు ప్రజలకు మెరుగైన సేవలను అందించగలుగు తారన్నారు. గడిచిన సంవత్సర కాలంలో జిల్లా పోలీస్ శాఖ అవసరాలకు అనుగుణంగా అర్మెడ్ రిజర్వు కార్యాలయం, ఎమ్.టి కార్యాలయం, సి.సి.ఎస్ పోలీస్ స్టేషన్, డాగ్ కెన్నెల్, వాటర్ ప్లాంట్, క్యాంటిన్ లను ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. పోలీస్ క్యాంప్ కార్యాలయంలో గార్డ్ డ్యూటీ విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉంటారన్నారు. విరామ సమయంలో విశ్రాంతి తీసు కోవడానికి తగిన సదుపాయం లేకపోవడంతో వారు తీవ్రఇబ్బంది పడుతున్నారన్నారు. వారి సమస్యను దృష్టిలో ఉంచు కొని తగిన సౌకర్యాలతో గార్డు రూము లను నిర్మించి ప్రారంభించమన్నారు. పోలీస్ సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వారి కావలసిన సదుపాయాలను ఒక్కొక్కటిగా కల్పిస్తున్నామన్నారు.

## వైసీపీ పాలనలో బీసీ సామాజిక వర్గానికి తీరని అన్యాయ: తాత జయప్రకాశ్ నారాయణ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ బిసి నాయకులతో కలసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి పాలనలో బీసీ సామాజిక వర్గానికి తీరని అన్యాయం జరుగుతుందన్నారు.వైసీపీలో బీసీ నేతలకు, ప్రజలకు గౌరవం లేదు. పెద్దిరెడ్డి, విజయసాయిరెడ్డి, సుబ్బారెడ్డి, సజ్జల ముందు బానిసలుగా తలవంచమని చెప్పారు.వైసీపీ బీసీ నేతలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. డాక్టర్ సంజీవ్ లాగానే. మరికొద్ది రోజుల్లో చాలా మంది బీసీ నేతలు వైసీపీని వీడనున్నార న్నారు.జగన్ రెడ్డి ప్రభుత్వం తోటి బీసీ ప్రజలకు చేసిందేమీ లేదన్నారు.సంక్షేమ పథకాల ద్వారా డబ్బులు అందజేస్తామని జగన్ రెడ్డి చెబుతుండగా, సీఎం చెబుతున్న దానికి భిన్నంగా ప్రజల ఖాతాలు ఖాళీ అవుతున్నాయి.బీసీ యువతకు సరైన విద్యా ప్రోత్సాహకాలు అందడం లేదన్నారు.ఆంధ్రప్రదేశ్ లో అరాచకం కొనసాగుతోంది. రాష్ట్రంలో రాజ్యాంగ వ్యవస్థలన్నీ చిన్నాభిన్నం చేశారన్నారు.సరైన నాయకత్వం లేకపోవడంతో రాష్ట్రంలోని వ్యవస్థలన్నీ అస్తవ్యస్తంగా ఉన్నాయి.యువతకు ఉద్యోగాలు లేవు, కొత్త పరిశ్రమలు లేవు మరియు రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలు కూడా ఆంధ్రప్రదేశ్‌ను విడిచిపెడుతున్నప్పుడు కొత్త పెట్టుబడులు ఆకర్షించబడలేదు.యువతకు ఉద్యోగాలు లేవు, కొత్త పరిశ్రమలు లేవు మరియు రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలు కూడా ఆంధ్రప్రదేశ్‌ను విడిచిపెడుతున్నప్పుడు కొత్త పెట్టుబడులు ఆకర్షించబడలేదన్నారు.ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కంటే అప్పులవైపు అడుగులు వేస్తోంది. పార్టీలో బీసీలకు సరైన గౌరవం లేదు. జగన్ బీసీలకు చేసిందేమీ లేదన్నారు.వైసీపీ పార్టీలో బీసీలకు రాజకీయ భవిష్యత్తు లేదన్నారు.ఈ కార్యక్రమములో తోట నారాయణ, గొలపల శ్రీనివాస రావు, పరిసా రమేష్ గౌడ్, వడ్లమూడి వెంకటేశ్వరులు, ఉప్పాల.కృష్ణ గౌడ్,గుడిపల్లి సాంబశివ రావు, కొల్లూరి వెంకటరావు, మురళి , కర్రీ మునేశ్వర రావు, వక్కముంతల హనుమాజీ, కర్పూరపు మురళి, మరీదు వెంకటేశ్వర్లు, సురగాని శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్లు అరెస్టు



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలం పరిధిలోని ఖాజీపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని పంట పొలాల్లో గురువారం సాయంత్రం పేకాట ఆడుతున్న ఒక పేకాట స్థావర పై ట్రైనింగ్‌డిఎస్పి విద్యశ్రీ మెరుపు దాడులు నిర్వహించి పేకాట రాయుళ్లు ఐదుగురును అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న13860 రూపాయలు నగదును స్వాధీనం చేసుకున్నారు. ఖాజీ పాలెంఇదే గ్రామంలో ఒక గెస్ట్ హౌస్ లోపేకాట ఆడుతున్న మరో పేకాట స్థావరంపై శుక్రవారం మెరుపు దాడులు నిర్వహించి ఐదుగురును అదుపులోకి తీసుకునివారి వద్ద ఉన్న4,190 నగదును స్వాధీనం అరెస్టు చేశారు. ఈ దాడిలోట్రైనింగ్ డిఎస్పి విద్యాశ్రీ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## యువత దేశ అభివృద్ధి కి పాటుపడాలి: అమీరపు నటరాజన్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీలో రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా స్వామి వివేకానంద 161వ జన్మదినోత్సవాలు నిర్వహించారు. దేశ అభివృద్ధిలో యువతపాత్ర ఎంతో కీలకం అని రామకృష్ణ సేవ సమితి కార్యదర్శి అమిరపు నటరాజన్ అన్నారు.భారత ప్రభుత్వ కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వశాఖ నెహ్రూ యువకేంద్ర గుంటూరు మరియు బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ సంయుక్త ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 161వ జన్మదినాన్ని పురస్కరించుకొని బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ లో యువజనోత్సవాలో భాగంగా ప్రధానమంత్రి కార్యాలయంలో నుంచి వర్చువల్ గా ప్రధాని నరేంద్ర మోదీ స్వామి వివేకానంద 161వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఇచ్చిన సందేశాన్ని యువజన సంఘాలు మరియు యువత వీక్షించారు.ఆ కార్యక్రమంలో అమిరపు నటరాజన్ మాట్లాడుతూ మన దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ దేశ యువతను ఉద్దేశించి మాట్లాడిన మాటలను యువత పాటించి దేశ అభివృద్ధి కి పాటుపడాలని కోరారు. నెహ్రూ యువ కేంద్రం సఘటన్ దేశంలో యువత ను ప్రోత్సహించడానికి అనేక కార్యక్రమాలను చేపడుతోందని ప్రతి ఒక్క యువత ఈ కార్యక్రమాలలో పాల్గొనాలని అన్నారు.బాపట్ల ఇంజనీరింగ్ కాల్జే ప్రిన్సిపాల్ డా. షేక్ నజీర్ మాట్లాడుతూ స్వామి వివేకానంద జీవిత చరిత్ర యువతకు ఎంతో స్ఫూర్తిదాయకం అని వివేకానంద ఉపన్యాసాలు సందేశాలు యువతకు ఎంతో మార్గదర్శకంగా అని తెలియజేశారు. ఈ సందర్భముగా రహదారి భద్రత వారోత్సవాలుకు ఎన్నికైన వాలంటీర్లను బాపట్ల ట్రాఫిక్ పోలీస్ వారి ఆధ్వర్యములో అవగాహనా కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో ప్రొ.డి నిరంజన్ బాబు,డీన్ స్టూడెంట్ అఫైర్స్ మరియు ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాము కోఆర్డినేటర్స్, కె.రాజేంద్ర , వై.శృతి .కె సంతోష్ కుమార్, రామకృష్ణసేవాసమితి యోగ ట్రైనర్ మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జగనన్న సురక్షను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బొద్దుకూరపాడు గ్రామంలో జగనన్న సురక్ష రెండో విడత, ఈ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మందా శ్యాంసన్ ఉపసర్పంచ్ పులి ప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మందా శ్యాంసన్ మాట్లా డుతూ ప్రతి ఒక్కరూ జగనన్న సురక్ష కార్యక్రమం ఉపయోగిం చుకోవాలని ప్రజలకు తెలిపారు. ఉప సర్పంచ్ పులి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు పొందుతారని ఆయన అన్నారు. గంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మౌనిక ఆధ్వర్యంలో నలుగురు డాక్టర్లు పాల్గొన్నారు. 340 ఓపీలు చూడటం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు కొప్పుల బాలకోటయ్య, ఎస్ఎంపి చైర్మన్ కృష్ణారెడ్డి, సంఘన యోగి రెడ్డి, మాజీ టీచర్ సమపురెడ్డి అంజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి షహనాజ్ బేగం, సచివాలయ సిబ్బంది, హాస్పటల్ సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



## తెలుగు యువత ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణ తెలుగు యువత ఆధ్వర్యంలో ఐదవ వార్డు రాజీవ్ కాలనీ నందు ఈనెల 14వ తేదీ ఆదివారం సంక్రాంతి సంబరాలు నిర్వహించనున్నట్లు తెలుగు యువత అధ్యక్షులు వడ్డవల్లి పూర్ణచంద్రరావు తెలిపారు. స్థానిక శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ ఆశీస్సులతో ఆదివారం ఉదయం 10 గంటలకు పిల్లలకు వివిధ రకాల ఆటల పోటీలు మరియు మధ్యాహ్నం మూడు గంటలకు మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ముగ్గుల పోటీలలో గెలుపొందిన మహిళలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ పోటీలతో పాటు కన్సోలేషన్ బహుమతులు ఇవ్వబడతాయన్నారు. పోటీలలో పాల్గొనదలచిన వారు ముందుగా తమ పేర్లను (శివ 9398486697,వీరంజి 8008447275) నమోదు చేసుకోవాలన్నారు.



## రోటరీ సేవలు విస్తృతం చేస్తాం

పర్చూరు, మేజర్ న్యూస్: సమాజంలో రోటరీ క్లబ్ చేస్తున్న పలు సామాజిక సేవా కార్య క్రమాలను రానున్న రోజుల్లో మరింతగా విస్తృతం చేస్తామని డిస్ట్రిక్ గవర్నర్ బూసిరెడ్డి శంకరరెడ్డి అన్నారు. అధికార పర్యటనలో భాగంగా శుక్రవారం రోటరీ క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ పర్చూరు రోటరీ క్లబ్‌ను పరిశీలించి, చేస్తున్న సేవా కార్యక్రమాల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ సర్వీస్ ప్రాజెక్టుల రూపకల్పన చేసి జిల్లా రోటరీకి తెలియజేస్తే ఇంటర్నేషనల్ రోటరీ క్లబ్ నిధుల నుంచి నిధులు అంద జేస్తామని అన్నారు. జిల్లాలో ఎక్కడ లేని విధంగా ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాల నిర్వాహణ పలు క్లబ్బులకు ఆదర్శప్రాయం కాగలదని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సహాయక గవర్నర్ ఎం సుధీర్‌కుమార్, అధ్యక్షుడు నాగభైరు శ్రీనివాసరావు, కార్యదర్శి పంబి సందానందరెడ్డి, ఉప్పుటూరు గ్రామ సర్పంచ్ యర్రాకుల తిరుమలే శ్వరరావు, కార్యదర్శి శ్రీనివాసరావు, నాగులపాలెం ఆర్‌సిసిలు తదితరులు పాల్గొన్నారు.



## మత్స్యకారులకు ప్రభుత్వం రాయితీ

చీరాల రూరల్, మేజర్ న్యూస్: మత్స్యకారులకు ప్రభుత్వ సీ సేఫ్టీ పరికరాలను రాయితీపై అందజేస్తుందని గ్రామ మత్స్య సహాయకుడు డి మరియదాసు అన్నారు. మండలంలోని వాడరేవు సచివాయం-1లో శుక్రవారం మత్స్య సాగుబడి



కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిధిగా మరియదాసు హాజరయ్యారు. ఈ సందర్భంగా మరియదాసు మాట్లాడుతూ సీ సేఫ్టీ పరికరాలను ప్రభుత్వం 75శాతం రాయితీపై అందజేస్తుందని గుర్తు చేశారు. ప్రతి ఒక్క మత్స్యకారుడు జీపీఎస్‌లు, లైఫ్‌బాయ్, లైఫ్ జాకెట్ తప్పక పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సాగరమిత్ర హర్ష, సొసైటి ప్రెసిడెంట్లు, మరియు గ్రామ మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తర్లుపాడులోని స్థానిక హిందూ ఎలిమెంటరీ పాఠశాలావరణలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు మండల నెహ్రూ యూత్ అధ్యక్షులు బెడుదూరి పుల్లయ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా విగ్రహ దాతలైన కీర్తిశేషులు పార్లపల్లి గాలెయ్య కుమారులు వెంకట ప్రసాద్ రావు, నీలకంఠేశ్వరరావు, సుధాకర్ రావు, మురళిలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వాసవి క్లబ్ అధ్యక్ష కార్య దర్శులు కొప్పరపు రత్నమ్మ, కృష్ణవేణి, సువర్ణ, సత్య నారాయణమ్మలు పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల రెండవ విద్యాశాఖ అధికారి అచ్యుత సుబ్బారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానందుడు రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యుడన్నారు. ఈయన అసలు పేరు నరేంద్రనాథ్ దత్త అన్నారు. వేదాంత, యోగ తత్వశాస్త్రంలో అత్యంత ప్రభావం కలిగించిన ఒక ప్రఖ్యాత ఆధ్యాత్మిక చింతన కలిగిన నాయకుడిగా పేరుగాంచారన్నారు. వివేకానందుడు దేశానికి చేసిన సేవలను గుర్తించిన ప్రభుత్వం 1984వ సంవత్సరంలో ఈయన జన్మ దినోత్సవాన్ని, జాతీయ యువజన దినోత్సవంగా ప్రకటించిందన్నారు. నేటి యువత వివేకానందుని జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకుని ముందుకు నడవాలనిఆయనపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యూత్ మండల అధ్యక్షులు బెడుదూరి పుల్లయ్య, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ కే.రామకృష్ణ, ఏపిఎండి పిచ్చయ్య, విగ్రహ దాతలు ప్రసాద్ రావు, నీలకంటేశ్వర రావు, సుధాక్రరావు, మురళి లతోపాటు లాయర్ మల్లికార్జున రెడ్డి, వాసవి క్లబ్ మహిళా సభ్యులు కొప్పరపు రత్నమ్మ, పెరుమాళ్ళ కృష్ణకువేణి, బి.సత్యనారాయణమ్మ, ఎస్.సువర్ణ, వెంకటరమణ, వెలుగు సిసి సాయి, గాయం లక్ష్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### జార్జి కళాశాలలో ...

మార్కాపురం: స్థానిక డాక్టర్ శ్యామ్యూల్ జార్జ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వ ర్యంలో స్వామి వివేకానంద జయంతి నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో గల స్వామి వివేకానంద విగ్రహానికి ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ రాజబాబు, డీన్ డాక్టర్ ఎం.మస్తానయ్య పూల మాలతో ఘనంగా నివాళులు అర్పించారు. స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తిదాయకం అని ఆయన జీవితం నుంచి విద్యార్థులు మంచి నడవడికను అలవరచుకోవాలి అని పిలుపునిచ్చారు.కళాశాల కార్యదర్శి ఆదిమూలపు విశాల్ యువజన దినోత్సవం సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు, అకడమిక్ డీన్ డాక్టర్ మస్తానయ్య, ఆది సత్యనారాయణ, డేనియల్, విజయ బాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి సురేష్ కుమార్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపక అధ్యపకేతర సిబ్బందితోపాటు ఎన్ఎస్ఎస్ వాలెంటీర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



### కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో

మార్కాపురం : స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం 161వ స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని నేషనల్ యూత్ డే వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ అన్న కృష్ణ చైతన్య తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.కృష్ణారెడ్డి పాల్గొని ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ప్రపం చానికి భారతదేశ ఆధ్యాత్మిక విలువలు నేర్పిన వ్యక్తి స్వామి వివేకానందం తెలిపారు. బాల్యం నుంచే ఆటలలోను చదువులోనూ చురుకుగా ఉండేవాడని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పి.అనిల్ కుమార్ మాట్లాడుతూ భారతదేశ జాగృతికి విశిష్ట కృషి చేసిన వ్యక్తి యోగి వివేకానంద అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.రంగనాయకులు, కళాశాల ఏవో బి.ప్రభాకర్, వివిధ విభాగపు అధిపతులు డాక్టర్ జెవి అనిల్ కుమార్, పి.రామ్మోహన్, కే.రాముడు, కే.కిషోర్ బాబు, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర విద్యార్థినీ విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.



### గిద్దలూరులో

పట్టణంలోని వివేకానంద కాలనీలో పట్టణ బీజేపీ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో స్వామీ వివేకానంద జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జె.వి.నారాయణ నియోజక వర్గ కో కన్వీనర్ గుమ్మా రాముడు, జిల్లా కార్య వర్గ సభ్యులు ముప్పూరీ శ్రీనివాసులు, పట్టణ బీజేపీ ఉపాధ్యక్షులు మునగ నూరి రామకృష్ణ, పట్టణ బీజేపీ ఉపాధ్యక్షులు రమణ, నియోజక వర్గ ఎస్సీ మోర్చా ఇంఛార్జి బండారు జయ ప్రసాద్, నియోజక వర్గ మీడియా ఇంఛార్జి, పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నేడు పలు గ్రామాల పార్టీ శ్రేణులతో సమీక్ష కానున్న ఎమ్మెల్యే గొట్టిపాటి

అద్దంకి, మేజర్ న్యూస్: జొంతాళి క్యాంపు కార్యాలయం నందు శనివారం ఉదయం ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పలు గ్రామాల పార్టీ శ్రేణులతో సమీక్ష జరపనున్నట్లు కార్యాలయ ప్రతినిధి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఉదయం 10 గంటలకు బల్లికురవ మండలం బల్లికురవ, కొండాయపాలెం అద్దంకి మండలంలోని తిమ్మాయపాలెం, కొరిసపాడు మండలంలోని అనుమనమూరు గ్రామాల తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలు కార్యకర్తలతో సమీక్షించెదరని తెలియజేశారు. కావున ఆయా గ్రామాల తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు, బూత్ ఇన్చార్జులు, బూత్ ఏజెంట్ మరియు పేజీ నేస్తం సభ్యులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.

## వైయస్సార్ బీమా అందజేత

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బొద్దుకూర పాడు గ్రామంలోని చీమల దిన్నె యలమంద గత సోమ వారం రామతీర్థం దగ్గర యాక్సిడెంట్‌లో చనిపోవటం వల్ల 5 లక్షల రూపా యలు మంజూ రవుతాయని సర్పంచ్ మందా శాంసన్ కుటుంబ సభ్యులకు తెలిపారు. ప్రస్తుతం పదివేల రూపాయలను యలమంద భార్యకి సర్పంచ్ మందా శ్యాంసన్ చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పులి ప్రసాద్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు కొప్పుల బాలకోటయ్య, ఎస్ఎంసి చైర్మన్ కృష్ణారెడ్డి, కార్యదర్శి షహనాజ్ బేగం, సంఘన సుబ్బారెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## 32వ రోజు కొనసాగిన అంగన్వాడీల నిరవధిక సమ్మె

గిద్దలూరు , మేజర్ న్యూస్ : అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేస్తున్న నిర్వర్తిక సమ్మె 32వ రోజు కొనసాగింది. జగనన్నకు చెపుదాం-కోటి సంతకాల కార్యక్రమం ప్రారంభించిన జిల్లా ప్రధాన



కార్యదర్శి ఈ.అన్నపూర్ణ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డికేయం రఫీ గిద్దలూరు తాసిల్దార్ కార్యాలయం దగ్గర జరుగు ధర్నాలో అంగన్వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ.అన్నపూర్ణ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డికెయం రఫీ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా అంగన్వాడి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ.అన్నపూర్ణ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డీకేఎం రఫీ మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకుండా భయభ్రాంతులకు గురి చేసే పద్ధతిలో యస్మా లాంటి చట్టాలు ప్రయోగించడం వల్ల ఉపయోగం లేదని అంగన్వాడీ సమస్యలు పరిష్కారం చేస్తేనే సమ్మె సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. రేపటి నుంచి అన్ని గ్రామాలలో ప్రజల మద్దతు కూడగట్టే విధంగా జగనన్నకు చెపుదాం కోటి సంతకాల పేరుతోటి అన్ని గ్రామాలలో అంగన్వాడి కార్యకర్తలు తిరిగి సంతకాల సేకరణ చేస్తారని అన్నారు. సమస్య పరిష్కరించకుంటే సమ్మెను ఇంకా ఉదృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకురాలు డి.స్వర్ణ, ఏ.మున్నా, విజయలక్ష్మి, వరలక్ష్మి, సీఐటీయూ నాయకులు టి.ఆవులయ్య, వై .సింగరయ్య, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

# హిందూ సంస్కృతిని కాపాడేందుకు ప్రతి విద్యార్థి వేద విద్యను చదుకోవాలి

పొదిలి,మేజర్‌న్యూస్: హిందూ సంస్కృతిని కాపాడేందుకు ప్రతి విద్యార్థి వేద విద్యను చదుకోవాలని జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఓబులక్కపల్లి గ్రామంలో కంచి కామకోటి ఫీఠం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న సనాతన ధర్మ సేవా గ్రామంలోని ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సంధర్భంగా వేదపండితులు కలెక్టర్ దినేష్‌కుమార్‌కు ఘన స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ భారతదేశ హిందూ సంస్కృతి,సంప్రదాయాలను పిల్లలకు నిర్పించాలనే ఉన్నత ఆలోచనతో కంచి కామకోటి పీఠం ట్రస్టు ఆధ్వర్యంలో మారుమూల గ్రామమైన ఓబులక్కపల్లిలో 30 ఎకరాల విస్తీర్ణంలో రూ.30 కోట్లతో సనాతన ధర్మ సేవా గ్రామంలో వేద విద్యాలయంతో పాటు గోశాల,వైద్య సేవా కేంద్రం నిర్మిస్తుండడం అభినందనీయమన్నారు. ఈ ప్రాంత విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పట్టణంలో 250 బ్రాహ్మణ కుటుంబాలు ఉన్నాయని అయితే స్మశాన వాటిక లేక లేక ఇబ్బందులు పడుతున్నామని బ్రాహ్మణ సంఘ నాయకులు కలెక్టర్ దినేష్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. అలాగే మానత స్వచ్ఛంద సంస్థ కార్యాలయ ఏర్పాటుకు 3 సెంట్లు స్థలం మంజూరు చేయాలని మానవత సంస్థ కన్వీనర్ యలమందారెడ్డి,ఉపాధ్యక్షులు బండి అశోక్‌లు వినతిపత్రం అందించారు. అందుకు స్పందించిన కలెక్టర్ ఆయా సమస్యలను వెంటనే పరిష్కరించాలని తమసిల్దార్ అశోక్‌కుమార్‌రెడ్డిని ఆదేశించారు. కార్యక్రమంలో తహసిల్దార్ సిహెచ్ అశోక్‌కుమార్‌రెడ్డి,ఎంఇవో శ్రీనివాసరెడ్డి,ఇవోఆర్డీ క్రిష్ణ,పంచాయతీ కార్యదర్శి ం పద్మ తదితరులు పాల్గొన్నారు.



ఓబులక్కపల్లిలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్...

మండలంలోని ఓబులక్నపల్లె గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల పోలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ పరిశీలించారు. గ్రామంలో మొత్తం ఎన్ని ఓట్లు ఉన్నాయి,80 సంవత్సరాల దాటిన వారు ఎంతమంది ఉన్నారు,వికలాంగులు ఎంత మంది ఉన్నారనే విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓటు వేయడానికి వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలింగ్ కేంద్రాల వద్ద టెంట్లు,మంచినీటి వసతి కల్పించాలని సూచించారు. అలాగే పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేయలేని వారికి హోం ఓటింగ్‌పై అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు.





# వివేకానంద మాటలు స్ఫూర్తిదాయకం

చీరాల, మేజర్‌న్యూస్: స్వామి వివేకానంద సూక్తులు నేటి యువతకు మార్గదర్శకమని దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జిలాని అన్నారు. స్థానిక హైస్కూల్ రోడ్డు లో ఉన్న స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జిలాని పూలమాల వేసి, ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా షేక్ జిలాని మాట్లాడుతూ అతి చిన్న వయస్సులోనే ఉద్యమ పోరాటాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడిన మహోన్నతుడు స్వామి వివేకానంద అని గుర్తు చేశారు. ఆయన అడుగు జాడల్లో మనమందరం నడిచి, ఆయన ఆశయ సాధనకు కృషి చేద్దామని షేక్ జిలాని ఈ సందర్భంగా ఆహ్వానించారు.



# అన్నదానానికి బియ్యం అందజేత

చీరాల, మేజర్ న్యూస్: వాకర్స్ అసోసియేషన్ సభ్యుడు అయిన ఎన్‌వీ సుబ్బారావు పుట్టిన రోజు సందర్భంగా వృద్ధులకు అన్నదానం నిమిత్తం బియ్యాన్ని అందజేశారు. స్థానిక ఎన్ఆర్ అండ్ పిఎం హైస్కూల్ ఆవరణలో శుక్రవారం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సభ్యులందరూ పాపరాజుతోట రామస్థంభంలోని వృద్ధులకు అన్నదానం చేయాలని నిర్వాహకులను కోరుతూ బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పోలుదాసు రామకృష్ణ మాట్లాడుతూ పుట్టిన రోజున పేదల కడుపు నింపేందుకు అన్నదానం నిమిత్తం బియ్యం అందజేయడం ఆదర్శనీయమని ఎంవీ సుబ్బారావును కొనియాడుతూ అభినందించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా రోటరీ డిస్ట్రిక్ గవర్నర్ బూసిరెడ్డి శంకర్‌రెడ్డి స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి, ఘన నివాళి అర్పించి, అందరికీ మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో చారుగుళ్ళ గురుప్రసాద్, అమరా వీరాంజనేయులు, చింతా రమేష్, కెవి సుబ్బారావు, గుర్రం బధిరీ నారాయణ మూర్తి, దండా నారాయణరావు, నేరెళ్ళ రాముడు, శ్రీరాం రమేష్, తిరుపతిరావు, పూర్ణ చంద్రరావు, తదితర వాకింగ్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# పేస్ విద్యార్థినికి బంగారు పతకం

టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం సియస్ఇ విభాగంలో చదువుతున్న ఎం.కావ్య జెఎన్‌టియుకె పవర్ లిఫ్టింగ్ పోటీలు ఈనెల 9న సూరంపాలెంలోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించారన్నారు. ఈ పోటీలలో దాదాపుగా 80 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. అందులో అద్భుతమైన ప్రదర్శనతో పేస్ కళాశాల విద్యార్థినీ యం.కావ్య ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా కళాశాలలో ఈ విద్యార్థినికి అభినందన సభ ఏర్పాటు చేసి కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డా.మద్దిశెట్టి శ్రీధర్, యం.కళ్యాణ్‌లు విద్యార్థినీ కావ్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.జివికె మూర్తి, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ జి.కోటిరెడ్డి, కళాశాల ఎఓయం రమణ బాబు, డీన్ స్టూడెంట్స్ డా.ఆర్.వీరాంజనేయులు, డీన్ ఆఫ్ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ రూపా ఆకేష్, సియస్ఇ విభాగాధిపతి శ్రీహర్ష, కళాశాల ఫిజికల్ డైరెక్టర్స్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



# పట్టణంలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని 10వ వార్డులో చైర్మన్ అబ్దుల్ గఫార్ పర్యటించారు. ఈ సందర్భంగా చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ వార్డు ప్రజలు ఫిర్యాదు మేరకు వార్డులో మౌళిక సదుపాయాలు కల్పించాలని తెలియజేయగా మున్సిపల్ అధికారులతో మాట్లాడి ప్రత్యేక చర్యలు తీసుకుంటానని ప్రజలకు తెలియజేశారు. వార్డు ప్రజలందరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని, చెత్తను ఖాళీ ప్రదేశాలలో కాలువలలో వేయకుండా ప్రతిరోజు ఇండ్ల ముందుకు వచ్చే కార్మికులకు అందజేయాలన్నారు. పారిశుద్ధ్యం పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు దాసరి మురళి కృష్ణ, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# ఉద్యమంపై ఎస్మా ప్రయోగం దుర్మార్గం

కారంచేడు, మేజర్‌న్యూస్: న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ న్యాయ ఎరమైన పోరాటం చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలపై ఎస్మా ప్రయోగించడం దుర్మార్గపు చర్య అని సీఐటీయూ నాయకుడు పి కొండయ్య మండి పడ్డాడు. నిరవధిక సమ్మెలో భాగంగా శుక్రవారం కూడా స్థానిక ప్రభుత్వ కార్యాలయాల కూడలి వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు శాంతియుత సమ్మెను కొనసాగించారు. ఈ సందర్భంగా పి కొండయ్య మాట్లాడుతూ అంగన్‌వాడీ పోరాటాన్ని అణచివేసేందుకు ప్రభుత్వం ఎస్మాను ప్రయోగించడం పిరికిపంద చర్యఅని ధుయ్యబట్టారు. అంగన్‌వాడీల న్యాయ పరమైన పోరాటాన్ని అణచివేసేందుకు ప్రభుత్వం చేస్తున్న ఏ చర్య అయిన దుష్ప్రయోజనమని అన్నారు. సమస్యలు పరిష్కరించేంత వరకు పోరాటం ఆగదని ప్రభుత్వాన్ని పి కొండయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అనిత, శ్రీలక్ష్మి, క్రీస్తు రాజ్యం, కళ్యాణి, హఫీజ, శివలీల, ఆదిలక్ష్మి, రాధ తదితర అంగన్‌వాడీలు పాల్గొన్నారు.



# సిడిపిఓ బెదిరింపులు మానుకోవాలి

## - సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి

దర్శి, మేజర్‌న్యూస్: అంగన్‌వాడీలు 32 రోజుల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా శాంతియుతంగా పోరాటం చేస్తుంటే దరిశి సిడిపివో అంగన్‌వాడీలను విధులకు హాజరై, కేంద్రాలు తెరవాలని బెదిస్తున్నారని వేతనాలు పెంపు ఈ



అధికారి చేయగలదా అని కొండారెడ్డి ప్రశ్నించారు. సి.డి.పి.ఓ ఆఫీసు వద్ద సమ్మె శిభిరం వద్ద యూనియన్ అధ్యక్షరాలు ఎ.తిరపతమ్మ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ అమలు చేయాలని పోరాటం చేస్తున్నామని 32 రోజులు జరిగినా సమ్మెని విరమించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని శుక్రవారం జరిగే చర్చలలో అయినా ప్రభుత్వం మొండి పట్టు వీడి వేతనాలు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమ్మెని పరిష్కరించక పోతే రాష్ట్రంలోని ఉద్యోగ, కార్మిక, ఉపాధ్యాయ, ప్రజా సంఘాలతో రాష్ట్ర వ్యాప్త బంద్, ముఖ్యమంత్రి ఇల్లు ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ సభలో సిఐటియు , అంగన్ వాడీ నాయకులు నాగమణి, బాలమ్మ, సుజాతా, సరోజా, ప్రశాంతి, విశ్వవాణి, దేవిబాయి, శివ కుమారి, వెంకటరమణ, యశోదా, కొమ్మిశెట్టి లక్ష్మీ, రమ్య, తాండవ రంగారావు, వెంకటేశ్వరరావు, ఈమని నాగేశ్వరరావు, తిరపతి రెడ్డి పాల్గొన్నారు.

# రోటరీ ఆధ్వర్యంలో ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు

అద్దంకి, మేజర్ న్యూస్ : రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి వేడుకలు శుక్రవారం అద్దంకి లో ఘనంగా నిర్వహించారు. పట్టణంలో ని రోటరీ కార్యాలయం నందు జరిగిన ఈ కార్యక్రమానికి రోటరీ అధ్యక్షులు చిన్ని మురళీకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ యు దేవపాలన మాట్లాడుతూ వివేకానందుడు దైవాన్వేషణ పరంపరలో రామకృష్ణ పరమహంస శిష్యుడిగా మారి మతసామరస్యం కొరకు కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి చప్పిడి వీరయ్య, కోశాధికారి కొల్లా భువనేశ్వరి, షేక్ మహమ్మద్ రఫీ, మల్లాది శ్రీనివాసరావు, అన్నమనేని వెంకట్రావు, చుండూరి మురళి సుధాకర్, గోనుగుంట్ల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



# సంజీవని అనాధ ఆశ్రమంలో మహిళలకు వస్త్రాలు పంపిణీ

గిద్దలూరు, మేజర్‌న్యూస్: వివేకానంద స్వామి జయంతి సందర్భంగా పిఆర్ కాలనీలోని సంజీవిని అనాధ ఆశ్రమము అందు మహిళలకి వస్త్ర పంపిణీ చేయడం జరిగింది. పిడతల ఫౌండేషన్ చైర్మన్ పిడతల రమేష్ రెడ్డి, బిజెపి నాయకులు జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి మట్టేమల్ల పుల్లయ్య, గిద్దలూరు రూలర్ అధ్యక్షుడు కాకునూరి తిరుపాల రెడ్డి, మీనిగె రాజగోపాల్ రెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి దూదేకుల భాదుల్లా ఈ కార్యక్రమానికి సహకరించిన సంజీవిని అనాధ ఆశ్రమం స్థాపించిన రాజశేఖర్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఆండాళ్ కుడారైకి, గోదాదేవికి పూజలు

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా ఆలయంలో 30 రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందులో భాగంగానే శుక్రవారం ధనుర్మాసంలో గోదాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం గోదాదేవికి, ఆండాళ్ కూడారై పూజా కార్యక్రమాన్ని భక్తులు నిర్వహించారు. శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో మహిళలు వేకు జామున్ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. వేకువ జామున భక్తులు 108 కలశాలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే అమ్మవారికి దండల మార్పు కార్యక్రమం నిర్వహించారు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి ఆలయ పూజారి కొండవీటి సుదర్శన ఆచార్యులు స్వామివారికి ప్రత్యేక అలంకరణ నిర్వహించి, ఈ ధనుర్మాసం సందర్భంగా వేకువజాము నుండి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. భక్తులు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



# తెలుగు యువత యువజన వారోత్సవాలు



మార్టూరు, మేజర్‌న్యూస్: పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగు యువత ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 161వ జయంతి సందర్భంగా యువజన వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు కొమ్మి మహేష్, మార్టూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాటి నాగేశ్వరరావు ,మార్టూరు మండల ముస్లిం మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ కరిముల్లా మార్టూరు మండల తెలుగు యువత కార్యనిర్వాహణ కార్యదర్శి షేక్ అక్రమ్, వలపర్ల తెలుగు యువత అధ్యక్షులు టి అనిల్ ,పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కొమ్మి మహేష్ మాట్లాడుతూ స్వామి వివేకానంద 1863 సంవత్సరం జనవరి 12వ తేదీన కలకత్తా నగరంలో జన్మించారని అన్నారు. అసలు పేరు నరేంద్రనాథ్ రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యుడు అత్యంత ప్రభావం కలిగించిన ఒక ప్రఖ్యాక ఆధ్యాత్మిక నాయకుడు హిందూ తత్వ చరిత్ర భారతదేశ చరిత్రలోనే ఒక ప్రముఖ వ్యక్తి.రామకృష్ణ మఠం వ్యవస్థాపకుడు. ఇతను తన యొక్క ఉపన్యాసాలతో యువకులను ప్రభావితం చేసి దేశానికి ఉపయోగపడే యువకులను సందేశం ఇచ్చే వారు. సేవా కార్యక్రమాలను గుర్తించి 1984వ సంవత్సరం జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ యువజన దినోత్సవంగా భారత ప్రభుత్వం ప్రకటించింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో తొట్టెంపూడి భుజంగరావు, జాస్తి సాంబశివరావు, మువ్వ సాంబయ్య తాళ్లూరు సాంబశివరావు, సెల్ సుభాని, మౌలాలి, మల్లి పాల్గొన్నారు.

# విద్యుత్తు సమస్యలు వెంటనే పరిష్కరించండి

## – ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః గ్రామాలల్లో ఉన్న విద్యుతు సమస్యలు వెంటనే పరిష్కరించాలని చీమకుర్తి ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం చీమకుర్తి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ చీమకుర్తి మండలంలోని 16 గ్రామపంచాయతీలకు సంబందించి 420 కరెంటు స్తంబాలకు మండల పరిషత్



నిధులు షుమారు రూ. 1.36 కోటి చెల్లించామని, అయితే విద్యుత్తు సమస్యల పరిష్కారంలో జాప్యం జరగటంపై విద్యుత్తుశాఖ అదికారులపై ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు అసహనం వ్యక్తం చేశారు. సార్వత్రిక ఎన్నికలు రాబోతున్నాయని మండలంలోని అన్ని పంచాయతీలల్లో ఉన్న సమస్యలను అదికారులు చిత్తశుద్ధితో పనిచేసి ప్రభుత్వానికి మంచిపేరుతేవాలన్నారు. చీమకుర్తి మండలంలోని 4 గ్రామాలు గాడిపర్తివారిపాలెం, బండ్లమూడి, మంచికలపాడు, పి.నాయుడుపాలెంలను ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన పథకం క్రింద రూ. 20 లక్షల చొప్పున మంజూరు అయ్యాయని, చేసిన పనులకు బిల్లులు చెల్లించటం జరగుతుందన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులుకు సంబందించి పనులను గ్రామ పంచాయతీలు వెంటనే పూర్తి చేసినట్లయితే బిల్లులు వెంటనే చెల్లించటం జరుగుతుందన్నారు. కులగణన సర్వే 19 నుంచి 28 వరకు జరుగుతుందన్నారు. వికసిత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి గైర్హాజరు అయిన పంచాయతీ కార్యదర్శులకు మెమోలు ఇవ్వాలని అదికారులను ఎంపిపి ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, ఎంపిడిఓ రాఘవేంద్ర, వైస్ ఎంపిపిలు, గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మండలస్థాయి అధికారులందరూ, పంచాయతీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# మండల సర్వసభ్య సమావేశాలకు అధికారులు డుమ్మా

## - డుమ్మా కొట్టిన అధికార పనితీరుపై ఎంపీపీ బెల్లం నిర్మల సత్యనారాయణ ఆగ్రహం

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే మండల సర్వ సభ్య సమావేశాలకు మండల స్థాయి అధికారులు గైర్హాజరవుతున్నారని ఎంపీపీ బెల్లం నిర్మల సత్యనారాయణ తీరుపై తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ బెల్లం నిర్మల సత్యనారాయణ ఆధ్వర్యంలో



నిర్వహించారు. అయితే వివిధ శాఖల అధికారులతో ఆయా శాఖలు నిర్వహిస్తున్న మండలంలో చేపడుతున్న వాటిపై తెలపగా అందులో కొంతమంది అధికారులు రావడం మరో కొంతమంది అధికారులు డుమ్మా కొనడం వారి పనితీరు బాగా లేదన్నారు. సమావేశాలు సమస్యలు పరిష్కారం కోసం ఏర్పాటు చేస్తారని మండల స్థాయి అధికారులకు సమావేశం ఉందని సమాచారం అందించారా లేదా అని ఎంపీడీవోను ఎంపీపీ బెల్లం నిర్మల సత్యనారాయణ ప్రశ్నించారు. అందరికీ సమాచారం అందించామని కానీ కొంతమంది సమావేశాలకు రావడం లేదన్నారు. అందులో మండల ఇరిగేషన్ అధికారి జాడలేదని ఇంతవరకు మండల సర్వసభ్య సమావేశాలకు రాలేదని కింది స్థాయి సిబ్బందిని పంపిస్తున్న తప్ప ఇరిగేషన్ అధికారి ఇంతవరకు మండల సర్వసభ్య సమావేశాలకు హాజరు కాలేదని ఎంపీడీవో తెలిపారు. సమావేశాలకు డుమ్మా కొట్టిన అధికారులకు జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేయాలని ఎంపీపీ బెల్లం నిర్మల సత్యనారాయణ తెలిపారు. ఏ ఏ శాఖ అధికారులు గైర్హాజరయ్యారు, ఆయా శాఖ అధికారి జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు.

# ఆర్పిలకు శిక్షణ

ఒంగోలు, మేజర్‌న్యూస్: మెప్మా ద్వారా అమలు చేస్తున్నా పథకాలు, నాలుగో విడత ఆసరా, చేయూత, అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణ, అర్బన్ మార్కెట్, ఇమార్ట్, జగనన్న మహిళా మార్ట్, పట్టణ ప్రగతి యూనిట్లు, వాష్ స్టేషన్లు, సంస్థాగత నిర్మాణం, క్రమం తప్పని గ్రూపుల, సమాఖ్య సమావేశాల



నిర్వాహణ, తీర్మానాలు, మహిళల జీవనోపాధుల కల్పన, టిడ్కో ఋణాలు, జెండర్, హ్యూమన్ డెవెలప్మెంట్ తదితర అంశాలపై ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ టి.రవికుమార్, ఏవో పూర్ణచంద్రరావు, సియం.యం, డి.సిహెచ్. కొండయ్య, టిఇలు జయకుమార్, కల్పన, రాణి, శ్యామల, డిసిఓ ప్రకాశరావు, సివోలు ఆర్పీలు పాల్గొన్నారు.

# కోడిపందాలు, జూదం ఆడితే కఠిన చర్యలు

## - ఎస్సై సురేష్

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలో సంక్రాంతి పండుగ సందర్బంగా కోడి పందాలు, పేకాట మొదలగు జూదాలు ఆడినా, అందుకు సహకరించినవారికీ చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వేటపాలెం ఎస్ఐ జీ.సురేష్ హెచ్చరించారు. మండల చుట్టుపక్కల ప్రాంతాలలో కోడి పందాలు, జూదం ఆడుతున్నట్లు తెలియజేసినవారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ప్రజలను కోరుతూ, అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా పోలీసుశాఖ గట్టి నిఘా ఉంచిందని పట్టుబడినవారికి బైండొవర్ తప్పదని ఈ సందర్బంగా హెచ్చరించారు.



# ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

పొదిలి,మేజర్‌న్యూస్: స్వామి వివేకానంద జయంతి,జాతీయ యువజన దినోత్సవ వేడుకలు శుక్రవారం శ్రీ వివేకానంద కళాశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా కళాశాల సెక్రటరీ కేవి రమణారెడ్డి,డైరెక్టర్ వై



వెంకటేశ్వరరావులు స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ స్వామి వివేకానందను ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఆయన అడుగు జాడల్లో యువత నడవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బోనం శ్రీనివాసరెడ్డి,విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలి

## – రాజన్న ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్

పొదిలి,మేజర్‌న్యూస్: క్రీడాకారులు గెలుపు,ఓటములను సమానంగా తీసుకోవాలని మానవత స్వచ్ఛంద సంస్థ కన్వీనర్ యలమందారెడ్డి కోరారు.శుక్రవారం స్థానిక జూనియర్ కాలేజి ఆవరణలో రాజన్న ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు.క్రీడాకారులు క్రీడా స్పూర్తితో ఆడాలని పేర్కొన్నారు.క్రీడాకారులను ప్రోహిస్తూ సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని ఇలాంటి పోటీలు నిర్వహిస్తున్న రాజన్న ఛారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ బీరం రాజమోహన్‌రెడ్డిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.తొలుత వివేకానంద జయంతి సంధర్భంగా రాజన్న ఛారిటబుల్ ట్రస్టు ఛైరర్మన్ బీరం రాజమోహన్‌రెడ్డి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళర్పించారు.తొలి మ్యాచ్ విష్ణు లెవెన్స్,సైకో జూనియర్స్ జట్ల మధ్య జరుగగా విష్ణు లెవెల్స్ జట్టు విజయం సాధించింది.అనంతరం గణేష్ లెవెన్స్,రాగల్ స్క్వాడ్ జట్ల మధ్య జరగగా గణేష్ లెవెన్ జట్టు గెలుపొందింది.మూడవ మ్యాచ్ మసీదుతోట,యంగ్‌స్టార్ టీముల మధ్య జరుగగా మసీదుతోట టీం విజేతగా నిలిచింది.నాల్గవ మ్యాచ్‌లో చంద్ర ఫైలెట్,సైకో సీయర్ జట్ల మధ్య జరిగిన పోటీలో చంద్ర ఫైలెట్ టీం విజయం సాధించింది.కార్యక్రమంలో విద్యాశాఖాధికారి శ్రీనివాసరెడ్డి, పిటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





# సభలు, సమావేశాలను అడ్డుకుంటున్న వైసీపీ నాయకులు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఈనెల13వ తేదీ పుంగనూరులో ధర్మ పోరాట సభను భారత చైతన్య యువజన పార్టీ ఏర్పాటు చేస్తున్న సందర్భంగా పోలీసులు అడుగడుగున ఆటంకం పరచటం దారుణమని భారత చైతన్య యువజన పార్టీ రాష్ట్ర సమన్వయ సారధి మిరియం శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో ఖండించారు. పుంగనూరు పోలీసులు అతి ఉత్సాహాన్ని ప్రదర్శిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలుగా పనిచేస్తున్నారని పెద్దిరెడ్డి రామచం ద్రారెడ్డి ఆదేశాల మేరకు సభలు సమావేశాలు ఎవరూ పెట్టకుండా అడ్డుకుంటున్న పోలీసులపై గవర్నర్ కు ఫిర్యాదు చేస్తామని శ్రీనివాసులు తెలిపారు. పుంగనూరు నియోజకవర్గంలో ప్రజాస్వామ్యానికి పాతరేసి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజ్యాంగాన్ని అమలుపరుస్తున్న పోలీసు చర్యను ప్రజాస్వామిక వాదులు అందరూ ఖండించాలని తెలిపారు. జాతీయ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ రైతులు, యువత కొరకు సభలు పెట్టిన చివరి క్షణంలో పర్మిషన్ లేదని నెపంతో సభలు అడ్డుకోవడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. పుంగనూరు నియోజకవర్గంలో సభలు సమావేశాలు అడ్డుకుంటున్న మంత్రి రామచంద్రారెడ్డి చర్యలను కార్మిక కర్షక విద్యార్థి మేధావులు అందరూ ఖండించాలని శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు.





# నాడు బాస్ అన్నారు.. నేడు పొగపెట్టారు!!

**బాలినేని ఈ జిల్లాకు పెద్ద.. కానీ బాలినేని లేకుండానే సమావేశం నిర్వహించారు.. ఎంపి మాగుంట అందుబాటులో ఉన్నా ఆయన్ను పిలవకుండా కార్యక్రమాలు చేశారు.. రీజనల్ కోఆర్డినేటర్‌గా విజయసాయిరెడ్డి నియమితులైనప్పటి నుంచి ఉమ్మడి ప్రకాశంలో వైకాపాలో జరుగుతున్న భారీ మార్పులకు ఆయనే కారణమని.. పార్టీని తిరోగమనంలో నడుపుతున్నారని పార్టీ వర్గీయులు అంటున్నారు. దీనిని నిజం చేసేలా 2019లో వైకాపా విజయానికి కారణమైన బాలినేని, మాగుంట, కొండపిలోని ముఖ్య నాయకులు లేకుండా కొండపిలో సమావేశం ఏర్పాటు చేయడం క్యాడర్‌లో కలవరాన్ని రేపుతోంది.**

**బాలినేని లేకుండానే జిల్లాలో కార్యక్రమాల నిర్వహణ**

**మాగుంట అందుబాటులో ఉన్నా పిలుపులేదు**

**విజయసాయిరెడ్డి ఒన్ మెన్‌షోపై క్యాడర్ ఆగ్రహం**

**కొండపిలో మంత్రి సురేష్ పరిచయ కార్యక్రమానికి సీనియర్లు దూరం**

**నియోజకవర్గంలో సగానికి పైగా హాజరుకాని వైకాపా నేతలు**

**బాలినేని, మాగుంటను పార్టీ నుంచి బయటకు పంపేలా వ్యవహారశైలి**

**అధిష్టానం నిర్ణయాలు వైకాపాకు తీవ్ర నష్టం అంటున్న వైకాపా క్యాడర్**

సూర్యప్రతినిధి, ఒంగోలు

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రకాశం జిల్లాలో పెద్దదిక్కుగా ఉన్న ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి లేకుండా కొండపిలో మా నమ్మకం నువ్వే జగనన్న, మంత్రి సురేష్ పరిచయ కార్యక్రమం నిర్వహించడంతో పార్టీ శ్రేణుల నుంచి తీవ్ర వ్యతి రేకత ఎదురవుతోంది. ఇటీవల జరిగిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఒంగోలు ఎంపిగా మాగుంటకు అవకాశం ఇవ్వమని వైకాపా అధిష్టానం తేల్చి చెప్పింది. దీంతో కొండపిలో జరిగిన సమావే శానికి ఆయన్ను ఆహ్వానించలేదు. ఇదే సమయంలో బాలినేని ప్రమేయం లేకుండానే కార్యక్ర మాన్ని నిర్వహించారు. తొలి నుంచి కొండపిలో బాలినేని, మాగుంట ప్రభావంతో వైకాపా క్యాడర్ వారి సూచనల మేరకు నడుచుకుంటుంది. కానీ ప్రస్తుతం వారిని కార్యక్రమానికి దూరంపెట్టి సమావేశం నిర్వహించడంతో పార్టీ వర్గీయులలో అసంతృప్తి నెల కొంది. మంత్రి ఆదిమూలపు సురేష్, వరికూటి అశోక్‌బాబు, జూపూడి ప్రభాకర్‌రావు, జంకె వెంకటరెడ్డితో సమావేశం



నిర్వహించడంపై వైకాపా వర్గీయులు నాయకుల తీరుపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. విజయసాయిరెడ్డి, మంత్రి ఆదిమూలపు సురేష్‌పై వ్యతిరేక తను వ్యక్తంచేస్తూ కొండపి నియో జకవర్గానికి చెందిన పలువురు నాయకులు సమావేశానికి పాల్గొనకుండా తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు. కొండపి నియోజకవర్గ పరిధిలో సీనియర్ నాయకులు గైర్హాజరైనా అధిష్టా నం పట్టించుకోకుండా మంత్రి సురేష్ పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. బాలినేని, మాగుంట శ్రీనివాసులురెడ్డిలను సాగనంపే లక్ష్యంగా కార్యక్రమం నిర్వహించారని స్థానిక నేతలు ఆరోపిస్తున్నారు. విజయసాయిరెడ్డి సమీక్షా సమావేశాల సమయంలో జిల్లా మొత్తం బాలినేని సూచనల మేరకు నడుచుకుంటామని ఆయనే ఈ జిల్లాకు బాస్‌లాంటి వారు అంటు నాడు చెప్పారు. కాని నేడు దానికి భిన్నంగా బాలి నేని అంటే ఏమిటో తమకు తెలుసని అతని స్థానం అతని ఉందని అంటున్నా నిర్వహించే కార్యక్రమాలు మాత్రం బాలినేనిని చెక్ పెట్టేలా నిర్వహిస్తున్నారని పార్టీ క్యాడర్ అధిష్టానంపై ఆగ్రహంతో ఉంది.

**హాజరు కాని నేతలు**

నియోజకవర్గ ముఖ్య నేతలు, సీనియర్ నాయకులు గోగినేని వెంకటేశ్వర్లు, కొండపి ఏఎంసి ఛైర్మన్, ఎంపిపి కె.ఉప్పలపాడు నరసారెడ్డి, వెంకన్నపాలెం పొట్టు శ్రీను, వెన్నూరు పూనాటి శ్రీను, కట్టుబడిపాలెం గోవిందు, ముప్ప వరం ఎంపిటిసి మధు, మిట్టపా లెం కొండయ్య, గోగినేనివారి పాలెం హరి, పెరిదేపి మాపర్తి నారాయణ, అనకర్లపాడు వైస్ ఎంపిపి ప్రసాద్, నెన్నూరుపాడు వెంకటేశ్వరరెడ్డి, రమణారెడ్డి, ముప్పరాజుపాలెం సర్పంచ్ సాంబయ్య, కోయవారిపాలెం కృష్ణ, వెంకయ్యలతో పాటు మరికొందరు వైకాపా మండల నాయకులు హాజరు కాలేదు.

## ఎంపి మాగుంటను కలసిన కొండెపి వైకాపా నేతలు



టంగుటూరు, మేజర్‌న్యూస్: ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డిని ఒంగోలు కార్యాలయంలో టంగుటూరుకు చెందిన వైకాపా నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు కొండేపి నియోజకవర్గంలోని వైకాపా పార్టీ విజయంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా మాజీ అధ్యక్షులు సూదనగుంట శ్రీహరి రావు, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డపాటి అరుణ, టంగుటూరు సహకార పరపతి సంఘం చైర్మన్ రావూరి ప్రవీణ్, టంగుటూరు వైకాపా నాయకులు సోమేపల్లి మురళీకృష్ణ, టంగుటూరు కోఆప్షన్ మెంబర్ షేక్ నజీర్, వల్లూరు హనుమారెడ్డి, ఎం.నిడమనూరు నాయకులు రమణారెడ్డి, వెలగపూడి నాయకులు రామకృష్ణ, యూత్ సభ్యులు పాల్గొన్నారు.



# సీఎంను కలసిన కంది రవిశంకర్

**ఒంగోలు నుంచి పోటీకి సిద్ధంగా ఉండాలని సూచించిన సిఎంఓ**

**బాలినేని వ్యవహారంపై స్పష్టత కోసం వేచి ఉన్న అధిష్టానం**

**25 వేల ఇళ్లపట్టాలు పంపిణీ జరిగితేనే పోటీ చేస్తానని గతంలో ప్రకటించిన బాలినేని**

**సాధ్యం కాని పరిస్థితుల్లో ఒంగోలు నుంచి రవిశంకర్‌ను పోటీలో ఉంచే యోచనలో వైకాపా**

సూర్యప్రతినిధి, ఒంగోలు

రవిప్రియ మాల్ గ్రూప్స్ అధినేత కంది రవిశంకర్ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని కలిశారు. ఒంగోలు నియోజవకర్గం నుంచి ఎవరు పోటీ చేయాలనే విషయంలో సందిగ్ధత నెలకొన్న తరుణంలో సిఎంఓ నుంచి ఆయనకు పిలుపు రావడంతో శుక్రవారం సీఎంను కలిశారు. ఈ మేరకు రవిశంకర్‌ను ఒంగోలు నుంచి పోటీ చేయాల్సి వస్తుందని దానికి సిద్ధంగా ఉండాలని సీఎం సూచించినట్లు సమాచారం. అయితే బాలినేని శ్రీనివాసరెడ్డి వ్యవహారం ఇంకా స్పష్టత రాని కారణంగా వారం రోజుల్లో ఒంగోలుపై నిర్ణయం తీసుకోనున్నారు. బాలినేని ఒంగోలులో 25 వేల మందికి ఇళ్ల స్థలాలు ఇస్తేనే పోటీ చేస్తానని ప్రకటించిన నేపథ్యంలో ఇళ్ల పట్టాల సాధ్యాసాధ్యాలను అధిష్టానం పరిశీలించి నిర్ణయం తీసుకోనుంది. ఒకవేళ ఇళ్ల పట్టాల పంపిణీ కుదరని పక్షంలో బాలినేని పోటికి దూరంగా ఉండే అవకాశాలు ఉండటంతో ముందస్తుగానే అభ్యర్థిని సిద్ధం చేసేపనిలో వైకాపా అధిష్టానం ఉంది.



## తెదేపా హయాంలోనే కాపుల సంక్షేమం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు పట్టణంలోని ఎల్ఐసి ఆఫీస్ సమీపంలో తెదేపా ఇన్‌చార్జి ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో కాపు నాయకులు అబ్బు ఓబయ్య 50 కుటుంబాలతో, మహిళలతో కలిసి వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి పార్టీ కండువా కప్పి, పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. నాడు తెలుగుదేశం హయాంలో కాపు సోదరులకు 5% రిజర్వేషన్లు కల్పించి అనేక సంక్షేమ పథకాలను అందించటం జరిగిందని జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక చంద్రబాబు కల్పించిన సంక్షేమ పథకాలను రద్దు చేసి, కాపు సోదరులకు వెన్నుపోటు పొడిచారని జగన్‌రెడ్డి దుర్మార్గపు పాలనను తరిమికొట్టేందుకు అన్ని వర్గాల ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.



# గిద్దలూరు తెదేపాలోకి భారీగా వలసలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు తెదేపా కార్యాలయంలో తెదేపా ఇన్‌చార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి సమక్షంలో రాచర్ల మండలం, జేపి చెరువు గ్రామ వైసీపీ పార్టీకి చెందిన ఎంపీటీసీ సభ్యులు జెట్టి వెంకటేశ్వర్లు, విద్యాకమిటీ ఛైర్మన్ బూరుగుల ఖాసీంవలి, సచివాలయ కన్వీనర్ సిద్ధం నరసింహులు, వార్డు మెంబర్ షేక్ బాషా, రంగస్వామి టెంపుల్ కాపు సత్రం ప్రధాన కార్యదర్శి కన్నెసాని గోపాల్, ఇరిగేషన్ మాజీ ఛైర్మన్ పుట్టా గురుమూర్తి, మరియు వారి అనుచర వర్గం కన్నెసాని మురళీ, కన్నెసాని సుబ్బారావు, సంకుల పాండు, భూజునూరి శేషర్ రెడ్డి, కనుమర్ల శ్రీనివాసులు, గల్లా రవికుమార్, లు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు కటికే యోగానంద్, జేపి చెరువు టీడీపీ నాయకులు షేక్ మహమ్మద్ ఖాసీం, బొల్లవరం ఆదినారాయణ, వేల్పుల రాజేశ్వరరావు, షేక్ సుభాని, తురిమెల్ల రవికుమార్ మరియు మండల టీడీపీ నాయకులు గోపిరెడ్డి జీవన్ రెడ్డి, గుడిమెట్ట సర్పంచ్ రెడ్డి కాశిరెడ్డి,భవనం శ్రీధర్ రెడ్డి నల్లబోతుల శ్రీనివాసులు, యామా సంజయ్, పాపిశెట్టి శ్రీనివాసులు, దుత్తా బాలఈశ్వరయ్య, అన్నపురెడ్డి శ్రీనివాస రెడ్డి, మాజీ సర్పంచ్ ముత్తుముల శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# 14 నుండి రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని టంగుటూరులో సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఈనెల 14,15,16 తేదీలలో పురం సెంటర్లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నందు రావూరి అయ్యా వారయ్య మెమోరియల్ సహకారంతో రాష్ట్రస్థాయి ఓపెన్ వాలీబాల్ ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులుతుల్లి బిల్లి అశోక్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో విజేత లైనవారికి మొదటి బహుమతి రూ.30వేలు, రెండవ బహుమతి రూ.20వేలు, మూడో బహుమతి రూ.10వేలు, నాలుగో బహుమతి రూ.7వేలు అందజేయనున్నట్టు తెలిపారు. రాష్ట్ర మంత్రి సురేష్ చేతులు మీదుగా నగదు అందజేయనున్నట్లు తెలిపారు. ఈనెల 13వ తేదీ లోపు ఈ క్రింది నెంబర్‌కు ఫోన్ చేసి పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు. 8919591417 ఆటలలో పాల్గొని వారికి భోజన వసతి ఏర్పాటు చేయనున్నట్లు అశోక్ బాబు తెలిపారు.

# బూచేపల్లిని కలిసిన జడ్పీటీసీలు



కనిగిరి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గం వైఎస్సార్‌సిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా బూచేపల్లి శివప్రసాద్ రెడ్డిని వైసీపి అధిష్టానం గురువారం రాత్రి ప్రకటించిన విషయం తెలిసిందే. హనుమంతునిపాడు, కనిగిరి జడ్పీటీసి సభ్యులు డాక్టర్ దద్దాల నారాయణ, మడతల కస్తూరిరెడ్డిలు శుక్రవారం దర్శిలో బూచేపల్లి శివప్రసాద్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# విద్యుత్ సరఫరా నిలిపివేత

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని 132/33 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ మరమ్మత్తులు కారణంగా 33/11 కేవీ మడనూరు సబ్ స్టేషన్ పరిధిలోని మడనూరు గ్రామం, వ్యవసాయ సర్వీసులు, ఆక్వా సర్వీసులకు విద్యుత్తు సరఫరా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు నిలిపివేయటం జరుగుతుందని విద్యుత్తుమండల ఏఈ పి.చంద్రకాంత్ ఒక ప్రకటనలో తెలియజేశారు. విద్యుత్ నిలిపివేతకు విద్యుత్ వినియోగదారులందరూ సహకరించాలని తెలియజేశారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

## - ఎస్సై పులి శివ నాగరాజు

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలో సంక్రాంతి పండుగ సందర్భంగా సాంప్రదాయ క్రీడల పేరుతో కోడిపందాలు పేకాట ఆడితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై పులి శివ నాగరాజు హెచ్చరించారు. కోడిపందాలు పేకాట నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటాం జూదం అనే వ్యసనం ప్రజల జీవితాలను సర్వనాశనం చేస్తుందని అసాంఘిక కార్యకలాపాల్లో పాల్గొనే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని అన్నారు. కోడిపందాలు కోడి కత్తులు తయారీ దారులు పేకాట నిర్వాహకులపై బైండోవర్ కేసులను నమోదు చేస్తామని హెచ్చరించారు. మండలంలో పండగ ముగింపు వరకు గట్టిగా నిఘా ఉంచటం జరుగుతుందని మండల ప్రజలు ఎవరు ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా సంతోషంగా మీ కుటుంబాలతో సంక్రాంతి పండుగను జరుపుకోవాలని తెలియజేశారు.



# డాక్టర్ హేమంత్ కుమార్‌కు ఘన సన్మానం

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి హేమంత్ కుమార్‌ను వైద్యులు, ఎంపీడీవో పి.సుజాత ఘనంగా సన్మానించి సత్కరించారు. గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులుగా పనిచేస్తూ జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్‌గా నియమించి నందుకు ఆయనను



వైద్యులు సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో పి.సుజాత మాట్లాడుతూ హేమంత్ కుమార్ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో చేసిన వైద్య సేవలు మరువ లేని యని ఆయనను కొనియాడారు. డాక్టర్ ఎం.వైష్ణవి మాట్లాడుతూ డాక్టర్ హేమంత్ కుమార్ ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్‌గా ఎంపికై నందుకు ఎంతో గర్వపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హేమంత్ కుమార్ స్థానంలో వచ్చిన రత్న జ్యోత్స్న, ఫార్మసిస్ట్ యూడిసి శరత్ కుమార్, వైద్య సిబ్బంది, స్టాఫ్ నర్సులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి టిడిపి సూపర్ సిక్స్ మ్యానిఫెస్టోను తీసుకెళ్లాలి

## - అద్దంకి నియోజకవర్గం శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్



బల్లికురవ, మేజర్‌న్యూస్: జొన్నతాళి క్యాంపు కార్యాలయం నందు బల్లికురవ మండలం ముక్తేశ్వరం, సూరేపల్లి, రామాంజనేయపురం గ్రామాల బూత్ ఇంచార్జ్‌లు, పేజినేస్తం సభ్యులు, తెలుగుదేశంపార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలతో శుక్రవారం అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సమావేశమై సమీక్షించారు. తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ మేనిఫెస్టోను ఇంటింటికి వెళ్లి వివరించాలని, భవిష్యత్తుకు గ్యారెంటీ నమోదు కార్యక్రమం త్వరితగతిన పూర్తి చేయాలని, పేజి నేస్తం,సెక్షన్ ఇంచార్జ్ లు తప్పనిసరిగా వారివారి పరిధిలోని ఓటర్లతో మమేకమై స్థానిక సమస్యలపై అండగా ఉంటామని నేతలు భరోసా కల్పించాలి, ఓట్లు తొలగింపులు చేర్పులపై నిరంతరం అప్రమత్తంగా ఉండాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ జగన్ రెడ్డి తన పాలనలో ఎప్పుడూ మాటపై నిలబడలేదు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ధ్వజమెత్తారు. సీపీఎస్ రద్దు పేరుతో ఉద్యోగుల్ని వంచించాడు. మద్యనిషేధమని చెప్పిమహిళల్ని మోసగించాడు. జీతాలు పెంచుతానని, డీఏలు, ఇతర బకాయిలు ఇస్తానని చెప్పి ఉపాధ్యాయుల్ని, అంగన్ వాడీ సిబ్బందిని, పారిశుధ్యకార్మికుల్ని,108-104 సిబ్బందిని వంచించాడు,ఆఖరికి వాలంటీర్లను కూడా మోసగించాడు.అందుకే ప్రజలు జగన్ రెడ్డినే మార్చాలనే నిర్ణయానికి వచ్చారు.రైతు భరోసా కేంద్రాలు పూర్తిగా విఫలమయ్యాయని,రైతుల్ని ఆదుకోవడంలో జగన్ రెడ్డి, వైసీపీ ప్రభుత్వం ఘోరంగా వ్యవహరించాయని,దాని ఫలితమే రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రం దేశంలో 3వ స్థానంలో,కౌలురైతుల ఆత్మహత్యల్లో 2వ స్థానంలో నిలిచిందని, సాగునీటి రంగాన్ని ముఖ్యమంత్రి పూర్తిగా గాలికి వదిలేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.చంద్రబాబునాయుడు ప్రతి సోమవారాన్ని పోలవారంగా మార్చి,పోలవరం ప్రాజెక్ట్‌ను 72శాతం పూర్తిచేస్తే, జగన్ రెడ్డి రివర్స్ టెండరింగ్ డ్రామాలాడి, కమీషన్ల కక్కుర్తితో జాతీయప్రాజెక్ట్ ను సర్వనాశనం చేసి రైతులకు తీవ్ర ద్రోహం చేశారన్నారు. అకాలవర్షాలు, తుఫాన్ల వల్ల నష్టపోయిన రాష్ట్రరైతుల్ని ఆదుకోవడంలో కూడా జగన్ రెడ్డి విఫలమయ్యాడు. అధికారంలోకి రావడానికి ముందు యువతకు అనేక హామీలిచ్చిన జగన్ రెడ్డి,ముఖ్యమంత్రి అయ్యాక వారిని గంజాయి, కల్తీ మద్యానికి బానిసల్ని చేశాడు. నాడు పాదయాత్రలో 2.30లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, ఏటా జాబ్ క్యాలెండర్,మెగా డీఎస్సీ నిర్వహణ వంటి హామీలను విస్మరించాడు. చివరికి టీడీపీ హయాంలో రాష్ట్రానికి వచ్చిన పరిశ్రమలు కూడా ఏపీ నుంచి తరిమేశాడు. చంద్రబాబు తన పాలనలో 6 లక్షలమంది యువతకు నిరుద్యోగ భృతి ఇస్తే, జగన్ అధికారంలోకి రాగానే ఆ భృతి నిలిపేశాడు. చంద్రబాబు యువతకు ఉపాధి కల్పిస్తే,నేడు జగన్ వారిని మాదక ద్రవ్యాలకు బానిసల్ని చేసి,రాష్ట్ర భవిష్యత్ ను నిర్వీర్యం చేశాడు.తన పాలనలో జగన్ రెడ్డి ఎప్పుడూ తానుఇచ్చిన హామీలకు కట్టుబడలేదు,మాటపై నిలబడలేదు.4 ఏళ్ల 9నెలల పాలనలో జగన్ రెడ్డి ఎప్పుడూ మాటపై నిలబడలేదు. మద్యనిషేధం హామీ ఏమైందో ముఖ్యమంత్రి మహిళలకు సమాధానం చెప్పాలి.జగన్ రెడ్డి విక్రయిస్తున్న కల్తీ మద్యం తాగి మరణించిన వారి సమాధుల పునాదులపై తన అవినీతి సామ్రాజ్యాన్ని నిర్మించుకున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ ఛార్జీలు పెంచనన్న జగన్ రెడ్డి,అధికారంలోకి వచ్చాక 9 సార్లు పెంచాడు.వాటికి తోడు వివిధ రకాల పన్నులు, ఆఖరికి చెత్తపై కూడా పన్నులేసి చెత్తముఖ్యమంత్రిగా చరిత్ర కెక్కాడని తెలిపారు.సీపీఎస్ రద్దుచేస్తానని ఉద్యోగుల్ని నమ్మించిన జగన్ రెడ్డి,నేడు వారికి సకాలంలోజీతాలు ఇవ్వకుండా పనిభారం పెంచి వారిని వేదిస్తున్నది నిజం కాదా?ఉపాధ్యాయులపై కక్షకట్టి, వారిని హింసిస్తున్నది నిజం కాదా? అని ప్రశ్నించారు.జగన్ రెడ్డిని నమ్మిన పాపానికి నేడు అంగన్ వాడీ సిబ్బంది,ఆశావర్కర్లు,పారిశుద్య కార్మికులు,108-104 వాహనాల సిబ్బంది రోడ్లెక్కారు. తెలంగాణ కంటే ఎక్కువ జీతం అంగన్ వాడీలకు ఇస్తానన్న జగన్ రెడ్డి,హామీలు నెరవేర్చమన్న వారిపై ఎస్మా చట్టం ప్రయోగించాడు. ఆఖరికి తాను తీసుకొచ్చిన వాలంటీర్లను కూడా జగన్ మోసగించాడు.వారితో వెట్టిచాకిరీ చేయిస్తూ జీతాలు పెంచకుండా వారిని వేధిస్తున్నాడని అన్నారు. జగన్ రెడ్డి తన పార్టీ అభ్యర్థుల్ని మార్చినా ప్రజలు ఆయన్ని నమ్మేస్థితిలో లేరని. జనం జగన్ రెడ్డినే మార్చాలనే నిర్ణయానికి వచ్చేశారని, చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రిని చేస్తేనే రాష్ట్రానికి, తమకు, తమ బిడ్డలకు భవిష్యత్ ఉంటుందనే ప్రగాఢ విశ్వాసంతో ప్రజలంతా ఉన్నారని అని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు.

# అసమానతలు తొలగినప్పుడే సమ సమాజం సాధించగలం

ఒంగోలు, మేజర్‌న్యూస్: సమాజంలో అనేక రుగ్మతలు అసమానతలు తొలగినప్పుడే సమ సమాజ సాధ్యం అవుతుందని శుక్రవారం ఎల్‌బిజీ భవనం నందు కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా క్యాలెండర్ 2024 ఆవిష్కరణకు డాక్టర్ చంద్రశేఖర్ వెంకటరమణ నర్సింగ్ హోమ్ విచ్చేశారు. నేడు సమాజంలో కెవిపిఎస్ లాంటి సంస్థలు అంతరాలు తొలగించేందుకు ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని, ఇటువంటి సంస్థను మరింతగా ప్రోత్సాహించి, ముందుకు తీసుకుని వెళ్లాలని వారు కోరారు. కాకి కృపారావు ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ సభ్యులు, ఎం.లక్మణ్, ఒంగోలు



ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడుతున్న కెవిపిఎస్‌కు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రఘురామ్ మాట్లాడుతూ కేవీపీఎస్ అనేకమంది త్యాగదనుల వారసత్వాన్ని పుణికిపుచ్చుకొని సమాజంలో అట్టడుగు వర్గాల అభ్యున్నతికి, అంతరాలు రూపుమాపేందుకు ఎప్పటికప్పుడు ప్రయత్నిస్తూనే ఉందని, రాబోయే రోజుల్లో సామాజిక పోరాటాలను మరింతగా నడిపేందుకు 2024లో ప్రతినభూనుతమని వారు తెలియజేశారు. క్యాలెండర్ ఆవిష్కరణలో కెవిపిఎస్ జిల్లా వ్యవస్థాపక కన్వీనర్ జాల అంజయ్య, అధ్యక్షులు జవాజి రాజు, ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు, అట్లూరి రాఘవులు, వి.మోజస్, టి.రామారావు, అత్తంటి శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు వివిధ డిపార్ట్మెంట్ల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# చీమకుర్తిలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని సంద్శించిన కలెక్టరు

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా చీమకుర్తి పట్టణంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో జరిగే ఆటల పోటీలను జిల్లా కలెక్టరు దినేష్ కుమార్



సందర్శించారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంకు సంబందించిన ఏర్పాట్లు గురించి కలెక్టరు దినేష్ కుమార్ మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొత్త కుమ్మరిపాలెం మరియు బంగారమ్మ తోపు సచివాలయాల ఆటగాళ్లను కలవటం జరిగింది. కలెక్టరుతో పాటు మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా, తహశిల్‌దారు పిన్నిక మధుసూదనరావు, పిఇటి మాష్టరు, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా స్వామి వివేకానంద జయంతి

ఒంగోలు, మేజర్‌న్యూస్: వివేకానంద జయంతి సందర్భంగా ఒంగోలు పట్టణంలోని శర్మ కాలేజీ నందు లయన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు ఎలైట్ సిటిజన్స్ వారి ఆధ్వర్యంలో ఘనముగా వివేకానందు జయంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు సొల్లేటి వెంకట్, క్లబ్ కోశాధికారి పార్థసారథి, క్లబ్ పూర్వ అధ్యక్షులు సుబ్బారావు, జనార్ధన, ఆంజనేయులు, అశోక్ కుమార్, క్లబ్ సభ్యులు శంకరరావు, శ్రీనివాసరావు, సతీషు, సుబ్బారావు, మిరియాల కృష్ణ, గోపి మొదలగు వారు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా క్లబ్ ఫౌండర్ కూరపాటి రమేష్ పాల్గొన్నారు.



## ఆరోగ్య కేంద్రం, రైతు భరోసా కేంద్రం ప్రారంభించిన కరణం



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని అక్కాయపాలెం గ్రామంలో 50 లక్షల రూపాయలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంను అక్కాయపాలెం గ్రామంలో చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కరణం వెంకటేష్ సహకారంతో 2019 నుండి 2024 వరకు 5 కోట్ల 42 లక్షల రూపాయలతో చేసిన అభివృద్ధి పనులు శిలాఫలకంను చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్ డి.ఏ శేషయ్య, ఎంపీడీఓ నేతాజీ, ఏఓ కాశీ విశ్వనాథ్, పార్టీ అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు, వైస్ ప్రెసిడెంట్ జంగిలి రామారావు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు పులి వెంకటేశ్వర్లు, యువత అధ్యక్షులు ఆవుల అశోక్, మాజీ సర్పంచ్ కట్టా గంగయ్య, కర్ర వెంకటేశ్వర్లు, విజయ్, పులి హరికృష్ణ, జిడుగు మస్తాన్, పిట్టు పోలయ్య, ఆవుల కొండలు, షేక్ కజ్జి, షేక్ హాలీ, గవిని వెంకటరావు, బొంతగొర్ల కోటేశ్వరరావు, గవిని నాగరాజు, గవిని గోపి, గొలప్రోలు శ్రీరామ్ మూర్తి, కాటూరి నాగయ్య, ఏపీఎం శ్రీనివాసులు, సెక్రటరీలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆలూరి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ ఉచిత వైద్య శిబిరం



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆలూరి మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో తూర్పు కమ్మ పాలెంలో నిర్వహించిన ఉచిత మెగా మెడికల్ క్యాంపు విజయవంతం అయిందని ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నరసింహమూర్తి సాతులూరి తెలియపరిచారు. ఈ క్యాంపు నందు ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ సుందర్‌రావు, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ అనసూయ, ప్రముఖ జనరల్ మెడిసిన్ సీనియర్ కన్సల్టెంట్ సిహెచ్ వెంకటేశ్వర్లు పాల్గొని అవసరమైన వారికి ఉచితంగా బిపి షుగర్ ఈసీజీ పరీక్షలతో పాటుగా పది రోజులకు సరిపడా మందులు ఇవ్వడం జరిగిందని తెలియపరిచారు. సంస్థ మానేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏవి సుందర్ రావు మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా అనేక ఉచిత మెగా మెడికల్ క్యాంపులను చేయనున్నట్లు అవసరమైన వారికి ప్రజలకు సేవ చేసే అంకితభావం ఉన్నవారు తమను సంప్రదించవలసిందిగా మీడియా ముఖంగా తెలియపరిచారు. ఈ క్యాంప్‌లో రిఫరల్ అయిన పేషెంట్స్‌కు తమ హాస్పిటల్‌లో 50శాతం డిస్కౌంట్‌తో పాటుగా ల్యాబ్ టెస్టులు చేస్తామని ఉచిత ఓపిని నెల వరకు చూస్తామని తెలియపరిచారు. డాక్టర్ సిహెచ్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కోవిడ్ గురించి ప్రజలకు ఉన్న సమస్యలను సందేహాలను నివృత్తి చేశారు. డాక్టర్ అనసూయ మాట్లాడుతూ ప్రెగ్నెన్సీలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియపరిచారు.

## ముగిసిన ఆడుదాం ఆంధ్ర షటిల్ టోర్నమెంట్



కొమరోలు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల స్థాయిలో నిర్వహించిన షటిల్ టోర్నమెంట్ శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఆయా గ్రామపంచాయతీల నుండి మండల స్థాయికి ఎంపికైన సభ్యులు శుక్రవారం నాడు నిర్వహించిన ఫైనల్‌లో విన్నర్స్ టీమ్‌గా కిషోర్, రాజేంద్రకుమార్‌లు ఎంపికయ్యారు. మండల స్థాయి విన్నర్లుగా ఎంపికై గిద్దలూరు నియోజకవర్గ స్థాయికి వెళ్లాల్సిన టీం మెంబర్లను స్థానిక ఎంపీడీవో డి నరసయ్య, ఫిజికల్ డైరెక్టర్ విజయ్ అభినందించారు. అలాగే ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా వాలీబాల్, క్రికెట్, క్వార్టర్ ఫైనల్ సెమి ఫైనల్ జరుగుతున్నాయని త్వరలో మండల స్థాయి విన్నర్స్ను తెలియపరచి గింజలు నియోజకవర్గ స్థాయికి పంపనున్నట్లు అధికారులు తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక పంచాయతీ కార్యదర్శులు జయలక్ష్మి, స్వర్ణలత, కారుణ్య, బడే మియా, జానకిరామ్, సిబ్బంది పాల్గొన్నారు.

# రైజ్ ప్రాంగణంలో ఘనంగా ఎత్నిక్ డే సంబరాలు







ఒంగోలు, మేజర్‌న్యూస్: సంస్కృతి, సంప్రదాయాల విశ్లేషణ విద్యార్థులు విలువైన జ్ఞానాన్ని పొందే అవకాశము ఉందని రైజ్ కృష్ణ సాయి గ్రూప్ అఫ్ ఇన్స్టిట్యూషన్ కార్యదర్శి శిద్దా హనుమంతరావు పేర్కొన్నారు. సంస్కృతి పట్ల లోతైన అవగాహన కలిగిన వారికి సహనం, ఆసక్తి వంటి గుణాలు అలవాడతాయని అయన తెలిపారు. శుక్రవారం రైజ్ కృష్ణ సాయి గ్రూప్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఎత్నిక్ డే కార్యక్రమంలో అయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు సైతం సాంప్రదాయ దుస్తులు ధరించి ఈ కార్యక్ర మంలో పాల్గొనడం అభినందనీయమని తెలిపారు. డేజి రాగ సంస్థ ఆధ్వర్యంలో ఈ ఎత్నిక్ డే సాంబరాలు ఘనంగా జరుగుతున్నాయని రైజ్ కళాశాల వైస్ చైర్మన్ శిద్దా సూర్య ప్రకాశంరావు తెలిపారు. సంక్రాంతి పర్వదిన సందర్భంగా విద్యార్థులకు సంస్కృతి పట్ల ప్రత్యేక అవగాహన కల్పించాలన్న సంకల్పంతో ఎత్నిక్ డేని జరుపుతున్నట్లు రైజ్ అనరబుల్ చైర్మన్ ఇస్కాల రంగమన్నారు తెలియచేశారు. ఎత్నిక్ డే సంబరాలలో గ్రామీణ వాతావరణము ప్రధాన అంశంగా అవతరించింది భోగి మంటలు, కోలాటం, గంగిరెద్దు, చిలుక జోస్యం, గ్రామీణ మిఠాయి తినుబండారాలు, రంగవల్లులు, గాలిపటాల విన్యాసాలు మొదలైనవి ఆకర్షణగా నిలిచాయి. స్వాగత నృత్యం, అధ్యాపకులు సాంప్రదాయ దుస్తులు ధరించి కోలాటం విన్యాసము ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రాగ ప్రత్యేక సలహాదారులు శ్రీశిద్దా ప్రవల్లిక మాట్లాడుతూ విద్యార్థినుల వికాసము కొరకు ప్రత్యేకముగా ఈ సంస్థను ఏర్పాటు చేసినట్లు భవిష్యత్తులో మరెన్నో కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో శిద్దా సూర్య కుమారి, శిద్దా హనుమంతరావు, శిద్దా పుష్పలత, శిద్దా సూర్య ప్రకాశరావు, శిద్దా శోభారాణి, కళాశాల ట్రెసురర్ శిద్దా భారత్, రాగ ప్రత్యేక సలహాదారులు శిద్దా ప్రవల్లిక, గౌరవ చైర్మన్ ఇస్కాల రంగమన్నారు, డైరెక్టర్ డాక్టర్ భాస్కర రావు, ప్రిన్సిపాల్స్ డాక్టర్ సుబ్రహ్మణ్యం, రమేష్ బాబులు విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎపిటిఎఫ్ సీనియర్ నేత వీరయ్య అంత్య క్రియలలో ఎ.పి.టి.ఎఫ్ శ్రేణులు



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: ఎ.పి.టి.ఎఫ్ సీనియర్ నాయకుడు, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఎన్.వీరయ్య ఈనెల 10వ తేదీ బుధవారం సాయంత్రం స్నేహితులు ఇంటికి కలవటానికి వెళ్లి హఠాత్తుగా కుప్పకూలి మరణించారు. ఆయన అంత్యక్రియలు మల్లవరంలోని ఇస్కాన్ మందిర ప్రాంగణంలో నిర్వహించారు. ఈయన కొత్తపట్నం మండలంలో కొత్తపట్నం పల్లెపాలెం ఈతముక్కలలో ఉపాధ్యాయ సేవలు సర్వీస్ మొత్తం చేయడం జరిగిందని తెలిపారు. ఈ అంత్యక్రియలలో ఎ.పి.టి.ఎఫ్ రాష్ట్ర ఉపాధ్య క్షుడు వై.శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షులు కె.వి.జి.కీర్తి, జిల్లా గౌరవాధ్యక్షుడు ఎ.అమ్మయ్య, జిల్లా ప్రధానకార్యదర్శి బి.అశోక్‌కుమార్, ఐ.ఫి.యా కౌన్సిలర్ పి.వి సుబ్బారావు, జిల్లా ఉపాధ్యక్షుడు పి.వి.ప్రభాకర రావు, జిల్లా కార్యదర్సులు టి.వెంకట్, కె.పెద్దన్న, సీనియర్ నాయకులు కె.వెంకటరావు, కె.వెంకటేశ్వరరావు, బుర్రి శ్రీనివాసరావు, ఎ.విరావు, పి.ఆంజనేయులు బీఇస్కాన్ గురువులు, భక్తులు,బంధువులు,స్నేహితులు నివాళులర్పించారు.

# 'అంగన్వాడీలపై 'ఎస్మా' జగన్ ఎమర్జెన్సీ పాలనకు నిదర్శనం'




ఒంగోలు, మేజర్‌న్యూస్: తమ డిమాండ్ పరిష్కరించాలని సమ్మె చేస్తున్న అంగన్వాడీ లపై 'ఎస్మా' ప్రయోగించడం ఫ్యూడలిస్ట్ జగన్ పాలనకు నిదర్శనం అని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు ధ్వజమెత్తరు. నక్సలైట్లతో చర్చలు జరిపిన వైయస్ రాజశేఖరరెడ్డి స్ఫూర్తితో జగన్ అంగన్వాడీల సమస్యలపై అంగన్వాడీల నాయుకులతో చర్చలు జరపాలన్నారు.నెల రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా విధులు బహిష్కరించి ప్రభుత్వ కార్యాలయల వద్ద ఆందోళన చేస్తున్న మహిళల మొర జగన్ కు వినిపించడం లేదన్నారు. నా అక్కలు, నా చెల్లెల్లు, అంటూ మహిళల ఓట్లు కొల్లగొట్టిన జగన్ ప్రభుత్వ పాలనకు ప్రత్యక్ష రూపంగా వార్డుల్లో ప్రజలకు కనిపించే అంగన్వాడీల సమస్యను ఆలకించికపోవడం అన్యాయం అన్నారు. నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బిసిలు అంటూ ఊకదంపుడు ఉపన్యాసాలు చెప్పే జగన్ కు అంగన్వాడీ ఆయాలు, టీచర్లలో అత్యఅధికులు ఎస్సీ ఎస్టీ బిసిలు ఉన్నారన్న విషయం తెలిసే 'ఎస్మా' చట్టం ప్రయోగించారన్నారు.

ప్రభుత్వ సలహాదారుల పేరిట వందలాది మంది తన సామాజిక వర్గానికి కోట్లాది రూపాయలు దోచిపెడుతున్న జగన్‌కు అంగన్వాడీల జీతాలు పెంచకపోవడం అంగన్వాడీల పట్ల జగన్ వివక్షతకు నిదర్శనం అన్నారు. అంగన్వాడీలు సమ్మె చేసుకున్న తమకేమి కాదని ప్రభుత్వ సలహా దారు సజ్జల రామక్రిష్ణ రెడ్డీ అంగన్వాడీలను బెదిరించడం సరికాదన్నారు. ఆడుదాం ఆంధ్ర పేరుతో వంద కోట్ల రూపాయలు జగన్ పబ్లిసిటీ కోసం క్రీడా శాఖకు కేటాయించిన జగన్ అంగన్వాడీల డిమాండ్‌ను పరిష్కరించాలన్నారు. అంబేద్కర్ రాజ్యాంగంలో సమ్మె చేసుకునే హక్కు కల్పించారన్నారు. 125 అడుగులు విగ్రహం ఎస్సీ, ఎస్టీ, బిసిల ఓట్ల కోసం విజయవాడలో ఈ నెల 19న అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ చేస్తున్న జగన్ ఎస్సీ, ఎస్టీ, బిసి గ్రామ స్థాయి మహిళ అంగన్వాడీల డిమాండ్లను కూడా పరిష్కరించాలని ఎస్మా చట్టాన్ని కూడా రద్దు చెయ్యాలని నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో దళిత నాయుకులు దార అంజయ్య, కాకుమాను రవి, తానికొండ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ కలిగిన కమ్యూనిస్టు చంద్రశేఖర్

**సంస్మరణ సభలో పలువురు వక్తలు**



ఒంగోలు, మేజర్‌న్యూస్: బొమ్మిశెట్టి చంద్రశేఖర్ క్రమశిక్షణ కలిగిన కమ్యూనిస్టు అని, ఆయన జీవితం అందరికీ ఆదర్శనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఒంగోలులోని పార్క్ ఎవెన్యూ అపార్ట్మెంట్ ఆవరణంలో సిపిఐ ఒంగోలు నగర సహాయ కార్యదర్శి బొమ్మిశెట్టి చంద్రశేఖర్ సంస్మరణసభ శుక్రవారం నిర్వహించారు. ఈ సభకు సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పుటూరి ప్రకాశరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముందుగా చంద్రశేఖర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య ఈసందర్భంగా మాట్లాడుతూ తండ్రి వారసత్వాన్ని పునికి పుచ్చుకుని చంద్రశేఖర్ తను జీవించినంత కాలం కమ్యూనిస్టు గాని బతికాడని కొనియాడారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోటమే లక్ష్యంగా, నిత్యం తోటి వారికి సహాయ పడుతూనే ఉన్నారన్నారు. పుట్టింది కొండేపి నియోజకవర్గంలోని పెద్దిదేపి గ్రామమైన విద్యాభ్యాసం నెల్లూరులో కొనసాగింది అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి పివిఆర్ చౌదరి, డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, పిడిపిఎఫ్ బ్యాంక్ చైర్మన్ పోతినేని వెంకటేశ్వరు, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు జీవి కొండారెడ్డి, చంద్రశేఖర్, సిపిఎం ఒంగోలు నగర కార్యదర్శి జి రమేష్, పిడిఎస్ యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్ రాజశేఖర్, ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ వైస్ చైర్మన్ ముదివర్తి రాఘవరావు, ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్ బీవీ సుబ్బారావు, సిపిఐ నాయకులు పావులూరు అంజయ్య, కారుమూడి నాగేశ్వరరావు, కొండేపి మండల సిపిఐ కార్యదర్శి లక్ష్మి, చంద్రశేఖర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## యువతే దేశానికి వెన్నుముక



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: యువత దేశానికి వెన్నుముకని వివేకానంద విగ్రహ నిర్మాణ కమిటీ కన్వీనర్ బండారు శ్రీనివాసరావు అన్నారు.మండల కేంద్రమైన భట్టిప్రోలు బౌద్ధ స్తూపం సమీపంలో మినీ ట్యాంక్ బండ్ లో నిర్మించిన స్వామి వివేకానంద161వ జయంతి వేడుకలుశు క్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇనుప కండరాలు ఉక్కు నరాలు వజ్ర సంకల్పం" కలిగిన యువత తో దేశం సర్వముఖాభివృద్ధి చెందుతుందని, హిందూ ధర్మం భారతదేశానికి ఆత్మ వంటిదని వివేకానందుని సూక్తులు మనందరకు ఆదర్శం అన్నారు. ముందుగా పలువురు వక్తలు జాతీయ నాయకులకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జొన్నాదుల వెంకటేశ్వరరావు,మద్దా లీలా మోహన రావు,జొన్నదుల రామాంజనేయులు,బూర్లె రామప్రసాద్, రామకోటేశ్వరరావు, రావూరి సత్యనారాయణమూర్తి,చెన్నా వెంకట ఉమామహేశ్వరరావు తేలప్రోలు శ్రీనివాస్ నాగ రమేష్, రామనాథం రామకృష్ణ, బొలిశెట్టి శ్రీనివాసరావు, సుభాష్ చంద్రబోస్, వంగర చలమయ్య సిద్ధాంతి,కటకం సాంబశివరావు,సత్యనారాయణ, బండారు దేవి వరప్ర సాద్,కౌతరపు హేమ ప్రసాద్,కొన్నిపాటి చిదంబర రావు, జంజనం హేమశంకరరావు,క్రా రవికుమార్ పాల్గొన్నారు.

## సామాజిక సమత సంకల్ప ర్యాలీ



ఉలవపాడు, మేజర్‌న్యూస్: సామాజిక సమత సంకల్ప కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి మండల పరిధిలోని ప్రభుత్వ శాఖల వారు జోహార్ అంబేద్కర్ నినాదాలతో ర్యాలీగా బయలుదేరి శుక్రవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మానవహారంగా ఏర్పడి ప్రజలు, ప్రజాప్రతినిధుల చేత భారత సంవిధానం అనే ప్రతిజ్ఞను చేయించారు. ఎంపీడీఓ ఎన్.విజయ ఈ.ఓ.ఆర్.డి యల్.చెంచమ్మ మాట్లాడుతూ సామాజిక సమత సంకల్ప యాత్ర కార్యక్రమం ప్రజల్లో చైతన్యం కలిగించడానికి దోహదపడుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశా ఖాధికారులు ప్రసాదరావు, రమణయ్య, చాగొల్లు సర్పంచ్ లేళ్ళపల్లి లతా చంద్రశేఖర్, మండల వైసిపి అధ్యక్షుడు నన్నం పోతురాజు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## గుంటూరు కారం సినిమాను వీక్షించిన ప్రముఖులు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం లోని శ్రీనివాస్ థియేటర్లో గుంటూరు కారం సినిమాను ప్రముఖ సినీ రచయిత కోన వెంకట్ తో కలిసి వీక్షించారు పట్టణ వైసీపీ అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబు, యువజన నాయకులు చింతల రాజశేఖర్,మార్పు బెనర్జీ తదితర వైసిపి నాయకులు.

# ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం

**- జాయింట్ కలెక్టర్ కే.శ్రీనివాసరావు**



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ప్రజల సమస్యల పరిష్కారం కొరకు ప్రతి మండలంలో స్పందన కార్యక్రమం ప్రవేశపెట్టడం జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టర్ కే.శ్రీనివాసులు శుక్రవారం మండల కేంద్రమైన జరుగుమల్లిలో ఒంగోలు ఆర్డీవో విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో స్పందన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ కే శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని పూలమాలవేసి నివాళులు అర్పించారు. గ్రామాల నుంచి ప్రజలు పలు అర్జీలను క్యూపద్ధతిలో తీసుకొని వచ్చారు వచ్చిన అర్జులను జిల్లా జాయింట్ కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించి ఇచ్చిన అర్జీకి వెంటనే రసీదు కూడా అందించడం జరిగిందన్నారు ఫిర్యాదులు వచ్చిన అర్జీలను రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుం దన్నారు. వీలైనంత వరకు వచ్చిన అర్జులను క్షుణ్ణంగా పరిశీలించి ఆ సమస్యను పరిష్కారం మార్గం అయ్యేంతవరకు కృషి చేస్తామన్నారు. ఈ మండలంలో 52 అర్జీలు వచ్చినాయని ఈ అర్జీలు పలు రకాల భూ సమస్యలు రేషన్ కార్డులు స్థలాలు ఇళ్లకు సంబంధించిన బిల్లు లాంటి అర్జీలను వచ్చినట్టు జాయింట్ కలెక్టర్ కే.శ్రీనివాసరావు విలేకరులకు తెలిపారు. ఈ స్పందన కార్యక్రమంలో జడ్పీ సీఈవో జాల్ రెడ్డి, సిపిఓ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారుల జిల్లా ఆర్టిసి అధికారి ఫణి కుమార్, ఆర్టీవో, ఎమ్మార్వో ఉష, విఆర్ఓ, ఆర్ఐ రమణయ్య, ఎంపీడీవో కే.జలజాక్ష్మి, స్థానిక సర్పంచ్ కే.పున్నారావు, పులి బిక్షాలు, గ్రామ వైసిపి నాయకులు డి.శంకర్ రెడ్డి, దుంప అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం





కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ హైస్కూల్, జూనియర్ కాలేజీ ప్రాంగణాలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకురాళ్లు వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్ రెడ్డి, రాష్ట్ర మహిళా కార్యదర్శి, కౌన్సిలర్ తమ్మినేని సుజాత, కౌన్సిలర్లు రిజ్వానా ఖాలక్ ,దేవకి సత్యవతి కౌన్సిలర్ల ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ ముగ్గుల పోటీలలో మొదటి బహుమతి విజయకు ఫ్రిజ్, రెండో బహుమతి తిరుమలకు గ్రైండర్, మూడో బహుమతి ఉండేలా మనోజ్ఞ, మరొకరికి మిక్సీలు బహుకరించారు. ముగ్గుల పోటీల్లల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి చీరలు బహుకరించారు. భోగి మంటలు వేసి గంగిరెద్దులతో, హరిదాసులు దీవెనలతో ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రామణబోయిన ప్రశాంతి శ్రీనివాసులు, పి.దీపా, జాస్మిన్, సైరాభాను, ప్యారిజాన్, నాగూర్ బి ముగ్గుల పోటీలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, ఏఎంసీ చైర్మన్ సాల్మన్ రాజు, వైస్ చైర్మన్ మాణిక్యరావు, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, సింగిల్ విండో అధ్యక్షులు సంగు సుబ్బారెడ్డి, కోఆప్షన్ చింతం శ్రీను, రామనబోయిన శ్రీను, కౌన్సిలర్లు వేల్పుల వెంకటేశ్వర్లు, దేవరాజ్, అరుణోదర్, దాసరి మురళి తదితరులు పాల్గొన్నారు.

# యుటిఎఫ్ ఉద్యమ విరాళాలు అందజేత



చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణంలోని యుటిఎఫ్ కార్యాలయం (దాచూరు రామిరెడ్డి భవన్) చీమకుర్తి నందు గత నెల రోజులుగా సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష, అంగన్వాడి, మున్సిపల్ కార్మికుల సమ్మెకు మద్దతుగా చీమకుర్తి మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల నుండి సేకరించిన విరాళాల ద్వారా అందిన 1,31,000 మొత్తాన్ని చీమకుర్తి ఎంఆర్సి స్టాఫ్‌కు 81000 రూపా యలు, ఎస్ఎస్ఎ విభాగంలోని హైస్కూల్ స్టాఫ్‌కు 30 వేల రూపాయలు, అంగన్వాడీ వర్కర్స్‌కు పదివేల రూపాయలు, మున్సిపల్ వర్కర్స్‌కు పదివేల రూపా యలు మొత్తంగా అక్షరాల 131000 రూపాయ లను ఎంఈఓ 1 ఎస్.వెంకటేశ్వర్లు ఎంఈఓ 2 కే.శివాజీ, జవహర్ డాక్టర్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.వీరాంజనేయులు, జిల్లా కోశాధికారి చిన్న స్వామి వీరి చేతుల మీదుగా అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నల్లూరి వెంకటేశ్వర్లు, చీమకుర్తి మండల యుటిఎఫ్ అధ్యక్షులు షేక్ అక్బర్, గౌరవాధ్యక్షులు వసంతరావు, సహాధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు, కోశాధికారి పర్వతం వెంకటేశ్వర్లు, సీనియర్ కామ్రేడ్స్ షేక్ సిలార్, చల్లా శ్రీనివాస్, రమేష్, భాస్కర్, ఎం.సుబ్బారావు, ఎన్‌పి వెంకటేశ్వర్లు, దేవదాస్, పీర్ సాహెబ్, వీరారెడ్డి, ఎం. వెంకట్రావు, చాట్ల శ్రీను, ఆర్వి చిరంజీవి, బ్రహ్మయ్య, పీవీ కోటేశ్వరావు, బి.ఆంజనేయులు, మన్నం సుబ్బారావులు హాజరైనారు. ఈ కార్యక్రమానికి మంచి మనసుతో సహకరించి విరాళాలు అందించిన ఉ పాధ్యాయునిఉపాధ్యాయులకు అందరికీ చీమకుర్తి యుటిఎఫ్ మండల శాఖ పక్షాన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియచేశారు.

# ఆర్ఎంబి రోడ్లు గుంతలమయం

- ఈ రోడ్లమీద ప్రయాణం నరకం
- ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణిస్తున్న వాహన చోదకులు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: నిద్రలేచి గ్రామం నుంచి పనుల నిమిత్తం కొరకు ప్రయాణం చేయాలంటే అమ్మో ఆ రోడ్డ మావల్ల కాదు ఆర్ఎంపీ రోడ్లు అంతా అద్వానంగా గుంతలమైయి ఉన్నాయి. అయితే ఈ రోడ్లమీద ప్రయాణం చేయా లంటే నరకం కనిపిస్తుందని వాహన చోదకులు పడే అవస్థలు అంతా కాదు నిత్యం ఈ మార్గం నుంచి ప్రభు త్వ ఉద్యోగులు పలు పనులు నిమిత్తం కొరకు వాహనాచోదకులు వాహన చోదకులు తిరుగుతూ ఉంటారు. అయితే ఈ రోడ్లు గుంతల మయం అవ టంతో ప్రయాణం చేసే వాళ్లకి నరకం కనిపిస్తుందని ఈ మార్గం నుంచి ప్రయా ణం చేస్తున్న సచివాలయ సిబ్బం ది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిలు కూ రుపాడు నుంచి కందుకూరుకి పోవా లంటే ఈ రోడ్డు మార్గం పూర్తిగా గుం తల మయం అయ్యాయి పలుసా లు ఈ విషయంపై సమావేశాల్లో అధికా రు లు దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ ఆర్ఎంబి శాఖ అధికారులు కనీసం మరమ్మత్తులు కూడా చేపట్టకపోవడం విడ్డూరంగా ఉందని వాహన చోదకులు అంటున్నారు కొత్త మోటర్ సైకిల్ కొనుగోలు చేసుకుని గ్రామం తీసుకెళ్లి వెళ్లాలంటే ఇంకా ఈ మార్గం తప్ప ఎటు పోయే రోడ్డు లేకపోవడంతో ఈ రోడ్డు నుంచి కొత్త మోటార్ సైకిల్ గుంతల పడి వాహనాలు పాడవుతున్నాయని వా హనచోదులు అంటున్నారు. ఇప్పటికై నా జిల్లా అధికార యంత్రాంగం అధ్వా నంగా గుంతలను మర మ్మతులు చేప ట్టాలని ప్రజల ప్రాణా లను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

# ప్రతి ఇంటిలో సిరులు వెల్లివిరియాలి: జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా







బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల కలక్టరేట్ అవరణలో సంక్రాంతి సంబరాలు శుక్రవారం అత్యంత వైభవంగా జరిగాయి. రోలు, రోకలి, తిరగలి, గొబ్బెమ్మలు, హరిదాసులు, గంగిరెద్దుల ప్రదర్శన, డప్పు కళాకారుల నృత్యాలు, వాయిద్య కారుల మేళ తాళాలతో కలెక్టరేట్ ప్రాంగణం మార్మోగింది. ఉత్సాహభరితంగా అధికారులు, ఉద్యోగులంతా వేడుకల్లో పాల్గొన్నారు. జిల్లా అధికారుల సైతం సంబరాలలో నృత్యాలు చేసి తమ ఆనందాన్ని పంచుకున్నారు. జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, వికసిత్ భారత్ జిల్లా ప్రత్యేక అధికారి రాహుల్ మాలిక్, బాపట్ల శాసనసభ్యులు కోనా రఘుపతి, ఆయన సతీమణి రమాదేవిలు సంప్రదాయబద్ధంగా జ్యోతి వెలిగించి వేడుకలు ప్రారంభించారు. వేడుకలలో అన్ని శాఖల జిల్లా అధికారులు సంప్రదాయ వస్త్రధారణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.కలెక్టర్ ఛాంబర్ నుంచి అతిధులకు కుంభమేళా, వేద పండితుల మంత్రోచ్ఛారణతో అధికారులు ఘనంగా ఆహ్వానం పలికారు. ప్రత్యేకంగా అలంకరించిన ఎద్దుల బండిపై వారిని ఊరేగింపుగా ప్రాంగణం వద్దకు తెచ్చారు. పొంగళ్ళు పెట్టి అందరికీ వడ్డించారు. చేతికి అందివచ్చిన పంటలో కొత్త ధాన్యాన్ని రోళ్లలో వేసి రోకలితో అధికారులు దంచారు. చిన్నారులపై భోగిపండ్లు పోసి ఆశీర్వదించారు. టగ్గాఫ్ వార్ లో జిల్లా కలెక్టర్, వికసిత్ భారత్ ప్రత్యేక అధికారి ఒక జట్టులో ఉండగా బాపట్ల శాసనసభ్యులు మరో జట్టులో ఉండి తలపడ్డారు. జిల్లా కలెక్టర్ టీం విజేతగా నిలిచింది. జిల్లా అధికారులు ఆసక్తిగా పాల్గొని అందరిలో ఉత్సాహాన్ని నింపారు. గాలిపటాలు ఎగరవేశారు. తదుపరి ముగ్గుల పోటీలు, మ్యూజికల్ చైర్స్, లెమన్ అండ్ స్పూన్ పోటీలు నిర్వహించారు. విజేతలైన వారికి అతిధుల నుంచి బహుమతులు అందజేశారు.సంక్రాంతి సంబరాలను ప్రభుత్వం ప్రతి ఏటా అధికారికంగా నిర్వహిస్తుందని కలెక్టర్ చెప్పారు. జిల్లా ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పండుగ ప్రతి ఇంటిలోకి ఆనందాన్ని తెచ్చిందన్నారు. శాస్త్రీయంగా సూర్యుడు మకర రేఖలోకి వెళ్తున్న తరుణంలో మకర సంక్రాంతిగా ఆంధ్రప్రదేశ్ ప్రజలు జరుపుకుంటారని, ఇతర రాష్ట్రాలలోనూ సంక్రాంతి పండుగ ఎంతో వైభవంగా జరుగుతుందన్నారు. ముఖ్యంగా రైతులకు పంట చేతికొచ్చే సమయం కనుక గ్రామాలలో ఎంతో ఆనందంగా రైతులు జరుపుకుంటారని ఆయన వివరించారు. సంప్రదాయ బద్ధంగా నిర్వహించిన ఇలాంటి వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. ఇటీవల తుఫానుతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం కచ్చితంగా సహాయం అందిస్తుం దన్నారు.సంక్రాంతి పండుగ వేడుకల్లో పాల్గొనడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని వికసిత్ భారత్ జిల్లా ప్రత్యేక అధికారి రాహుల్ మాలిక్ చెప్పారు. అందరూ కలిసి ఇలా పండుగ జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ప్రజలంతా సంతోషంగా ఉండాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ముందుకు వెళ్లాలని జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ అన్నారు. జిల్లా ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రైతులు క్షేమంగా ఉంటే ప్రజలంతా సుభిక్షంగా ఉంటారని సంక్రాంతి పండుగను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషదాయక మన్నారు శాసన మండలి సభ్యురాలు పోతుల సునీత. సంక్రాంతి పండుగ ప్రజలలో మరింత ఆనందాన్ని నిం పాలని బాపట్ల శాసనసభ్యులు కోనా రఘుపతి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ మహేష్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటరమణ, కలెక్టరేట్ ఏవో కె గోపికృష్ణ, జిల్లా అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## మూడు లక్షల విలువైన మొక్కలు పంపిణీ



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కారుమంచి గ్రామంలో శుక్రవారం మా ఊరి అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మూడు లక్షల విలువైన కొబ్బరి, మామిడి మొక్కలను గ్రామ ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ వి.లక్ష్మణ రెడ్డి మాట్లాడుతూ కారుమంచి గ్రామానికి చెందిన వ్యాపారవేత్త ఉన్నం పార్థసారధి ఆర్థిక సహాయంతో మూడు లక్షల విలువైన కొబ్బరి, మామిడి మొక్కలను గ్రామస్తులకు అందించడం జరిగిందన్నారు. పార్థసారధి తల్లిదండ్రులు లైన సుబ్బారాయుడు, అచిమ్మ జ్ఞాపకార్థం 13 లక్షలతో స్మశాన వాటికను నిర్మించారని తెలిపారు. రానున్న రోజులలో కోటి రూపాయలతో ఫంక్షన్ హాలు నిర్మించుటకు ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షులు ప్రభాకర్, స్థానిక పెద్దలు సిహెచ్ రామిరెడ్డి, సిహెచ్ శంకర్రావు, జి.జాలరామయ్య, ఏ.శ్రీను, ఏ.నాగేశ్వరరావు, కే.సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దాతృత్వం చాటుకున్న మార్టూరు రోటరీ క్లబ్ సభ్యులు



మార్టూరు, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు ఆధ్వర్యంలో శుక్రవారం స్వామి వివేకానంద 161 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మండల పరిధిలోనే ద్వారకపాడు గ్రామానికి చెందిన గొల్ల శ్రీనివాసరావు అనే వ్యక్తిపై అమ్మవారికి ప్రత్యేకంగా సమర్పించిన దున్నపోతు అతనిపై దాడి చేయడంతో, కొద్దిరోజులుగా గాయాలతో ఇబ్బంది పడుతున్నాడు. దీంతో కుటుంబం గడవక తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని తెలుసుకున్న మార్టూరు రోటరీ క్లబ్ అధ్యక్షులు తాళ్ళూరి సాంబశివరావు 2000 విలువచేసే నిత్యవసర సరుకులు మరియు వైద్య ఖర్చుల నిమిత్తం 5వేల రూపాయలు విరాళంగా అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ ఇంటూరి ఆంజనేయులు, ట్రెజరర్ చెరుకూరి నాగేశ్వరరావు, పాస్ట్ ప్రెసిడెంట్స్ జాష్టి సాంబశివరావు, కొత్రపాటి కాజారావు, పెంటేల లక్ష్మీనారా యణ, మాదాల సాంబశివరావు, గ్రామపెద్దలు తాళ్లూరి కోటి తాళ్లూరి మురళి, వెలగా బల రాం, తాటి హనుమంతరావు, నారాయణ పాల్గొన్నారు.

## కేంద్ర సంక్షేమ పథకాలను అట్టడుగు ప్రజలకు అందేలా చర్యలు తీసుకోండి

బాపట్ల, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అట్టడుగు ప్రజలకు అందించడానికి చర్యలు తీసుకోవాలని వికసిత భారత్ ప్రబారి ఆఫీసర్ రాహుల్ మాలిక్ అధికారుల ఆదేశించారు. బాపట్ల కలెక్టరేట్ లోని స్పందన మీటింగ్ హాల్లో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలపై జిల్లా అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 17 రకాల ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను నిరుపేద ప్రజలం దరికీ అందించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా అంది స్తున్న సంక్షేమ పథకాలను ఈనెల 26 తేదీలోగా నూరు శాతం ప్రజలకు లబ్ధి చేకూర్చాలన్నారు. అనంతరము 2024-25 లింకేజ్ క్రెడిట్ ప్లాన్ ను ఆయన ఆవిష్కరిం చారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, గృహ నిర్మాణశాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రసాదు, డి.ఆర్ డి. ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ కృష్ణ , డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ అర్జున్ ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, పౌర సరఫరాల శాఖ అధికారి విలియమ్స్, డిఎస్ఓ డి.ఎం శ్రీలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



## కత్తి కంటే కలం గొప్పది: తాండ్ర సాంబశివరావు

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: అంగరంగ వైభోగంగా జరిగిన బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ ఆవిర్భావ మహోత్సవ సభలో ముఖ్య అతిథుల లో ఒకరిగా పాల్గొని బాపట్ల జిల్లా లోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు మరియు ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులకు డీఎస్పీ టీ వెంకటేశులు, కర్లపాలెం ఎంపీపీ యారం వనజా తో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు.ఈ సందర్భంగా ఎంపీటీసీ తాండ్ర మాట్లాడుతూ మీడియా మిత్రుల యొక్క సంక్షేమం చూసుకుంటూ బాపట్ల జిల్లా లోని పేద, బడుగు బలహీన వర్గాల ప్రజల కు కూడా అవసరమైనప్పుడు అండగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు నిలబడాలి అని కోరారు.డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పిన విధంగా కత్తి కంటే కలం గొప్పది అని అదేవిధంగా గన్ పవర్ కన్నా పెన్ పవరే గొప్పది కనుక నిజాలను నిర్భయంగా ప్రజలకు తెలియ చేయవలసిన అవసరం మీడియా మిత్రులపై ఉంటుంది అని తెలియ జేశారు. బాపట్ల ప్రెస్ క్లబ్ తరపున నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన అనంతరం బాపట్ల ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు బాపట్ల డీఎస్పీ టీ వెంకటేశులు తో కలిసి బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీటీసీ తాండ్ర ను ఘనంగా సన్మానించారు.



## ఎన్టీఆర్ శతజయంతి వేడుకల్లో శకపురుషుడు పుస్తకావిష్కరణ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అన్న వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు వేగేశన నరేంద్ర వర్మ బాపట్ల నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్. బాపట్ల పట్టణం కమ్మ కళ్యాణ మండపం నందు స్వర్గీయ నందమూరి తారకరామారావు శత జయంతి వేడుకల సందర్భంగా ఎన్టీఆర్ లిటరేచర్, సావనీర్ &వెబ్సైట్ కమిటీ వెలువరించిన మూడు గ్రంథాలపై సమాలోచన కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. శకపురుషుడు పుస్తకాన్ని చైర్మన్, ఎన్టీఆర్ లిటరేచర్, సావనీర్ %డ% వెబ్సైట్ కమిటీ సభ్యులు టి డి జనార్దన్, మాజీ మంత్రివర్యులు నక్కా ఆనందబాబు, చీరాల టిడిపి ఇంచార్జ్ ఎం ఎం కొండయ్య, బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భముగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అని చెప్పిన వ్యక్తి ఎన్టీఆర్ అని ఆయన మార్గం లో ప్రతి ఒక్కరు నడవాలని అన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు పుణికిపుచ్చుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమములో అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాపు సంక్షేమ యువసేన వర్కింగ్ ప్రెసిడెంట్ గా మహేష్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: కాపు సంక్షేమ యువసేన బాపట్ల నియోజకవర్గం యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా పసుపులేటి మహేష్ ను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా కాపు సంక్షేమ యువసేన అధ్యక్షులు మరియు బాపట్ల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నవబోతు తేజ, బాపట్ల జిల్లా కాపు సంక్షేమ సేన మహిళా అధ్యక్షురాలు కారంపుడి పద్మిని, ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి, బాపట్ల కాపు సంక్షేమ యువసేన యూత్ ప్రెసిడెంట్ కారుమూరి ఆంజనేష్ కావు సంక్షేమ యువసేన బాపట్ల నియోజకవర్గ అధ్యక్షురాలు న్యాయవాది కత్తి నాగలక్ష్మి పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర క్రీడల్లో గెలుపొందిన కబడ్డీ జట్టు



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: చందోలుజాతీయ యువజన దినోత్సవ సందర్భంగా పిట్టలవానిపాలెం మండలస్థాయి ఆడుదాం ఆంధ్రా (ఇది అందరి ఆట) లో భాగముగా చందోలులోని శ్రీ నీలి బంగారయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానములో పిట్టువారిపాలెం మరియు ఖాజీపాలెం ఇరు జట్లకు కబడ్డీలో సమఉజ్జీగా క్షణక్షణం ఉత్కంఠ భరితంగా నువ్వా నేనా అన్నట్లు జరిగిన పోటీలో 36 పాయింట్లతో విజయం సాధించిన ఖాజీపాలెం కబడ్డీ జట్టు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనూష ప్రసన్నరాజు పాఠశాల కమిటీ అధ్యక్షులు గుమ్మడి సీతయ్య వైసిపి నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## క్విస్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

### హాజరైన చైర్మన్ కల్యాణ్ చక్రవర్తి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగర పరిధిలోని వెంగముక్కపాలెం వద్ద ఉన్న క్విస్ కళాశాల, ఫార్మసీ నందు ఏన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నేషనల్ యూత్ డే, సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి ధాక్షినామూర్తి పర్యవేక్షణలో జరిగిన ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా తెలియజేసారు , ఏ కార్య క్రమములో ముఖ్య అతిథిగా చైర్మన్ డాక్టర్ సూర్య కళ్యాణ్ చక్రవర్తి పాల్గొని సంక్రాంతి పండుగల విశిష్టతలను తెలియజేశారు. ప్రతీ సంవత్సరం జనవరి 12 రాగానే భారతీయులంతా యువ దినోత్సవం జరుపుకుంటారు. అందుకు ప్రధాన కారణం స్వామి వివేకానంద, ఆయన జయంతి సందర్భంగా ఏటా దీన్ని నిర్వహిస్తారని తెలియజేశారు. అనంతరం క్విస్ విద్యాసంస్థల అధ్యాపకులకు, విద్యార్థిని విద్యారాదులకు అడ్వాన్స్ సంక్రాంతి శుభాకంక్షాలు తెలియజేసారు. ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ గాయత్రి దేవి మాట్లాడుతూ భారతదేశ ఔన్నత్యాన్ని, తత్త్వచింతనను, గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన ధీశాలి స్వామి వివేకానందుడు అని తెలియజేశారు. అనంతరము విద్యార్థిని విద్యార్థులు క్రీడలు మరియు ముగ్గుల పోటీ వివిధ సాంస్కృతిక కార్యక్రమములు బోగి మంటలు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు, ఏన్ఎస్ఎస్ అండ్ యూత్ఐ ఆర్‌సి ఎస్‌కోర్డినేటర్ ధనముర్తి పర్యవేక్షించారు.

## పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : అన్ని పోలింగ్ కేంద్రాలలో కనీస మౌలిక వసతులను ఈనెల 25వ తేదీ లోపు కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో శుక్రవారం ప్రకాశం భవనంలోని తన చాంబర్లో ఆయన వారాంతపు సమీక్ష సమావేశం నిర్వహించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు పూర్తిస్థాయిలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అదేవిధంగా ఓటర్లందరికీ ఫిబ్రవరి 15వ తేదీ నాటికి గుర్తింపు కార్డులను అందజేస్తామని చెప్పారు. ఎపిక్ కార్డులు రాలేదని ఎవరూ ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. ఈ గుర్తింపు కార్డుల కోసం ప్రత్యేకంగా దరఖాస్తు కూడా చేసుకోవలసిన అవసరం లేదని ఆయన చెప్పారు. అర్హులందరికీ తామే అందజేస్తామని వివరించారు. ఈ సమావేశంలో మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, కనిగిరి ఆర్.డి.ఓ.జాన్ ఇర్విన్, ఈ.ఆర్.ఓ.లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి దామరాజు క్రాంతికుమార్, కాంగ్రెస్ పార్టీ నుంచి రసూల్, టిడిపి నుంచి స్వరూప్, బిజెపి నుంచి గుర్రం సత్యం, సిపిఎం నుంచి రఘురాం, జిల్లా ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద జీవితం యువత స్ఫూర్తిగా తీసుకోవాలి :బొద్దులూరి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : స్వామి వివేకానంద జీవితం యువత స్ఫూర్తిగా తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, ప్రకాశం జిల్లా అధికార ప్రతినిధి బొద్దులూరి ఆంజనేయులు పిలుపునిచ్చారు. వివేకానంద జయంతి సందర్భంగా నగరంలోని ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళుర్పించారు. ఆయన జీవితం ఆదర్శనీయం అన్నారు. ఆయన చూపిన మార్గం అనుసరణీయం, ఆయన స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని బొద్దులూరి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# ఇంటెలిజెన్స్ నెట్వర్క్ బలోపేతంపై తక్షణమే దృష్టి పెట్టాలి

### జిల్లా దినేష్ కుమార్ అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఎలాంటి ప్రలోభాలకు అవకాశం లేకుండా పారదర్శకంగా, స్వేచ్ఛగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఇంటెలిజెన్స్ నెట్వర్క్ బలోపేతంపై తక్షణమే దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. ఇందుకు సంబంధించిన అంశాలపై ఎస్.పి మలికా గర్గ్, వివిధ విభాగాల ఉన్నతాధికారులతో శుక్రవారం ఆయన ప్రకాశం భవనంలోని తన ఛాంబరులో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా డబ్బు, బ్లాక్ మనీ తరలింపు, బహుమతుల రవాణా పంపిణీ, మద్యం సరఫరా కట్టడికి ఇప్పటి నుంచే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వివిధ శాఖల మధ్య ఈ విషయాలలో మరింత సమన్వయం కోసం జిల్లా స్థాయిలో ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ కమాండ్ సెంటర్ను ఏర్పాటు చేస్తామన్నారు. తమ శాఖకు సంబంధించిన సబ్జెక్టుకు మాత్రమే కాకుండా ఏ శాఖకు సంబంధించిన సబ్జెక్టునైనా అమమానాస్పదస్థితి ఉంటే ఏ అధికారి అయినా తనిఖీ చేయవచ్చని, చెకింగ్ సమయంలో గుర్తించిన విషయాలను వెంటనే సంబంధిత శాఖకు తెలియజేయాల్సి ఉంటుందన్నారు. ఈ విషయాలలో మంచి సమన్వయం కోసం ఆయా శాఖల అధికారులతో ప్రత్యేకంగా వాట్సప్ గ్రూపు ఏర్పాటు చేస్తామని కలెక్టర్ చెప్పారు. సంబంధిత శాఖలు ఈ దిశగా సిబ్బందిని ఎన్నికల కోడ్ కంటే ముందుగానే సిద్ధం చేసుకుని వారికి అవసరమైన అవగాహన కల్పించాలని దిశా నిర్దేశం చేశారు. ఈ దిశగా లారీల అసోసియేషన్ల నాయకులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి అవగాహన కల్పించాలని డి.టి.సి. ఆర్.సుశీలను కలెక్టర్ఆదేశించారు. గూడ్స్ ట్రాన్స్పోర్టుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, రైల్వే, పోస్టల్, ప్రైవేటు పార్శిల్ సంస్థలతో సమన్వయం చేసుకుని ప్రలోభ వస్తువులను రవాణా కాకుండా చూడాలని చెప్పారు. అసాధారణ స్థాయిలో మద్యం విక్రయాలు జరిగితే తనిఖీలు చేయాలని, డెకాయ్ ఆపరేషన్స్ నిర్వహించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ మద్యం దుకాణాలలో ప్రతి లావాదేవీకి కొనుగోలుదారునికి బిల్లు కచ్చితంగా ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. బెల్ట్ షాపులు లేకుండా వి.ఆర్.ఓ., మహిళా పోలీసులతో నిఘా ఏర్పాటు చేయాలని చెప్పారు. ఆయా శాఖల విధివిధానాలకు సంబంధించిన ఎస్.ఓ.పి.ని త్వరగా రూపొందించాలని అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఏ.ఎస్.పి. నాగేశ్వరరావు, మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆవులయ్య, జిల్లా ట్రెజరీ అధికారి జగన్నాధరావు, ఎల్.డి.యం. అబ్దుల్ రహీం, మార్కెటింగ్ ఏ.డి. ఉపేంద్ర, జిల్లా ఎన్నికల విభాగ సూపరింటెండెంట్, వ్యవసాయ, వాణిజ్య పన్నులు, ఆదాయపన్ను విభాగ అధికారులు పాల్గొన్నారు.

# పమిడి కోటయ్య ఆశయాలను కొనసాగిస్తాం : కుమార్తె మీనా కుమారి

ఒంగోలు, మేజర్‌న్యూస్: కామ్రేడ్ పమిడి కోటయ్య ఆశయాలను కొనసాగిస్తామని వారి కుమార్తె మీనా కుమారి అన్నారు. టంగుటూరు మండల పరిధిలోని పొందూరు గ్రామంలో శుక్రవారం పమిడి కోటయ్య జయంతి సందర్భంగా వైద్య విద్యార్థి కొక్కిలగడ్డ ఉదయ్ కిరణ్‌కి ఆర్థిక చేయూతను అందించారు. మీనా కుమారి చేతుల మీదగా రూ 10 వేలు ఆర్థిక సహాయం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నాన్న సమ సమాజం కోసం తపించే వారని, ఆయన ఆశయాలను కొనసాగించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. మా తల్లిదండ్రుల పేరున పమిడి కోటయ్య- వెంకట శేషమ్మ ల పేరున విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేశామని అందులో గ్రామస్తుల సహకారం మరవలేనిదని కొనియాడారు. ప్రతి సంవత్సరం ప్రభుత్వ స్కూలులో 10వ తరగతిలో మొదటి ర్యాంకు వచ్చిన విద్యార్థులకు ఇంటర్‌కి



ఆర్థిక సహకారం అందిస్తున్నామని తెలిపారు. ముందుగా కోటయ్య వెంకట శేషమ్మకి పూల దండలతో నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మీనా కుమారితో పాటు కమిటీ అధ్యక్షుడు రమేష్ బాబు, ఎంపిటిసి సభ్యులు నాగేశ్వరరావు, ఆనందరావు, టీచర్ చంద్రమౌళి, వార్డు మెంబర్ సుదర్శన్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

# పాప్‌కార్న్‌తో గుండె సమస్యలు



సినిమా చూస్తున్నప్పుడో, క్రికెట్ చూస్తున్నప్పుడో సరదాగా పాప్ కార్న్ తినాలని చాలామందికి అనిపి స్తుంటుంది. కానీ, వీటిని ఎక్కువగా తినడం మంచిది కాదంటున్నారు

వైద్య నిపుణులు.

ఏదైనా పనిలో పడితే ఎంత తింటున్నామో, ఏం చేస్తున్నామో ఒక్కోసారి పట్టించుకోం. సినిమా థియే టర్లలోనూ సినిమా చూస్తూ పాప్‌కార్న్ ఎంత తింటున్నామో కూడా పట్టించుకోం. ఇలా ఎక్కువ పాప్‌కార్న్ తినడం వల్ల గుండె సంబంధిత సమస్యలు తలెత్తుతాయట. నాన్‌స్టిక్ కుక్‌వేర్, ప్యాకింగ్ చేసినటువంటి పాప్‌కార్న్ వంటి వాటిలో పెర్‌ఫ్లోరూక్టానిక్ యాసిడ్ రసాయనం ఉన్నట్లు కనుగొన్నారు. ఇలాంటి పదార్థాల ను తీసుకొనే వెయ్యి మందిపై పరీక్షలు జరిపాకే ఈ విషయం వెల్లడించారు శాస్త్రవేత్తలు. ఈ రసాయనం రక్తంలో ఎక్కువ మోతాదులో ఉన్నట్లు కనుగొన్నారు. దీనివల్ల గుండె సమస్యలు తలెత్తాయంటున్నారు. అయితే పూర్తి స్థాయిలో ఈ పరిశోధనలు జరుగలేదట. కాబట్టి ఇది సరైన పరిశోధనా? కాదా? అని నిర్ధారించలేమంటున్నారు వైద్యులు. ఏదైనా మితంగా తింటే పర్వాలేదని సలహా కూడా ఇస్తున్నారు.

# 14న నగర స్థాయి ముగ్గుల పోటీలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : సంక్రాంతి పండుగ సందర్భంగా 35వ వార్డుఅభివృద్ధి కమిటీ లాయర్ పేట ఒంగోలు వారి ఆధ్వర్యంలో 14-1-2024 తేదీన ఆదివారం మధ్యాహ్నం 2:00 గంటలకు ఉమామహేశ్వర జూనియర్ కాలేజీ దగ్గర మంగమూరు రోడ్ లాయర్ పేట ఒంగోలు నందు నగర స్థాయి ముగ్గుల పోటీలు జరుగును.

బహుమతి వివరాలు మొదటి బహుమతి : రు 6000/- (విలువగల వస్తువు), రెండవ బహుమతి : రు 4000/- (విలువగల వస్తువు), మూడవ బహుమతి : రు 3000/- (విలువ గల వస్తువు), నాలుగో బహుమతి :రు 2000/- (విలువ గల వస్తువు), పోటీల్లో పాల్గొన్న వారందరికీ కన్సోలేషన్ బహుమతులు ఇవ్వబడును ఎవరి ముగ్గు రంగులు వారే తెచ్చుకోవలెను రంగుల ముగ్గులు మాత్రమే వేయవలెను. కావున ఒంగోలు నగరంలోని మహిళలు విరివిగా పాల్గొనవలసి నదిగా నిర్వహణ కమిటీ కన్వీనర్ దామా శ్రీనివాసులు, హరిబాబు లక్ష్మీనారాయణ తమ సంయుక్త ప్రకటనలో తెలియజేసినారు. వివరాలకు: 9490300354, 9652403220,7032108263. సంప్రదించగలరు